ANDHRA JYOTI, Vijayawada Regd. No. 375 ★★★ Telephone : 1343

శ్రీ అంబికా బ్రాండ్ శ్రేష్ఠమైన బ్లూ బిల్ కాఫీ పౌడరునే వాడండి
పోస్టు నం 715
శ్రీ అంబికా కాఫీ & జనరల్ స్టోర్సు
గవర్నరుపేట. బీసెంటురోడ్డు. విజయవాడ.2

# ఆంధ్రజ్యోతి

ఎడిటర్ : నార్ల వెంకటేశ్వరరావు

120125

మేము "సూపర్ ఫోన్" ఇంటర్ కమ్ టెలిఫోన్సుకు ఆంధ్రప్రదేశ్‌కు డిస్ట్రిబ్యూటర్లమని తెలియజేయుటకు సంతసించుచున్నాము. మావద్ద 2 నుండి 18 లైన్స్ గల వివిధరకముల సెట్లు రెడీ స్టాకునుండి దొరకును. వివరములకు :
పద్మజా కమ్మర్షియల్ కార్పొరేషన్
గవర్నరుపేట, విజయవాడ-2.
బ్రాంచీలు : గుంటూరు, నెల్లూరు, కర్నూలు, భీమవరం.

సంపుటి 3 :: సంచిక 15 || విజయవాడ, జులై 15, 1962 ఆదివారం || 8 పేజీలు :: 13 నయాపైసలు

# "రష్యాలో ఇండియా, చైనాల సంఘర్షణ ప్రమాదం లేకపోలేదు"

## అయినా, పెద్దయెత్తున అది జరగకపోవచ్చునని బెంగుళూరు వెడుతూ నెహ్రూ ప్రకటన

## కౌలు కనిష్ఠ పరిమితి ఆరేళ్లుగా ఏర్పాటు

### అసెంబ్లీలో బిల్లు ప్రతిపాదిస్తూ రెవిన్యూమంత్రి శ్రీ రామచంద్రారెడ్డి వివరణ

బిల్లును జాయింట్ సెలెక్టు కమిటీకి పంపాలని నిర్ణయం

("ఆంధ్రజ్యోతి" విలేకరి) హైదరాబాద్, జులై 14—

సమగ్రమైన కౌలుదారీ బిల్లును నేడు ఆంధ్ర ప్రదేశ్ అసెంబ్లీ కౌలు సేవు ఏర్పరచినపిదప, దాన్ని జాయింట్ సెలక్ట్ కమిటీకి పంపడానికి నిర్ణయించింది.

తెలంగాణాలోను, ఆంధ్ర ప్రాంతంలోను వివిధ కౌలుదారీ విధానాలను పరిశీలించి ఉభయప్రాంతాలకు ఒకే విధమైన కౌలుదారీ విధానాన్ని నిర్ణయించడం ఈ బిల్లు ఉద్దేశ్యం.

పేటి పారుదల సౌకర్యాలువున్న భూములకు మొత్తం పలసాయంలో నాలుగవ వంతును కౌలు రేటుగా ఈ బిల్లులో పేర్కొన్నారు.

పేటు తోడిపోసే సదుపాయంవున్న భూమికి అయిదవ వంతు పలసాయం కౌలు రేటుగా నిర్ణయించారు.

ఈ కౌలు రేట్లను నిర్ణయించే అధికారం రెవిన్యూ అధికారులకు ఇవ్వబడింది.

మూడు నెలల నోటీసు ఇచ్చిన తరువాత భూమిని సొంతంగా సేద్యం చేసు కొనే మిత్తు భూస్వామి తీసుకొన వచ్చునని బిల్లులో వివరించారు.

అలాగే ఒక నెల నోటీసుతో కౌలుదారు భూమిని వదలి పెట్టవచ్చు.

ఇప్పటి కౌలు 1963 మే 31 వ తేదీ వరకు అమలులో వుంటాయి.

(మిగతా 2 వ పేజీలో)

## ఎలాంటి పరిస్థితినైనా ఎదుర్కొనడానికి దేశం సర్వసన్నద్ధంగా వుండాలని హెచ్చరిక

### దురాక్రమణ విరమించి, చారిత్రిక సరిహద్దును గౌరవించాలని పెకింగ్‌కు తిరిగి ఢిల్లీ స్పష్టీకరణ

న్యూఢిల్లీ, జులై 14—

గాల్వాన్ గస్తీ కేంద్రంవద్ద ఇండియా, చైనా సైనికులమధ్య సంఘర్షణ జరిగే ప్రమాదం వున్నప్పటికీ, పెద్ద సంఘర్షణకు అవకాశం లేదని తాను భావిస్తున్నట్టు ప్రధాని నెహ్రూ నేడిక్కడ చెప్పారు

చైనా తన దురాక్రమణ విధానానికి స్వస్తిచెప్పి చట్టరీత్యాను, చారిత్రికంగాను ఉభయదేశాలమధ్య ఏర్పడిన సరిహద్దును గౌరవించాలని మొన్న వ్రాసిన ఒక లేఖలో ఇండియా ప్రభుత్వం చైనాను హెచ్చరించింది.

భారతీయ విమానదళానికి చెందిన "రాజ కొత్త పరిణామా లేమైనా వచ్చినవా ? అని హంస"లో నెంగుళూరు బయలుదేరి వెళ్ళే విలేకరులు ప్రశ్నించగా, అలాంటిదేమీ లేదని ఆయన ప్రత్యుత్తరం మిచ్చారు.

ప్రశ్న : "లడఖ్‌లో ఇప్పుడు ఏమి జరుగుతుందని మీరు భావిస్తున్నారు ?"

మనం గాల్వాన్ ప్రాంతంలో ఇదివరకు ఎప్పుడూ అరుగు పెట్టలేదని వారు అంటున్నారు. వారు వంపే లేఖల ధోరణి కూడా చాలా తీవ్రంగా వుంటున్నదే"

శ్రీ నెహ్రూ : మనపై వారు ఆరోపణలు చేస్తారు, వారిపై మనం ఆరోపణలుచేస్తాము. ఏమి జరుగుతుందో చెప్పడం చాలా కష్టం. కాని, మనం అన్నిటికి సిద్ధంగా వుండాలి.

ప్రశ్న : "లడఖ్‌లో పెద్ద సంఘర్షణ జరుగుతుందా ?"

శ్రీ నెహ్రూ : "సంఘర్షణ జరిగే ప్రమాదం లేకపోలేదు గాని అది పెద్దదికాక పోవచ్చు"

పదవీ విరమణ చేస్తున్న చైనీస్ రాయబారి శ్రీ పాక్‌జులీతో తిరిగి తాను భోజనం చేయడానికి ప్రత్యేక ప్రాధాన్యమేమీలేదని ఆయన అన్నారు.

### బెంగుళూర్‌కు రాక

బెంగుళూర్, జులై 14—ప్రధాని నేడు ఒక ప్రత్యేక విమానంలో నేటి మధ్యాహ్నం ఢిల్లీ నుంచి ఇక్కడికి వచ్చారు.

ఆయన వెంట శ్రీమతి విజయలక్ష్మి పండిట్, కేంద్ర వాణిజ్య, పరిశ్రమలమంత్రి శ్రీ కె. సి రెడ్డి వున్నారు.

మద్రాసు రాష్ట్రంలో పురపాలక సంఘాల ఎన్నికలు ఈ సంవత్సరం నవంబరు, అక్టోబర్ మాసాలలో జరగనున్నట్టు మద్రాసు వార్త

### గాల్వాన్ లోయలో చైనా సైనికులు పురోగమిస్తే....

భారత గస్తీ కేంద్రంచే కాల్పులు తప్పవని హెచ్చరిక

న్యూఢిల్లీ జులై 13 — గాల్వాన్‌లో లోయలో చైనా సైనికులు పురోగమిస్తే భారతీయ గస్తీ కేంద్రం అక్రమణకోసం కాల్పులు జరిపవలసి వస్తుందని ఇండియా విదేశాంగ మంత్రిత్వశాఖ పరిశీలకుడొకడు నేడిక్కడ హెచ్చరించారు.

అయితే చైనీయులు మన గస్తీకేంద్రంపై దాడి జరపగలరని భారత ప్రభుత్వం భావించక పోయినప్పటికి అట్టి అవకాశాలు లేకపోలేదని ఆయన అన్నారు.

గాల్వాన్ లోయలో నిన్న, ఈవేళ పరిస్థితిలో ఏమీ మార్పురాలేదని, చైనీయులు మన గస్తీ కేంద్రంవైపు పురోగమించిన పక్షంలో భారత సైనికులు స్వరక్షణార్థం కాల్పులను జరుపవచ్చునని ఆయన వివరించారు. అయితే చైనా దళాలు ఆ ప్రాంతం నుంచి ఉపసంహరించుకొనవచ్చగలవని తాము ఆశిస్తున్నామని ఆయన అన్నారు.

చైనా సైనికుల దిగ్బంధంలోవున్న భారత సైనికులకు ఏ విధంగా సరఫరాలు జరుగుతున్నవని ప్రశ్నించగా, అవి సైనిక విషయాలని, వాటిని గురించి చర్చించరాదని ఆ ప్రతినిధి చెప్పారు.

గాల్వాన్ సంఘటన తర్వాత చైనీయులు మరింత చొచ్చుకు వచ్చినట్టు వార్తలు లేవని ఆయన మరొక ప్రశ్నకు సమాధానమిచ్చారు.

ఇలా ఇలా పుడా గాల్వాన్ లోయలో భారత గస్తీ కేంద్రాన్ని చైనా సైనికులు చుట్టుముట్టినారన్న ఆరోపణలను త్రోసిపుచ్చుతూ చైనా ప్రభుత్వం ఈ నెల 11 వ తేదీన ఇండియాకు ఒక లేఖ పంపింది వివాదాస్పదమైన సరిహద్దులలో సాయుధ దురాక్రమణ జరుపడానికి ఇండియా సిద్ధంగా వుండబట్టి చైనా ఆ లేఖలో ఆరోపించింది

చైనా లేఖ, ఇండియా జవాబు రెండు రోజులలో ప్రచురణార్థం విడుదలచేస్తారు.

### చైనాకు ఇండియా హెచ్చరిక వివరాలు

చైనా తన దురాక్రమణ విధానానికి స్వస్తి చెప్పి చట్టరీత్యాను, చారిత్రికంగాను ఉభయదేశాలమధ్య ఏర్పడివున్న సరిహద్దును గౌరవించాలని ఇండియా ప్రభుత్వం జులై 11 వ తేదీన పంపిన నోట్‌లో చైనాను హెచ్చరించింది.

గత మే 11 వ తేదీన చైనా పంపిన నోట్‌కు ఇది సమాధానం.

ఉభయదేశాల సరిహద్దును చైనా గౌరవించినప్పుడే రెండు దేశాల మధ్య మైత్రి పూర్వక సంబంధ బాంధవ్యాలు ఏర్పడగలదని ఈ నోట్‌లో ఇండియా ప్రభుత్వం స్పష్టీకరించింది.

ఈ నోట్ పదిపేజీలు వున్నది దీన్ని జులై 11 వ తేదీన ఢిల్లీలోని చైనా రాయబారికి అంద జేశారు.

జులై ఆరవ తేదీన ఇండియా ప్రభుత్వం చైనాకు మరొక నోట్ పంపుతూ జూన్ ఆరవ తేదీనాటి చైనీస్ నోట్ ధోరణి పట్ల అసమ్మతిని తెలియ జేసింది.

అందులో చైనా వారు తమకు తాముగా సృష్టించిన విషమపరిస్థితిని చైనా నోట్ విషమతరం చేసిందని ఇండియా విమర్శించింది.

[మిగతా 2 వ పేజీలో]

## విశాఖపట్నం జిల్లాలో అనావృష్టి ప్రాంతాలు

### సహాయంచేసేసమస్య ప్రభుత్వ పరిశీలనలో వున్నట్టు మంత్రి రామచంద్రారెడ్డి వెల్లడి

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి) హైదరాబాద్, జులై 14—

విశాఖపట్నం జిల్లాలో అనావృష్టివల్ల నష్టపడిన గ్రామాలకు సహాయం చేసే సమస్యను రాష్ట్ర ప్రభుత్వం పరిశీలిస్తున్నదని రెవిన్యూ మంత్రి శ్రీ రామచంద్రారెడ్డి నేడు అసెంబ్లీలో తెలియజేశారు.

శ్రీ పి వి రమణ అడిగిన స్వల్పవ్యవధి ప్రశ్నకు సమాధానమిస్తూ ఆయన పైవిధంగా తెలియజేశారు

ఈ జిల్లాలో నాలుగు సంవత్సరాల క్రితం గ్రామాలలో మూడు సంవత్సరాలు అనావృష్టివల్ల దెబ్బ తిన్నవని, పెద్ద పంటలకు మాత్రం అంతగా నష్టం సంభవించలేదని ఆయన చెప్పారు.

సహాయ కార్యక్రమాలకు నిధులను మంజూరు చేయవలసిందిగా కోరుతూ జిల్లా కలెక్టరు నుంచి గాని రెవిన్యూ బోర్డు నుంచి గాని ఏ విధమైన ప్రతిపాదనలు చేరలేదని, బహుశా అన్ని ప్రాంతాలలోను అనావృష్టి లేని కారణంగా సహాయ కార్యక్రమాలు అవసరమని వారు భావించి వుండవచ్చని. ఈ కారణంగా ఏ విధమైన గ్రాంటులు మంజూరు చేయడం జరుగలేదని ఆయన అన్నారు.

[మిగతా 8 వ పేజీలో]

## ప్రజల నుంచి కేంద్రం సేకరిస్తున్న ఋణం పూర్తిగా వసూలు

### రిజర్వు బ్యాంకి ప్రకటన

బొంబాయి, జులై 14—కేంద్ర ప్రభుత్వం ప్రజలనుంచి మూడు రకాలుగా సేకరించదలచిన 250 కోటి రూపాయల ఋణం నిన్న సాయంత్రానికి పూర్తిగా వసూలైనదని రిజర్వుబ్యాంకి నిన్న ప్రకటించింది.

ఈ ఋణం కోసం సేకరిస్తున్న వివరాలను నిలిపివేశారు.

పూరీలో ఈ నెల 12 వ తేదీన జరిగిన జగన్నాథుని తిరుగు రథయాత్ర ఉత్సవం "బహుడా"లో సుమారు లక్ష మంది ప్రజలు పాల్గొని తిలకించినట్టు తెలుస్తున్నది.




వస్తోంది!
స్త్రీ హృదయాల అనురాగ ఆవేశ విభేదాల జయాపజయాలను చాటి చూపే మహోన్నత సాంఘిక చిత్రం!
పద్మిని పిక్చర్స్ వారి
పెంపుడు కూతురు
తారాగణం —
N.T.రామారావు...., దేవిక...., జానకి....
రేలంగి...., హరనాథ్...., రమణారెడ్డి....
బాలకృష్ణ.... ఎం.వి.రాజమ్మ.... రమాదేవి
నిర్మాత, దర్శకుడు:
బి.ఆర్.పంతులు
విజయ రిలీజ్
TARAKA

## లోకంతీరు

"పన్నెండు గంటలయింది, పాపం! మీకు ఆలస్యం అవుతుందేమో - ఇంటికి వెళ్ళడానికి!"

"ఎంతమాట! మీ లాంటి స్నేహితులింటికి వస్తేనే గాని రాము."

సవతి తల్లి తనను పనిమనిషిగా చూసినా,
కడుకు కూలివాడికి కట్టుబెట్టి, యింటినుంచి తరిమినా,
ఆ సవతి తల్లినే ఆపదలో ఆదుకుని ఆదరించిన
అపర సావిత్రి ఆదర్శ గాథ!

TARAKA. విజయ రిలీజ్

1962 జులై 15 ఆదివారం
శ్రీశుభకృతునామ సంవత్సర
ఆషాఢ శుద్ధత్రయోదశి
త్రయోదశి : రా॥ 8-37
శ్వేష్ఠ : పగ॥ 11-12
వర్జ్యం : రా॥ 7-2 నుంచి 8-38 వరకు

1962 జులై 16 సోమవారం
శ్రీ శుభకృతునామ సంవత్సర
ఆషాఢ శుద్ధ చతుర్దశి
చతుర్దశి : రా॥ 7-09
మూల : పగ॥ 10-42
వర్జ్యం : పగ॥ 9-8 నుంచి 10-42 వరకు
రా॥ 7-54 నుంచి 9-26 వరకు

ఆంధ్రజ్యోతి
"తమసో మా జ్యోతిర్గమయ"

## సింగరేణి గనులు

సింగరేణి బొగ్గుగనులను తన యాజమాన్యం కిందికి తీసుకోవాలని కేంద్రప్రభుత్వం ఎందుకు తాపత్రయపడుతున్నదో అర్థం కావడం లేదు. ఈ గనులు ప్రస్తుతం ప్రయివేట్ రంగంలో వున్నాయా? వీటి నిర్వహణ సంతృప్తికరంగా లేదా? ఈ రెండు ప్రశ్నలకు "లేదు" అనేదే సమాధానం. మరి కేంద్రప్రభుత్వానికి ఇంత తాపత్రయం దేనికి?

కావాలంటే ఈ గనుల కంపెనీలో మరి కొన్ని షేర్లను కేంద్రప్రభుత్వం ఖరీదు చేయవచ్చు. వాటిని దానికి అమ్మడానికి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం అభ్యంతరం చెప్పదనే అనుకొంటున్నాము. ప్రస్తుతం 120 లక్షల రూపాయల విలువచేసే షేర్లు కేంద్రప్రభుత్వానికి వుండనే వున్నాయి. పెట్టుబడిలో అత్యధిక భాగం తనదైనంత వరకు మరి కొన్ని షేర్లను కేంద్రానికి కేటాయించడానికి రాష్ట్రప్రభుత్వం సమ్మతించవచ్చు. అయినా, మరి కొన్ని షేర్లను కోరడానికి బదులుగా గనులపై యాజమాన్యాన్నే భారత ప్రభుత్వం కోరడమే వింతగా తోస్తున్నది.

సింగరేణి గనులను మరింతగా అభివృద్ధి చేయడానికి, మరింతగా వాటి ఉత్పత్తిని పెంచడానికి ప్రస్తుతం 20 కోట్ల రూపాయల కొత్త పెట్టుబడిని పెట్టాలి. ఈ మొత్తాన్ని అప్పుగా యివ్వవలసిందిగా రాష్ట్రప్రభుత్వం కోరడాన్ని అవకాశంగా తీసుకొని, గనులపై యాజమాన్యాన్ని సంపాదించడానికి కేంద్రం ప్రయత్నించడం తగునా?

ప్రయివేట్ రంగంలోని పరిశ్రమలైనా ఈ నాడు కేంద్రం అప్పు పెట్టడం లేదా? ఉదాహరణకు, నౌకాపరిశ్రమకు కోట్లకు కోట్లనే అది ఋణాలుగా యివ్వడం లేదా? తనకు మెజారిటీ షేర్లను కట్టబెడితేనే ఋణసౌకర్యమని అది షరతు పెడుతున్నదా? ప్రయివేట్ రంగంలోనే ఈ షరతు లేనప్పుడు, పబ్లిక్ రంగానికి చెందిన సింగరేణి గనుల విషయంలో ఈ పట్టింపు దేనికి?

ఋణ మన్న తర్వాత వడ్డీ ముడుపు తప్పదు. సింగరేణి గనులకు ఋణ రూపంలో ఇప్పటికి తా నిచ్చిన 535 లక్షల రూపాయలపై కేంద్రం వడ్డీని వసూలుచేయడం లేదా? అయినప్పుడు, మరి 20 కోట్ల రూపాయలను అప్పుగా యివ్వడానికి గొంతెమ్మ కోర్కెలను కోరవలసిన అగత్య మేమిటి?

రాష్ట్రానికైనా, దేశానికైనా ప్రస్తుతం కావలసింది ఇతోధికంగా బొగ్గు ఉత్పత్తి. అవసరాలకు తగినంతగా బొగ్గు ఉత్పత్తి జరగకపోవడం తృతీయ ప్రణాళిక తొలి సంవత్సరంలో దాని లక్ష్యాలను మనం పూర్తిగా సాధించలేకపోవడానికి ఒక ముఖ్య కారణం; ద్వితీయ సంవత్సరంలో కూడా ఇంతే జరగరాదంటే, బొగ్గు ఉత్పత్తి విషయమై మరింత చురుకుగా వ్యవహరించాలి. అయినా, సింగరేణి గనుల అభివృద్ధికై కోరుతున్న ఋణాన్ని మంజూరు చేయడానికై హిరణ్యాక్షవరాలను కోరుతూ, కేంద్రం తాత్సారం చేయడం ఎంతమాత్రం సముచితం కాదు.

కేంద్రం కోరినట్టు సింగరేణి గనులపై యాజమాన్యాన్ని దానికి అప్పగిస్తే, శీఘ్రగతిని అది విశేషమైన అభివృద్ధిని సాధించగలదని అనుకోడానికైనా వీలు లేదు. ప్రాగా టూల్స్ ఫ్యాక్టరీ నిర్వహణ బాధ్యతను రాష్ట్రప్రభుత్వం ఇదివరలో కేంద్రానికి అప్పగించింది. అయినా, దాని అభివృద్ధికై కేంద్రం తీసుకొన్న చర్యలు దాదాపు పూజ్యం. అందువల్లనే, ఆ సంస్థను తిరిగి తనకే అప్పగించవలసిందిగా అడగబోతున్నామని ముఖ్యమంత్రి శ్రీ సంజీవరెడ్డిగారు నిన్న అసెంబ్లీలో ప్రకటించడం జరిగింది.

ఆధిపత్యం కేంద్రానిదైనా, రాష్ట్రానిదైనా పబ్లిక్‌రంగం స్వరూప స్వభావాలలో వచ్చే మార్పు లేదు. అందువల్ల, రాష్ట్రప్రభుత్వాలకు మరి కొంత ఆదాయం రావడానికి వీలుగా, అవి పబ్లిక్ రంగంలో ప్రవేశించడాన్ని కేంద్రం మరింత ప్రోత్సహించాలి. ఇందుకు మారుగా రాష్ట్రప్రభుత్వాల చేతిలో ఇప్పుడున్న పరిశ్రమలను సయితం తాను స్వాధీన పరచుకొనడానికి ప్రయత్నించడం వాంఛనీయం కాదు.

నేడు (ఆదివారం నాడు) హైదరాబాద్‌కు వస్తున్న కేంద్రమంత్రి శ్రీ కేశవ్ దేవ్ మాలవ్యా ముఖ్యమంత్రితో తాను జరపనున్న చర్చల సందర్భంలో సముచిత వైఖరినే ప్రదర్శించగలరని, సింగరేణి గనుల అభివృద్ధికి రాష్ట్రప్రభుత్వం కోరుతున్న ఋణాన్ని మంజూరు చేయడంలో లేనిపోని షరతులు పెట్టరని ఆశిస్తున్నాము. వడ్డీ కొంచెం అధికమైనా, సింగరేణికి కావలసిన ఋణం మరొకరినుంచి తీసుకొనడం అసాధ్య విషయం కాదనే సంగతిని ఈ సందర్భంలో కేంద్రప్రభుత్వంవారిని హెచ్చరించడం అవసరమేమో!

## పశ్చిమ ఇరియన్ సమస్యా పరిష్కారం

### డచ్చి, ఇండొనీసియా ప్రతినిధుల రహస్య చర్చలు

వాషింగ్టన్, జులై 14— నెదర్లాండ్సు, ఇండొనీసియా ప్రతినిధులు పశ్చిమ ఇరియన్ సమస్యపై నిన్న కూడా రహస్య చర్చలను కొనసాగించినట్టు అమెరికా విదేశాంగ శాఖ నిన్న తెలియజేశారు.

వాషింగ్టన్ సమీపంలో రహస్య ప్రదేశంలో ఈ చర్చలు జరుగుతున్నాయి.

మొన్న ప్రారంభమైన ఈ సంభాషణలపై వ్యాఖ్యానించడానికి విదేశాంగ శాఖ ప్రతినిధి లింకన్ వైట్ నిరాకరించారు.

ఈ చర్చలలో నెదర్లాండ్సు రాయబారి జె. హెచ్. వాన్ రియోజన్, రష్యాలో ఇండొనీసియా రాయబారి ఆదంమాలిక్‌లు పాల్గొంటున్నారు. అమెరికా దౌత్య ప్రతినిధి ఎల్స్‌వర్త్ బంకర్ మూడవ పక్షంగా చర్చలకు హాజరౌతున్నారు.

బంకర్ పథకం ప్రాతిపదికపై ఈ సంప్రతింపులు కొనసాగుతున్నట్టు అభిజ్ఞవర్గాలవారు తెలియజేశారు.

## విమానం వేగంలో కొత్త ప్రపంచ ప్రమాణం

### సోవియెట్ పైలెట్ ప్రజ్ఞ

మాస్కో, జులై 14 — విమానాన్ని వేగంగా నడపడంలో ఒక సోవియెట్ పైలెట్ కొత్త ప్రపంచ రికార్డు స్థాపించాడని సోవియెట్ వార్తా సంస్థ టాస్ నిన్న తెలియజేసింది.

లెఫ్టినెంట్ కర్నల్ జి. మొసొలోవ్ జులై 7 వ తేదీన గంటకు 1,664.3 మైళ్ళ వేగంతో విమానాన్ని నడిపాడు.

లెఫ్టినెంట్ కర్నల్ మొసొలోవ్ టర్బో - జెట్ విమానంలో రెండు గంటలు ప్రయాణం చేసి ఈ కొత్త రికార్డును స్థాపించినట్టు టాస్ వివరించింది.

## "భద్రతాసంఘాన్ని పూర్తిగా సంస్కరించడం అవసరం"

### నవ ప్రపంచానికి ప్రాతినిధ్యం వహించేటట్టు దాన్ని పునర్నిర్మించాలని హెూమ్ సూచన

లండన్, జులై 14—

ఆధునిక ప్రపంచానికి తగిన ప్రాతినిధ్యం లభించే రీతిగా భద్రతా సంఘాన్ని పునర్నిర్మించాలని బ్రిటిష్ విదేశాంగ మంత్రి లార్డ్ హెూమ్ నిన్న ఇక్కడ సూచించారు.

ఐక్యరాజ్యసమితి సంఘం వార్షిక సమావేశంలో ఆయన ప్రసంగిస్తూ సమితి సిబ్బందినలు పెక్కింటిని మార్చవలసి వున్నదని అన్నారు.

రష్యా వదే వదే వీటోను ప్రయోగించడం వల్ల సమితిని సంస్కరించడం సాధ్యం కావడం లేదని ఆయన విమర్శించారు.

సమితికి ఇవ్వవలసిన విరాళం చెల్లించడానికి నిరాకరిస్తున్న దేశం ఈ విధంగా విరాళం చెల్లిస్తున్న దేశంతో సమానమైన వలుకుబడిని చెలాయించడం పొరపాటని ఆయన అన్నారు.

ఆయన ఇంకా ఇలా అన్నారు.

"బలసత్వం నశించిపోతున్నది. ఇక బలస తత్వ వ్యతిరేకులు ఆందోళన చేయవలసిన పని వుండదు.

"సమితి చర్చలలో మేము పూర్తిగా పాల్గొంటాము. మెజారిటీ నిర్ణయాలు సరైనవని భావించినప్పుడు వాటిని సమర్థిస్తాము. అవి సరైనవి కావని అనుకొన్నప్పుడు, వాటిని ఖండించడానికి వెనుదీయబోము.

"శాంతి, శాంతియుతంగా ప్రపంచాభివృద్ధి సమితికి, మాకుకూడా లక్ష్యాలు".

కాంగో సమస్యను గురించి ప్రస్తావించి, అక్కడి రాజకీయ పరిష్కారాన్ని నిర్భయంగా విధించాలనే ప్రయత్నాన్ని నిరోధించినప్పుడు, ప్రచ్ఛన్న యుద్ధానికి కాంగో దూరంగా వుండగలుగుతుందని లార్డ్ హెూమ్ అన్నారు.

జాతి విద్వేషం, దురాక్రమణ తత్వపూరితమైన జాతీయ వాదం సమితిలో ప్రవేశిస్తే అవి దాన్ని నాశనం చేయగలవని ఆయన హెచ్చరించారు.

ఈ రెండు తత్వాలను సమితిలోకి దిగుమతి చేయాలని కొన్నిరాజ్యాలు ప్రయత్నిస్తున్నవని. దీన్ని నిరోధించకపోతే ముందు సమితి దుర్బలమై, ఆ తర్వాత విచ్ఛిన్నం కాగలదని ఆయన స్పష్టం చేశారు.

కమ్యూనిస్టు విధానం కూడా శాంతియుతమైన మార్పుకు దోహదం చేయగలదని ఆయన అన్నారు.

## ఫ్రాంకో - ఇండియన్ ఒప్పందం ధ్రువీకరణ

### న్యూఢిల్లీ వర్గాల హర్షం

న్యూఢిల్లీ, జులై 13— పుదుచ్చేరి, యానాం, మాహే, కరైకాల్‌లను ఇండియాకు అప్పగించే నిమిత్తం జరిగిన ఫ్రాంకో-ఇండియన్ ఒప్పందాన్ని ఫ్రెంచి నేషనల్ అసెంబ్లీ ధ్రువీకరించినందుకు న్యూఢిల్లీ వర్గాలు తమ హర్షాన్ని వ్యక్తం చేశాయి.

ఫ్రెంచి పార్లమెంటు ఎగువ సభకూడా ఈ ఒప్పందాన్ని త్వరలోనే ఆమోదించగలదని తాము ఆశిస్తున్నామని విదేశాంగశాఖ ప్రతినిధి ఒకరు తెలియజేశారు. ఎగువసభ కూడా ఈ ఒప్పందాన్ని ధ్రువీకరించినట్టయితే అది శాసనంగా మారుతుంది.

## రష్యా వ్యవసాయ క్షేత్రాలలో కార్మికుల కొరత

మాస్కో, జులై 14 — వ్యవసాయ భూములలో పనిచేయవలసిందిగా పట్టణ కార్మికులను ఆదేశించడం భావ్యంకాదని సోవియెట్ ప్రభుత్వం, కమ్యూనిస్టు పార్టీ భావిస్తున్నది.

ఈ విషయాన్ని గత రాత్రి 'ఇజ్వెస్తియా'లో ప్రచురించారు.

సమష్టి వ్యవసాయ క్షేత్రాలలో సహాయపడడానికి పట్టణాలలోని కార్మికులను విద్యార్థులను పంపవలసిందిగా కొన్ని రేడియో క్లబ్‌లు అభ్యర్థించినవి.

# అణ్వస్త్ర పరీక్షలు

## అలీన రాజ్యాల ప్రతిపాదన ప్రకారం ఒడంబడికకు రష్యా సంసిద్ధత

మాస్కో, జులై 14—

అణ్వస్త్ర పరీక్షలను ముందుగా ప్రారంభించిన దేశం అమెరికా అని, మిగిలిన దేశాలన్నీ పరీక్షలను పూర్తిచేసిన తరువాత వాటిని జరిపే హక్కు తనకు వున్నదని సోవియెట్ యూనియన్ నిన్న ప్రకటించింది.

విదేశాంగ మంత్రిత్వశాఖ కార్యాలయంలో జరిగిన పత్రికా గోష్ఠిలో ఈ ప్రకటనను విలేకరులకు విడుదల చేశారు.

ఈ ప్రకటనను టాస్ వార్తా సంస్థ ప్రసారం చేసింది.

అణ్వస్త్ర పరీక్షలపై అమెరికా విదేశాంగ శాఖ బుధవారం చేసిన ప్రకటనకు ఇది సమాధానం.

అణ్వస్త్ర పరీక్షల నిషేధం చర్చలలో ప్రతిష్టంభన ఏర్పడడానికి పశ్చిమ రాజ్యాలు, ముఖ్యంగా అమెరికా కారణమని రష్యా ఆరోపించింది.

భవిష్యత్తులో పరీక్షలు జరపడం గురించి ప్రస్తావిస్తూ, అమెరికా, రష్యాకంటె అనేక సంవత్సరాలు ముందుగా అణ్వస్త్ర పరీక్షలను ప్రారంభించిందని, ఇప్పటికి అనేక వందల పరీక్షలు జరిపి కొత్తరకం మారణాయుధాలను సృష్టిస్తున్నదని, ఈ పరిస్థితులలో రష్యాచిపరగా అణ్వస్త్ర పరీక్షలను ప్రారంభించడం నైతికంగావున్న హక్కేకాకుండా, ప్రపంచ, శాంతి, భద్రతల పరిరక్షణ దృష్ట్యా అవసరమని ఆ ప్రకటనలో ఉద్ఘాటించారు.

అయినప్పటికి జెనీవా సభలో అలీన రాజ్యాలు చేసిన ప్రతిపాదనలను అణ్వస్త్ర పరీక్షల నిషేధం ఒప్పందం ప్రాతిపదికగా అంగీకరించడానికి తాను సిద్ధంగా వున్నట్టు సోవియెట్ యూనియన్ పునరుద్ఘాటించింది.

అయితే, ఉత్తర అట్లాంటిక్ కూటం సిబ్బంది గూఢచారి కార్యకలాపాలను జరపడానికి సోవియెట్ భూభాగం, ఇతర శాంతి కాముక దేశాలు వినియోగ పడాలన్న పశ్చిమ రాజ్యాల షరతులను తాము తిరస్కరిస్తున్నామని ఆ ప్రకటనలో స్పష్టం చేశారు.

అణ్వస్త్ర పరీక్ష జరిపిందీ లేనిదీ ఇతర దేశాల భూభాగం నుంచే సులభంగా కనిపెట్టవచ్చునని టాస్ వార్తా సంస్థ పేర్కొంది.

హిరోషిమా, నాగసాకిపై అటంబాంబులను వేయడం గురించి ఆ ప్రకటనలో ప్రస్తావిస్తు, మానవజాతికి వ్యతిరేకంగా జరిగిన ఈ ఘోర పాపాన్ని ప్రపంచం మరచిపోలేదని, ఇకముందు కూడా మరువలేదని, నాగరిక ప్రపంచం చరిత్రలో ఇటువంటి పైశాచిక సంఘటన మరొకటి లేదని విమర్శించారు.

## రష్యా తిరిగి అణ్వాస్త్ర పరీక్షలు ప్రారంభిస్తే...

### ప్రస్తుత పరిస్థితులలో మార్పు వుండదని డీన్‌రస్క్ ఉద్ఘాటన

వాషింగ్టన్, జులై 14 — సోవియెట్ యూనియన్ మళ్ళీ అణ్వస్త్ర పరీక్షలను ప్రారంభించడంవల్ల ప్రస్తుత పరిస్థితిలో ఎట్టి మార్పు వుండదని అమెరికా విదేశాంగ మంత్రి డీన్‌రస్క్ నిన్న ఉద్ఘాటించారు.

సెనేట్ విదేశ వ్యవహారాల సంఘం రహస్య సమావేశంలో లావోస్ పరిస్థితిపై ప్రసంగించిన తరువాత ఆయన విలేకరులతో మాట్లాడుతూ, అణ్వస్త్ర పరీక్షల నిషేధం ఒప్పందం కుదుర్చుకొనడానికి కృషి సాగిస్తూనే వుండాలని అన్నారు.

రష్యా మళ్ళీ పరీక్షలు జరపవచ్చునని, అణ్వస్త్ర పరీక్షల నిషేధంపై శాశ్వతమైన ఒప్పందాన్ని కుదుర్చుకొనడమే అమెరికా ప్రధాన లక్ష్యమని ఆయన ఉద్ఘాటించారు.

సోమవారం నాడు జెనీవా నిరాయుధీకరణ సభ తిరిగి సమావేశమైనప్పుడు రష్యా తిరిగి అణ్వస్త్ర పరీక్షలను ప్రారంభించే సమస్యను చర్చించడం జరుగుతుందని డీన్ రస్క్ తెలియజేశారు.

లావోస్ గురించి ప్రస్తావిస్తూ, తాటస్థ్య ఒప్పందం వీలైనంత బాగుందని ఆయన అన్నారు.

లావోస్ తాటస్థ్య ఒప్పందం ఫలప్రదం అయ్యేదీ లేనిదీ ప్రధానంగా సోవియెట్ యూనియన్ పైనే ఆధారపడి వున్నదని, ఈ ఒప్పందాని మన్నిస్తానని రష్యా సూచించిందని విదేశాంగ మంత్రి రస్క్ సెనేట్ విదేశ వ్యవహారాల సంఘానికి చెప్పినట్టు పార్లమెంటరీ వర్గాలవారు తెలియజేశారు.

## ప్రధాని కృశ్చెవ్ పర్యటన వివరాలు

మాస్కో, జులై 14—ఉత్తర రష్యాలోని మర్మాన్‌స్క్, అర్యావజిల్ ప్రాంతాలను సందర్శించడానికి ప్రధాని కృశ్చెవ్ ఈనెల 22 వ తేదీన ఇక్కడ నుంచి బయలుదేరుతారని నిన్న ఇక్కడ విశ్వసనీయ వర్గాల ద్వారా తెలియవచ్చింది.

కృశ్చెవ్ ఉత్తర ప్రాంతం సందర్శించడం ఇదే మొట్టమొదటిసారి కాగలదు.

జులై మాసాంతంలోకాని, ఆగస్టు ఆరంభంలోకాని ప్రధాని కృశ్చెవ్ వేసవి నెలవులకు క్రెమియా వెడతారని కూడా ఆ వర్గాలు వెల్లడించాయి. ఆయన అక్కడ ఈ ఆగస్టు నెలాఖరు వరకు వుంటారు.

అయిదు మిలియన్ డాలర్ల మేరకు బక్యరాజ్య సమితి బాండులను కొనుగోలు చేయడానికి జపాన్ వాగ్దానం చేసినట్టు న్యూయార్క్ వార్త.

## "రష్యా ఏకపక్షంగా అణ్వాస్త్ర పరీక్షలు విరమించాలి"

### మాస్కో సభలో బ్రిటిష్ లేబర్ పార్టీ ప్రముఖుని సూచన

మాస్కో, జులై 13— గత మంగళవారం నాడు ప్రపంచశాంతి, నిరాయుధీకరణల సభలో శ్రీ కృశ్చెవ్ చేసిన ప్రసంగం ఆశాజనకంగా లేదని బ్రిటిష్ పార్లమెంటు లేబర్ పార్టీ ప్రముఖుడు శ్రీ సిడ్నీ సిల్వర్‌మన్ నిన్న ఇక్కడ అన్నారు.

తెల్లటి గడ్డం గల శ్రీ సిల్వర్‌మన్ నిన్న నిరాయుధీకరణ సభలో మాట్లాడుతుండగా పెక్కుమంది పాశ్చాత్య దేశాల ప్రతినిధులు, కొందరు అలీన రాజ్యాల ప్రతినిధులు హర్షధ్వానాలు చేశారు.

ఆయన ఇలా అన్నారు:

"రెండేళ్ళ వరకు సోవియెట్ రష్యా ఏకపక్షంగా అణ్వాస్త్ర పరీక్షలను విసర్జించగలదని శ్రీ కృశ్చెవ్ ప్రకటిస్తే, ప్రపంచానికి ఆయన నిజమైన ఆశాలను కల్పించినవారు కాగలరని నేను సవినయంగా ఆయనకు సూచిస్తున్నాను.

"ఈ సందర్భంలోవున్న చిక్కులు మనకు తెలుసు. అయినా, అలా చేయడం వల్ల రష్యా ప్రపంచ శాంతికి దోహదం చేసింది కాగలదు."

మహారాష్ట్ర అసెంబ్లీలో 1962-63 వ సంవత్సరపు బడ్జెట్టు డిమాండులపై ఓటింగ్ జులై 14 వ తేదీన పూర్తి అయినట్టు బొంబాయి వార్త.

## యూరప్ రాజకీయ సమైక్యానికి కృషి

### ఇటలీ ముందంజవేయాలని డిగోల్, అడెనోవర్‌ల సూచన

రోమ్, జులై 14 — యూరోపియన్ రాజకీయ సమైక్యం కృషి పునః ప్రారంభించే విషయంలో ఇటలీ ముందంజ వేయాలని కోరుతూ ప్రెసిడెంట్ డిగోల్, ఛాన్సలర్ అడెనోవర్‌లు తనకు వ్యక్తిగత సందేశాలు పంపారని ఇటాలియన్ ప్రధాని అమింటోరి ఫాన్ ఫాని నిన్న వెల్లడించినట్టు అన్సా వార్తా సంస్థ తెలియ జేసింది.

ఇటలీ దిగువ సభలోని డెమొక్రటిక్ క్రిస్టియన్ వర్గం సమావేశంలో మాట్లాడుతూ ఆయన పై విషయాన్ని వెల్లడించారట.

### సమష్టి మార్కెట్ దేశాల శిఖరాగ్ర సభ

బాన్, జులై 14— యూరప్ రాజకీయ సమైక్యం సమస్యపై చర్చలు జరపడానికి సమష్టి మార్కెట్‌లోని ఆరు రాజ్యాధినేతల శిఖరాగ్ర సమావేశాన్ని సెప్టెంబర్ ఉత్తరార్థంలో రోమ్‌లో ఏర్పాటు చేయాలని పశ్చిమజర్మనీ ఛాన్సలర్ డాక్టర్ అడెనోవర్ ఇటలీ ప్రధాన మంత్రి ఫాన్‌ఫానికి ప్రతిపాదించినట్టు నిన్న ఇక్కడ ప్రకటించారు.

అమెరికా శాంతి దళానికి చెందిన 75 మంది సభ్యులు ఈ వారారంభంలో వాషింగ్టన్‌కు సమీపాన వున్న మేరీలాండ్‌లోని టక్ హోటల్‌లో బసచేస్తూవుండగా తమ బృందంలో సభ్యులుగావున్న నీగ్రోలకు హోటల్‌లో ఫలహారాలను సప్లయి చేయడానికి నిరాకరించినందుకు నిరసనగా వాకౌట్ జరిపినట్టు తెలుస్తున్నది.

# చైనాకు హెచ్చరిక

(1 వ పేజీ తరువాయి)

ఇండియా సాయుధ సంపత్తులను రెచ్చగొట్టుతున్నదని, అందువల్ల వచ్చే పరిణామాలను గమనించడం లేదని, చైనా భూభాగాన్ని ఆక్రమించుకున్నదని. ఈ సమస్య శాంతియుతమైన చర్చల ద్వారా పరిష్కరించుకొనడానికి ఆసక్తిచూపడంలేదని చైనా తన నోట్‌లో ఆరోపించింది.

కాలింపాంగ్, కలకత్తాలోని చైనా వాణిజ్య ప్రతినిధులకు ఇండియా ఆన్సౌకర్యాలను కల్పించగా, టిబెట్‌లోని భారతీయ ప్రతినిధులకు చైనా అలాంటి సౌకర్యం కల్పించలేదని ఇండియా తన నోట్‌లో విమర్శించింది.

### పూర్తి పాఠం

జులై 11 వ తేదీన చైనాకు ఇండియా పంపిన నోట్ పూర్తిపాఠమిది:

"గత కొన్ని సంవత్సరాలలో జరిగిన పొరపాట్లను సవరించి, ఇండియా, టిబెట్‌ల మధ్య వాణిజ్య ఒప్పందానికి అనువైన వాతావరణాన్ని సృష్టించడానికి మారుగా చైనా నిరాధారమైన ఆరోపణలను వదే వదే చేస్తున్నందుకు ఇండియా ప్రభుత్వం విచారిస్తున్నది.

"ఒక అక్రమాన్ని వదే వదే వల్లించడం వల్ల అది సరైన విషయం కాజాలదు.

"1954 ఒప్పందం ప్రాతిపదికగా సరిహద్దు విషయంలో తమ వాదనను అంగీకరించవలసిందిగా ఇండియాచైనాను వత్తిడి చేస్తున్న దనడం వాస్తవంకాదు. సరిహద్దులకు సంబంధించి నేటివరకు 1954 లో ఉభయదేశాలమధ్య భేదాభిప్రాయాలు లేవు. 1954 ఒప్పందంలో పేర్కొన్న పంచశీలను చైనా ఉల్లంఘించడంవల్ల ప్రస్తుత ఉద్రిక్త పరిస్థితి ఏర్పడింది.

"భారత భూభాగాన్ని 1954 లో స్పష్టంగా గుర్తించారు. ఉభయ దేశాల మధ్య సంప్రదాయ సిద్ధంగా వస్తున్న సరిహద్దులను ఉభయ పక్షాలు అనేక శతాబ్దాల నుంచి గౌరవిస్తున్నవి. ఆ చర్చల సందర్భంలో కూడా ప్రస్తుతం చైనా చేస్తున్న సూచనలు కానరాలేదు.

1954 వరకు చైనా ప్రభుత్వం ప్రచురించిన మ్యాపులలో సరిహద్దులను సరిగానే గుర్తించింది. 1893 లో చైనా మంత్రి హూంగ్ టాషెన్ బ్రిటిష్ ప్రతినిధికి ఇండియా-చైనా సరిహద్దులను తెలియజేసే మ్యాపులను చూపెట్టారు. ఈ మ్యాపులను 1917 లో చైనా తంతి, తపాలా శాఖవారు ప్రచురించారు. ఇటీవల కాలంవరకు చైనా ప్రభుత్వం అధికార కార్యక్రమాలకోసం ఆ 'మ్యాపు'నే పునర్ముద్రించింది. చైనాలో ప్రజాప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాతకూడా సంప్రదాయ సిద్ధమైన ఈ సరిహద్దులను గౌరవించింది.

"ఉభయ దేశాలమధ్య సరిహద్దును స్థిరీకరించవలెనన్న ఆతురతను 1950లో చైనా వ్యక్తపరచింది. దానికి జవాబుగా ఇండియా గుర్తించబడిన సరిహద్దును ఎప్పుడూ ఉల్లంఘించరాదని పునరుద్ఘాటించింది. సంప్రదాయ సిద్ధమైన సరిహద్దులను మరొక సారి లాంఛనంగా ధ్రువీకరించడానికిమాత్రమే ఈ ఉత్తర ప్రత్యుత్తరాలు జరిగినవి.

"టిబెట్ విషయంలో ఇండియా, చైనాల మధ్య ఎటువంటి వివాదం లేదని చైనా ప్రధాని చౌ-ఎన్-లై 1951 సెప్టెంబర్ 27 వ తేదీన ఇండియా రాయబారికి తెలియజేశారు.

"1954 ఒప్పందంలో సరిహద్దు సమస్యను గురించి ప్రస్తావించని మాట వాస్తవం, దానికి కారణం అప్పుడు టిబెట్ ప్రాంతం, ఇండియాల మధ్య సరిహద్దు సమస్య లేకపోవడమే. తర్వాత సంవత్సరాలలో చైనా దురాక్రమణ చర్యలు జరపడంవల్లనే ఈ బాట్ వచ్చిన వెంటనే మాటీ రాష్ట్రపతిని సరిహద్దు దివాసం ఉత్పన్నమైనది. 1954 ఒప్పందంలో అప్పటికి ఉభయ దేశాల మధ్య వున్న సమస్యలు పరిష్కారమైనవి. ఆ విషయాన్ని సంప్రతింపుల సందర్భంలో అన్ని దశలలోను ఇండియా స్పష్టపరచింది.

"సరిహద్దు సమస్యపై ఇండియా పైఖరి సరియైనదేనని తెలియచేయడానికి కొత్తగా ఆధారాలు చూపించవలసిన అవసరం ఇండియాకు లేదని, ఆ ఆధారాలను లోగడే చూపించామని ఇండియా 1960 ఫిబ్రవరి 12వ తేదీన చైనా ప్రభుత్వానికి పంపిన లేఖలోను, 1960 ఆగస్టు 26వ తేదీన ఉభయ దేశాల ఉద్యోగులమధ్య జరిగిన సంభాషణలలోను ఇండియా స్పష్టపరచింది.

'ఇండియా ప్రభుత్వం సరిహద్దులను గురించి 1958లో మాత్రమే తమ దృష్టికి తీసికొని వచ్చిందనిచైనాఇప్పుడువాదించడం వాస్తవాలనుతారుమారు చేయడమే కాగలదు. 1954 జులైలో ఉత్తర ప్రదేశ్‌లోని బారాహోటిని చైనా తమ భాగంగా పేర్కొన్నప్పుడు ఉభయ దేశాల మధ్య సంప్రదాయసిద్ధంగా వున్న సరిహద్దును ఇండియా వదే వదే చైనా ప్రభుత్వం దృష్టికి తెచ్చింది. ఆ సంవత్సరమే చైనా ప్రభుత్వం ప్రచురించిన మ్యాపులో సరిహద్దుల రేఖను తప్పుగా చూపించారు. ఈ విషయాన్ని భారత ప్రధాని 1954 అక్టోబరులో చైనా ప్రధాని దృష్టికి తీసుకొని వచ్చారు.

"1956-57లో ప్రధాని నెహ్రూ చౌ ఎన్ లైతో వ్యక్తిగతంగా సంభాషణలు జరిపినప్పుడు ఈ విషయాన్ని గురించి తిరిగి ప్రస్తావించారు. ఇండియా చైనాల సంప్రదాయ సిద్ధమైన సరిహద్దు రేఖను సూచిస్తూ ఇండియా 1956 లో తుది మ్యాపును ప్రచురించింది. సరిహద్దు రేఖను స్పష్టపరుస్తూ ఇండియా సర్వేశాఖ వివిధ దశలలో ప్రచురించిన మ్యాపులను చైనా విస్మరించడం ఆశ్చర్యకరం. ఇండియా మ్యాపులను అనేక సందర్భాలలో చైనాలోని అధికారులకు కూడా అందజేసింది.

ఈ మ్యాపులు పాత మ్యాపుల ఆధారంగా ప్రచురించబడినవని. వాటిని సరిచేయడానికి ప్రజా చైనాకు తగిన వ్యవధి లేకపోయిందని చైనా ప్రధాని చౌ ఎన్‌లై సమాధానమిచ్చారు.

"లడఖ్‌లోని అక్సాయిచిన్ ప్రాంతం ఎప్పుడూ చైనాలో భాగమేనని. 1950 లో చైనా సేనలు ఆ ప్రాంతంమీదుగా వెళ్ళినవని చైనా వాదించడంకూడా పూర్తిగా నిరాధారం. ఈ ప్రాంతం ఎప్పుడూ లడఖ్, కాశ్మీర్‌లలో భాగం ఈ ప్రాంతంపై కొన్ని శతాబ్దాల నుంచి ఇండియాకు సార్వభౌమాధికారం వుందని ఇండియా ఋజువు చేసింది.

"ఈ ప్రాంతాన్ని 1950 లో చైనా సేనలు వినియోగించనివని చెప్పడానికి, ఏ విధమైన సాక్ష్యం లేదు. ఈ విషయంలో చైనాకూడా ఎట్టి సాక్ష్యాన్ని, చూపెట్టలేక పోయింది. వాస్తవానికి 1875 లో చైనా సింకియాంగ్‌పై కూడా తన ఆధిపత్యాన్ని కోల్పోయింది. 1878 లో తిరిగి తన అధికారాన్ని స్థాపించుకొన్నప్పటికి తన సార్వభౌమాధికారాన్ని సింకియాంగ్ దక్షిణ సరిహద్దులవరకు విస్తరింపజేసుకొనలేక పోయింది".

## డాక్టర్ రాజేంద్రప్రసాద్‌తో రాష్ట్రపతి భేటీ

హైదరాబాద్, జులై 14—రాష్ట్రపతి డాక్టర్ రాధాకృష్ణన్ నేటి ఉదయం డాక్టర్ రాజేంద్రప్రసాద్‌ను "లేక్‌వ్యూ" అతిథి భవనంలో కలుసుకొన్నారు.

డాక్టర్ రాజేంద్రప్రసాద్‌ను రాష్ట్రపతి ఇంతకు ముందు జులై 7 వ తేదీన హైదరాబాద్ వచ్చిన వెంటనే మాటీ రాష్ట్రపతిని కలుసుకొనడం ఇది రెండవ పర్యాయం.

ఈ 24 మంది కాకా కౌన్సిల్ సభ్యులు మరి ఎనిమిది మంది సభ్యులు ఈ కమిటీలో వుంటారు.

## రెండవ బాండుంగ్ మహాసభ ఏర్పాటు

### సన్నాహ సమావేశంలో పాల్గొనడానికి 15 దేశాల అంగీకారం

జకర్తా, జులై 14 — రెండవ ఆఫ్రో-ఆసియన్ మహాసభ ఏర్పాట్ల విషయమై జరిగే సమావేశంలో పాల్గొనడానికి 15 రాజ్యాలు అంగీకరించాయని ఇక్కడ ప్రకటించారు.

ఈ మహాసభ డిసెంబర్‌లో బాండుంగ్‌లో జరుగుతుందని విదేశాంగ మంత్రిత్వ శాఖలోని ఆసియన్ పసిఫిక్ డిపార్టుమెంటు తెలిపింది. మొదటి మహాసభ 1955 లో జరిగింది.

రెండవ మహాసభ జరగాలని ఇండొనీసియా ఆతృతతో వుండని విదేశాంగ మంత్రి డాక్టర్ సుబాంద్రియో ఉద్ఘాటించారు.

ఈ సమావేశం విషయంపై పాకిస్తాన్, టర్కీ రాయబారులతో చర్చలు జరిపిన తరువాత డాక్టర్ సుబాంద్రియో విలేకరులతో మాట్లాడుతూ, ఈ సమావేశం జరగక పోతే అభివృద్ధి చెందుతున్న ఈ దేశాల మధ్య వివాదాలు మరింత క్లిష్టతరం అవుతాయని అన్నాడు.

## కౌలు కనిష్ఠ పరిమితి

[1 వ పేజీ తరువాయి]

రెవిన్యూ మంత్రి శ్రీ నూకల రామచంద్రారెడ్డి బిల్లును అసెంబ్లీలో

ఆంధ్రజ్యోతి
ఆదివారం అనుబంధం

# చిత్రలేఖనంలో కాంగ్రా శైలి-దాని వైశిష్ట్యం

రాజస్తానీ చిత్రకళలోని అనేక విభాగాలైన బసోలి, మేవార్, బుండి, పహాడి, జైన్ మొదలైన వాటి పరిణామం, విశిష్టత లోగడ కొన్ని వ్యాసాలలో తర్పించే వున్నాను కళలు ఆయా దేశాల, ప్రాంతాల సంస్కృతి చిహ్నాలై, ఆనాటి సాంస్కృతి వైభవాన్ని చాటుతాయి. కాలం గడుస్తున్న కొలదీ ఆ కళలలో జరిగే మార్పులు, చేర్పులు, అవి సాధించిన అభివృద్ధి పరిపూర్ణతకు దర్పణమై, సాంస్కృతి యశస్సును యినుమడింపజేస్తాయి.

ఇప్పుడిక్కడ రాజస్తానీ చిత్రకళకాలానుగుణంగా, పరంపరాగత సంప్రదాయం అరుగుదారులలో నడిచి, ఎక్కడ మహోన్నత శిఖరాలను అందుకొన్నదో, ఆ "కాంగ్రా

రచన
శ్రీ యం. రాజా

శైలి" చిత్రకళను గూర్చే ముచ్చటిస్తాను సౌకుమార్యంలో, భావుకతలో, విషయ వివేచనలో, వస్తునందయంలో, సాముదాయక కల్పనలో, సాంకేతిక ప్రగతిలో రాజస్తానీ చిత్రకళను పరాకాష్ఠకు తీసుకువెళ్ళిన అపూర్వ శైలి కాంగ్రా.

భారతీయ చిత్రకళ పరమధ్యేయం ఆధ్యాత్మిక చింతనే అని ఎల్ల రెలిగినదే. ఏ దేశం కళ ప్రధానంగా ఆధ్యాత్మిక ప్రభావితమై వుపిశం కాలేదేమో. ఆదినుంచీ మన కళకు, మతానికి విడదీయరాని సంబంధం వున్నది. మన భారతీయ కళలలో ఆధ్యాత్మిక సంబంధమైన ఆనందం నిక్షిప్తమై వున్నది.

బౌద్ధమతం క్షీణించిన తర్వాత భారతీయ కళను ప్రభావించినది "వైష్ణవమే". మహనీయులైన జయదేవ్, రామానంద్, కబీర్, తులసీదాస్ ప్రభృతులు భక్తి పారవశ్యంతో తమ తమ కవితామాధురితో, కమనీయ కంఠంతో మహావిష్ణు అంశలను కీర్తించి ధన్యులై దేశ సాంస్కృతి వికాసానికి వైతాళికులైనారు. వీరి మధుర కృతులే కాంగ్రా చిత్రకారులను ప్రభావించి, రంగులలో, రేఖలలో నూరొక రూపు దరించాయి, మతాభినివేశం ఆధ్యాత్మిక ప్రేమైకతత్వం మేళవించగా ఆవిర్భవించిన మధుర మంజుల స్రవంతి కాంగ్రాశైలి.

కాంగ్రా శైలి ముందుచెప్పినట్టు క్రమాగతపరిణామం, నిరంతర పరిశోధనతో, ఒకే పరిశ్రమతో పూర్వసంప్రదాయాలను చెడియకుండా జరిగిన కృషి ఫలితం, కాంగ్రా శైలి. ఇకటివ్యక్తి మేధా సంపత్తిగాదు: జాతి జాతే సృష్టించిన అసాధారణ శైలి.

బొంగజేబ్ సింహాసనం అధిష్ఠించిన తోడనే మొగల్ సామ్రాజ్య లక్ష్మితోపాటు, మొగల్ కళా సరస్వతి వెడలిపోయింది. మతదురభిమాని బొంగజేబ్ అంతపరకు తనదర్బారులోనున్న అనేక ప్రతిభావంతులైన హిందూకళాకారులు, కవులు, సంగీత,విద్వాంసులు మొదలైన వారిని లాగించివేశాడు. నిర్దాక్షిణ్యులైన ఈ హిందూకళాకారులు స్థానభ్రష్టులై తరోకదారిగా చెల్లాచెదురై, రాజపుటానా,పంజాబ్, హిమాలయాలలోని జమ్మూ మొదలైన సామంతులను ఆశ్రయించారు. ఆ ప్రాంతాలలోని రాజపుత్రులు కేవలం ఆశ్రయం లభించజేయడమే కాక, నూతనంగా పూరి హైందవమైన శైలికి దోహదమిచ్చారు.

జమ్మూకు దక్షిణంలోగలకాంగ్రాలోనిచిత్రకళను పరిశీలిస్తే, జమ్మూ లేదా, దోగ్రా శైలికిని, కాంగ్రా శైలికిని చాలా మార్పులు కనుపిస్తాయి. కాంగ్రా చిత్రాలు బహు సౌందర్యవంతాలు. హిమాలయ ఛాయలలో ఏకాంతంగా, రాజమార్గాలలో అందుబాటులో లేని ఈ లోయ శత్రువుల దృష్టిని ఆకర్షించలేదు. 18 వ శతాబ్ది మధ్య నుంచి, 19 వ శతాబ్ది మధ్య వరకు ఈ ప్రశాంత గంభీర పరిసరాలలో కాంగ్రా శైలి జన్మించి, వికసించి, పరిపూర్ణత నందుకొన్నది. సాంఘిక, ఆర్థిక, రాజకీయ కల్లోలాలకు గురికాక, కాంగ్రా లోయలో వినోద, విలాసాలు, సుఖశాంతులు పరిఢవిల్లినవి. ఈ ప్రశాంత ఆహ్లాద వాతావరణమే కాంగ్రా చిత్రాలలో ఎల్లెడల గోచరిస్తుంది

కాంగ్రా శైలిలో ముఖ్యంగా గమనించదగు విషయం అజంతా చిత్రలేఖనంలో వలె

కాంగ్రాశైలిలో రాధాకృష్ణులు

నిర్దుష్టమైన రేఖాపాటవం. పోతే అన్ని ధారశిష్యులో సులువుగా వర్ణాలువేసి పూర్తి రీతి చేసేవారు. రాజపుత్రశైలి చిత్రాలన్నింటిలో వలె. కాంగ్రా శైలిలోనూ ఎక్కువగా మానవ ఆకృతుల ప్రక్కరూపమే ("ప్రొఫైల్") గోచరిస్తుంది. బహుశా అది సులువేమో! ఏమైనా, కాంగ్రా చిత్రాలలో గోచరించే ముగ్ధమనోహర లావణ్యమూర్తులు మరెక్కడా గోచరించవు.

జయదేవుని గీత గోవిందం తులసీదాస్ రామాయణం కాంగ్రా చిత్రకారుల ప్రభోదించాయి. రాధామాధవుల ఆధ్యాత్మికప్రేమ, శివ పార్వతుల ప్రణయగాథలు, రామాయణ భాగవతాది పురాణములలోని ఘట్టములు కాంగ్రాశైలిలో నూత్న రూపాలు ధరించాయి. నిర్దాక్షిణ్యులైన ఆ చిత్రకారుల తూళికలనుంచి "రాగ-రాగిణులు", "అష్టనాయికలు" దివ్యరూపాలలో ఆవిర్భవించారు. హిమచ్ఛాదిత శిఖరాలనుంచి జాలువారి, లోయల నొరసి ప్రవహించే సెలయేళ్ళు, పచ్చిక బైళ్ళు, ఋతుధర్మానుసారం మార్పుచెందే ప్రకృతి సౌందర్యం: ఇవన్నీ కాంగ్రా చిత్రాలలో సాక్షాత్కరిస్తున్నాయి. కోమల కన్యల నాట్యంవలె, సుమధుర గాయకుల మంజులగానంవలె, కాంగ్రా చిత్రకారుల కుంచె లాస్యం చేసినవి. వర్ణములు గానం చేసినవి.

భారతీయ చిత్రకళా చరిత్రలో కాంగ్రా శైలి సువర్ణ ఘట్టాన్ని ప్రవేశపెట్టి భారతీయ నవ్వుడు ఆ చిత్రకారుడో, లేక, అతనికిగా యశస్సుద్రికల విశ్వవ్యాప్తం చేసింది.

# ప్రపంచ రాజకీయాలు

## డిగోల్, అడెనోవర్‌ల మైత్రి-కెనెడీ, మాక్మిలన్‌ల కన్నెర్ర

జనరల్ డిగోల్ పరిపాలనలో ఫ్రాన్సుకు ఏమి జరిగిన, జరగక పోయినా ప్రాచీన ఫ్రెంచి చరిత్రలోని వైభవదంభరాలను పునరుద్ధరించడానికి మాత్రం ఆయన విశేషంగా కృషి చేస్తున్నాడని చెప్పక తప్పదు.

పూర్వం రాజాస్థానాలలో వినియోగించే సాధన సామగ్రిని ఆయన తిరిగి వెలికి తీయించి, వాటికి మెరుగులు దిద్దించి,ఇప్పుడు తిరిగి వాడుకలో పెట్టించాడు.

ఇటీవల పశ్చిమ జర్మనీ చాన్సలర్ డాక్టర్ అడెనోవర్ వచ్చినప్పుడు ఈ సాధన సామగ్రిని బాగా ప్రదర్శించారు.

ఫ్రాన్సుకు డాక్టర్ అడెనోవర్ కొత్త వాడేమికాదు. ఆయన ఇదివరకు అనేక సార్లు ఫ్రాన్సు వచ్చాడు. కాని, ఈసారి ఆయనకు ఫ్రాన్సు సందర్శన భిన్నమైనట్టిది. పశ్చిమ జర్మనీ ప్రభుత్వ అధినేతగా అధికార పూర్వకంగా ఆయన ఫ్రాన్సును సందర్శించడం ఇదే ప్రథమం, అందువల్ల, ఆయన సకలప్రభుత్వ మర్యాదలతో స్వాగత సత్కారాలు ఇవ్వబడినవి.

ఫ్రాన్సులోని కొన్ని నగరాలకు కూడా అడెనోవర్‌ను తీసుకువెళ్ళి చూపించడం జరిగింది ఇందులో ఒక ఉద్దేశ్యంకూడాలేకపోలేదు. వృద్ధుడైన పశ్చిమ జర్మనీ ఛాన్సలర్ పశ్చిమ జర్మనీ, ఫ్రాన్సులమధ్య ఇటీవల ఏర్పడిన మైత్రీకానికి మూలపురుషుడు. ఆయనపట్ల ఫ్రెంచి ప్రజలు అధికారాభిమానాలు ప్రదర్శించడానికి ఈ ఏర్పాటు చేయబడింది.

ఈ దృష్టితో చూస్తే, అడెనోవర్ పర్యటన జయప్రదమైనదని చెప్పడానికి వీలులేదు. ఫ్రాన్సులో కమ్యూనిస్టుపార్టీ బలీయంగానే వున్నప్పటికీ, అడెనోవర్‌ని వ్యతిరేకంగా ఆ పార్టీ ఎలాంటి ప్రదర్శనలు జరపనిమాట నిజమే.

కాని, అడెనోవర్ రాకపట ఫ్రెంచి ప్రజలు అంత ఆసక్తినికాని, కుతూహలాన్ని కాని ప్రదర్శించని మాటా కూడా నిజమే. ఒక విధంగా వారు ఆయన రాకపట్ల ఉపేక్షభావాన్నే ప్రదర్శించారని చెప్పాలి.

అయితే, పత్రికలు మాత్రం ఇందుకు భిన్నంగా వ్యవహరించినవి. "లే మాండ్" పత్రిక ఒక సంపాదకీయం వ్రాస్తూ అడెనోవర్‌కు స్వాగతం చెప్పింది

తమ ఉభయ దేశాలను ఎదుర్కొంటున్న సమష్టి సమస్యలను గురించి డిగోల్ అడెనోవర్ చర్చించారు ఆయా సమస్యలపై తమకుగల అభిప్రాయాలను మార్చుకోవడానికి చేయాలని కొన్ని కక్షలు [illegible] వీరికి తెలుసు. ఈ విషయంలో చిత్తశుద్ధితో తమను వదచ్చుకులను చేయడానికి మాత్రం ఈ శక్తులు ప్రయత్నించ గలవని వీరికి తెలుసు.

డిగోల్ పట్ల అతి గౌరవం చూపుతున్నందుకు డాక్టర్ అడెనోవర్‌ను జర్మనీ పార్లమెంటులో ఆయన ప్రత్యర్థులు విమర్శించారు. ఆయన సరిగా ఫ్రాన్సుకు బయలు దేరేముందే ఇది జరిగింది.

అదేవిధంగా యూరప్ రాజకీయ వ్యవస్థ ఏర్పాటుకు డిగోల్ చేస్తున్న కృషికి నిరసన తెలిపేనిమిత్తం ఫ్రెంచి నేషనల్ అసెంబ్లీలో ఆయన పూర్వపు అనుయాయులు. అభిమానులు వాకౌట్ జరిపారు.

అంతేకాక, బ్రిటిష్, అమెరికన్ రాజకీయ వేత్తలు తమను నిర్లక్ష్యం చేయడానికి యత్నిస్తున్నట్టు కూడా వీరికి తెలుసు. సమష్టి మార్కెటులో బ్రిటన్ చేరడానికి ఫ్రాన్సు, పశ్చిమ జర్మనీలే అవరోధంగా వున్నాయి.

ఈ పరిస్థితులలో రాము మరింత సన్నిహితంగా, మరింత మైత్రితో వ్యవహరించాలని డిగోల్, అడెనోవర్‌లు గుర్తించడం అనివార్యం. కాగా, ఛాన్సలర్ అడెనోవర్ ఫ్రాన్సు సందర్శనవల్ల డిగోల్-అడెనోవర్ మైత్రి దృఢతరమైనది.

ఇది వాషింగ్టన్‌లోనివారికి కాని, లండన్‌లోని వారికి కాని సంతోషం కలిగించే వార్త కాదు.

బ్రిటన్ కనుక సమష్టి మార్కెటులో చేరితే, ఆ సంస్థలో దాని ప్రాబల్యం పెరగకుండా వుండే రీతిని షరతులు విధించాలని డిగోల్, అడెనోవర్‌లు ఏకాభిప్రాయానికి వచ్చారు.

ఇక, కమ్యూనిస్టు వ్యతిరేకతలో ఉభయుల అభిప్రాయాలు ఇంచుమించు ఒకటే. కాని, ఉభయులమధ్య ఈ విషయంలో స్వల్పమైన భేదంవున్నది. కమ్యూనిస్టులతో కొన్ని విషయాలలో సహకారం నెరపడానికి డిగోల్ వ్యతిరేకికాదు.

పోతే, పాశ్చాత్య సైనిక సంధులలో ఆంగ్లో-సాక్సన్ రాజ్యాల ప్రాబల్యం పెరగడం మంచిదికాదని అడెనోవర్‌కు నచ్చచెప్పడంలో డిగోల్ కృతకృత్యుడైనాడు,

కాగా, డిగోల్-అడెనోవర్ చర్చలలో ఒకముఖ్య విషయం విమర్శించబడింది. 21వ శతాబ్ది దీర్ఘదీయార్థ భాగంలో ప్రపంచ రాజకీయరంగంలో వచ్చిన ఒక ప్రధానమైన పరిణామాన్ని- ఆసియా, ఆఫ్రికా రాజ్యాల చైతన్యాన్ని-వీరు గుర్తించలేదు.

పోతే, వీరిద్దరి మధ్య ఒప్పందం కుదరని అంశాలు కూడా కొన్ని లేకపోలేదు. వాటిలో ముఖ్యమైనది - జర్మనీ పునరేకీకరణ.

జర్మనీ పునరేకీకరణ శాంతియుతంగా జరగాలని, ప్రజల స్వయం నిర్ణయాధికార హక్కు ప్రాతిపదికగా ఇది జరగాలని, జర్మనీ, బెర్లిన్‌ల సమస్యా పరిష్కారానికి ఇదే ఏకైక సంతృప్తికర పరిష్కారమార్గమని డిగోల్ - అడెనోవర్‌ల సంభాషణల అనంతరం వెలువడిన సంయుక్త ప్రకటనలో పేర్కొనబడింది.

జర్మనీ, బెర్లిన్‌లు విభాగితమై వున్నందుకు డిగోల్ నిద్రపట్టకుండా బాధపడుతున్నాడని భావించే ఉంతటి మూర్ఖు లెవ్వరులేరు.

నిజానికి, జర్మనీ, బెర్లిన్‌లు ఇప్పటివలెనే రెండుగా చీలి వుండాలని ఆయన కోరుతున్నట్టు చెప్పడం అనుచితం కాబోదు. అంతేకాదు-జర్మనీ తిరిగి ఏకమైతే, యూరప్‌లో అధికార సమత్వ సిద్ధాంతానికే భంగం వస్తుందని కూడా ఆయన అభిప్రాయం.

పోతే, మరొక సమస్య వున్నది. అదిపోలెండ్, చెకోస్లొవాకియాలతో పశ్చిమ జర్మనీ సరిహద్దుల సమస్య. ఈ విషయంలో అడెనోవర్ అభిప్రాయాలతో డిగోల్ ఏకీభవించడు. జర్మనీ, పోలెండ్‌ల మధ్య ఓడర్-నీస్సీ క్రేజి హద్దుగా వుండదగినదని డిగోల్ లోగడ బహిరంగంగా ప్రకటించాడు కూడా.

పోలెండ్‌తోను, ఇతర తూర్పు యూరప్ రిపబ్లిక్‌లతోను సంబంధ బాంధవ్యాలు ఏర్పాటుకు పశ్చిమ జర్మనీ నిరాకరిస్తుండగా. సిద్ధాంత విభేదాలతో నిమిత్తం లేకుండా ఆయా దేశాలతో సన్నిహిత సంబంధాలను ఫ్రాన్సు నెలకొల్పుకున్నది.

ఇలాంటి సమస్యలు పశ్చిమ జర్మనీ ఫ్రాన్సుల మధ్య తిరిగి సంబంధ బాంధవ్యాలు బెడవడానికి కారణం కావచ్చు. అంతేకాక, రెండు దేశాల మధ్య మైత్రిని దృఢతరం చేయడానికి డిగోల్, అడెనోవర్‌లు చేస్తున్న ప్రయత్నం విఫలం కావచ్చు కూడా. గతంలో కొన్ని సందర్భాలలో ఇలా జరిగింది కూడా.

పశ్చిమ జర్మనీ, ఫ్రాన్సులమధ్య మార్పు వచ్చినప్పటికీ, అది ప్రాథమికంగా మాత్రం కాదు. అందువల్ల ఇలాంటి సమస్యల వల్ల ఉభయదేశాల సంబంధాలు ఆకస్మికంగా తిరిగి బెడిసిపోవచ్చు.

కాగా, దీన్నిబట్టి తేలుతున్నదేమిటంటే, ఫ్రాన్సు, పశ్చిమ జర్మనీల మధ్య తాత్కాలికంగా మైత్రి ఏర్పడినప్పటికీ వాటిమధ్య విభేదాలు ఏర్పడడానికి అవకాశాలుగల జటిలమైన సమస్యలు ఇంకా అలాగే వున్నవి.

మాస్కోలో జరుగుతున్న ప్రపంచశాంతి, నిరాయుధీకరణ సభలో పాల్గొంటున్న భారతీయ ప్రతినిధివర్గం

# మహర్షి టాండన్

"మన రాజకీయ మహానాయకులలో మహా త్యాగమూర్తు లన దగిన పుణ్య పురుషులలో శ్రీ పురుషోత్తమదాస్ టాండన్ నామం నిశ్చయంగా ప్రథమ శ్రేణిలో నిలవదగింది. ఆయన త్యాగం అత్యంత ఉత్కృష్టమైంది. ఆ త్యాగం వల్లనే ఆయన ఎల్లరకు స్మరణీయుడైనాడు. ఆయన తన కుటుంబ సభ్యులను కూడ విరాగులనుచేసినాడు. ఈ విషయంలో ఆయన ద్రోణాచార్యునితో పోల్చదగువాడు. ద్రోణుడు రాజగురువై వుండియు తన ఏకైక పుత్రునికి పాలకై కూడ తగిన ఏర్పాటు చేయలేదు.

ఎల్లరు అజాత శత్రువులు కాలేరు. టాండన్‌కు ఎవరైనా శత్రువులున్నా ఆ మహనీయ త్యాగమూర్తి ముందుకు వచ్చేసరికి నమస్కరించి వెనుదిరగవలసి వచ్చింది.

### హిందీ విషయంలో దీక్ష

ఏ వ్యక్తి ఒంటరిగా టాండన్ చేసినంత సేవ హిందీకి చేసివుండలేదు. ఆయన కార్యవద్ధతిని కొందరు ఏవగించుకొనేవారు ఆయన ప్రోత్సాహంవల్లనే హిందీ క్షేత్రంలో

ప్రవేశించిన వారు కూడా ఆయనకు వ్యతిరేకులైనారు. ఆయన తన అభిప్రాయాలను విస్పష్టంగా, నిర్భయంగా వెలిబుచ్చుతూ వుండడంవల్ల హిందీకి వ్యతిరేకులైన వారు అలజడి గావించుటకు అవకాశం లభించేది. కాని, మనం ఒక్కటి మరచి పోరాదు. హిందీకై ఆయన తన జీవన సర్వస్వాన్ని వెచ్చించాడు. హిందీకి ఆయన చేసిన సేవ అనుపమానం, అద్వితీయం.

### అన్యమత సహనం

ఆయన అన్యమతసహనమున్న మహానాయకుడు. రాధాస్వామి సంప్రదాయంలో ఆయనకు మహోన్నత స్థానం వున్నది. కాని, విచిత్రమేమంటే, ఈనాడు ప్రయాగ విశ్వవిద్యాలయంగా మారిన అనాటి మ్యోర్ సెంట్రల్ కాలేజీ క్రికెట్టు జట్టుకు ఆయన కెప్టెన్‌గా వున్నాడు. క్రికెట్‌పట్ల అభిరుచి ఆయనకు ఈనాటికీ తగ్గలేదు నేను జైలులో చూస్తూవుండే వాడిని. దినపత్రికలలో తక్కిన వార్తలు చదివిన, చదవక పోయినా, క్రికెట్టుకు సంబంధించిన వార్తలన్ని అద్యంతం చదవనిదే ఆయనకు నిద్రపట్టేది కాదు.

### చదరంగంలో మేటి

టాండన్‌కు చదరంగంలో అభిరుచిమెండు. చదరంగంలోని పాచికలు మాత్రమే నాకు తెలుసు. కాని ఆ ఆటలో నైపుణ్యంలేదు. జైలులో టాండన్,రఫీ అహమ్మద్ కిద్వాయిగార్లు చదరంగంలో మునిగితేలుతూ వుండేవారు, వారిద్దరిలో ఎవరు చదరంగంలో గడసరులో నేను చెప్పలేను.

### ఒక లోపం

ఆయనలో ఒక గొప్పలోపం వుండేది. కాలం అనంతం అనే సిద్ధాంతం ప్రకారం ఆయన నడుచుకొనేవారు. ఆసెంబ్లీ అధ్యక్షుడుగా వున్నప్పుడు మాత్రం ఆలస్యంగా వచ్చేవారు కాదుగాని, సర్వసాధారణంగా నైనందిన జీవితంలో ఆయన ఏ పని నిర్ణీత సమయానికి చేసేవారు కాదు. ఒకవేళకు స్నానము జేయడం, టిఫిన్ చేయడం, భోజనం చేయడం ఎన్నడూ జరిగేదికాదు. దీని ప్రభావం ఆయన ఆరోగ్యం మీద కనబడింది.

### ఆహారం విషయంలో ప్రయోగాలు

ఆయనలాంటి పవిత్రమైన, తపోమయమైన జీవితాన్ని గడిపే వ్యక్తి ఆరోగ్యం సహజంగా ఎంతో బాగుండవలసింది. కాని, ఆహార విషయంలో తనమీద గావించుకొన్న ప్రయోగాలు ఆయన ఆరోగ్యం చెడిపోవడానికి కారణమైనాయి. చక్కెరను వదలి చూస్తే, అది హాస్యాస్పదంగా కూడా తన వేయడం ఒక స్థితిలో మంచిదేకావచ్చు బడుతుంది. చైత్రమాసంలో వేపపూవు ఒక ప్రత్యేకమైన వయస్సులో ఉప్పునుకూడ పూస్తుంది. దాన్ని నేతిలో వేయించుకొని పడలివేయడం మంచిదే కావచ్చు. కాని, అహర్నిశలు ప్రజాహిత కార్యాలలో బుద్ధిని వినియోగించి పనిచేసే వారి శరీరానికి పుష్టికరమైన ఆహారం అవసరమన్న సత్యాన్ని ఆయన గమనించలేదు. అనేక సంవత్సరాలుగా టాండన్ తీసుకొంటున్న ఆహారంలో సరైన పోషక ద్రవ్యాలులేవు. ఆహార విషయంలో ఆయన అవలంబించిన పద్ధతులు ఆయన కెంతో కీడును చేశాయి.

### ఫతేగఢ్ జైలులో వేపచిగుళ్ళ వేపుడు

నాకు ఫతేగఢ్ జైలు జీవితం జ్ఞప్తికి వస్తున్నది. ఆయన వింత ప్రయోగాలలో అది చక్కని నిదర్శనం. మరొక విధంగా ఉభయదేశాల సంబంధాలు అకస్మికంగా తిరిగి బెడిసిపోవచ్చు.

కాగా, దీన్నిబట్టి తేలుతున్నదేమిటంటే, ఫ్రాన్సు, పశ్చిమ జర్మనీల మధ్య తాత్కాలికంగా మైత్రి ఏర్పడినప్పటికీ వాటిమధ్య విభేదాలు ఏర్పడడానికి అవకాశాలుగల జటిలమైన సమస్యలు ఇంకా అలాగే వున్నవి.

"మహర్షి టాండన్ అభినందన" గ్రంథంలో డాక్టర్ సంపూర్ణానంద్ వ్రాసిన వ్యాసానికి అనువాదాన్ని ఇక్కడ ప్రచురిస్తున్నాము. అనువాదం చేసినవారు శ్రీ వెంకటేశ్వర యూనివర్శిటీ హిందీ డిపార్ట్‌మెంట్‌లో పరిశోధకులుగా పనిచేస్తున్న శ్రీ యనమదల పుల్లయ్యగారు.

—ఎడిటర్, "ఆంధ్రజ్యోతి"

కొందరు తింటూ వుంటారు. ఇది ఒక విధంగా రుచిగానే వుంటుంది. ఆ ఋతువులో అది ఆరోగ్యదాయకం కూడా. నాకు కూడా ఇదంటే ఎంతో యిష్టం. వేపపూవు ప్రోగు జేసి, వేయించి, జైలులో తినడం మాకు పరిపాటిగా వుండేది, టాండన్ వేపయిగుళ్ళను వేయించి తి టుంచేవారు, తినమని మా కందరికి పెట్టేవాడు. నేను మట్టుకు తిననని స్పష్టంగా చెప్పేవాడిని. మా సహచరులు కొందరు దానిని ఏవగించుకొనేవారు. టాండన్‌కు మట్టుకు ప్రతిదినం అదే ఫలహారం. మాది 'ఎ' క్లాసు. 'బి' క్లాసులోని మిత్రులు కొందరు మాతో భోజనానికి వచ్చేవారు.

(మిగతా 5 వ పేజీలో)

# వైజ్ఞానిక ప్రపంచం

## అంధత్వ నివారణలో రష్యన్ వైద్యుల అద్భుత విజయాలు

అంధత్వ నివారణకు సోవియట్ డాక్టర్లు కొత్త కొత్త చికిత్సా ప్రక్రియలను సృష్టిస్తున్నారు. చూపును కోల్పోయినవారికి సోవియట్ అనువత్రులలో తిరిగి చూపు తెప్పిస్తున్నారు. పోయినచూపు రావడమంటే కాని, విచిత్రమేమంటే, ఈనాడు ప్రయాగ విశ్వవిద్యాలయంగా మారిన అనాటి మ్యోర్ సెంట్రల్ కాలేజీ క్రికెట్టు జట్టుకు ఆయన కెప్టెన్‌గా వున్నాడు. క్రికెట్‌పట్ల అభిరుచి ఆయనకు ఈనాటికీ తగ్గలేదు నేను జైలులో చూస్తూవుండే వాడిని. దినపత్రికలలో తక్కిన వార్తలు చదివిన, చదవక పోయినా, క్రికెట్టుకు సంబంధించిన వార్తలన్ని అద్యంతం చదవనిదే ఆయనకు నిద్రపట్టేది కాదు.

### చదరంగంలో మేటి

టాండన్‌కు చదరంగంలో అభిరుచిమెండు. చదరంగంలోని పాచికలు మాత్రమే నాకు తెలుసు. కాని ఆ ఆటలో నైపుణ్యంలేదు. జైలులో టాండన్,రఫీ అహమ్మద్ కిద్వాయిగార్లు చదరంగంలో మునిగితేలుతూ వుండేవారు, వారిద్దరిలో ఎవరు చదరంగంలో గడసరులో నేను చెప్పలేను.

### ఒక లోపం

ఆయనలో ఒక గొప్పలోపం వుండేది. కాలం అనంతం అనే సిద్ధాంతం ప్రకారం ఆయన నడుచుకోనేవారు. ఆసెంబ్లీ అధ్యక్షుడుగా వున్నప్పుడు మాత్రం ఆలస్యంగా వచ్చేవారు కాదుగాని, సర్వసాధారణంగా నైనందిన జీవితంలో ఆయన ఏ పని నిర్ణీత సమయానికి చేసేవారు కాదు. ఒకవేళకు స్నానము జేయడం, టిఫిన్ చేయడం, భోజనం చేయడం ఎన్నడూ జరిగేదికాదు. దీని ప్రభావం ఆయన ఆరోగ్యం మీద కనబడింది.

### ఆహారం విషయంలో ప్రయోగాలు

ఆయనలాంటి పవిత్రమైన, తపోమయమైన జీవితాన్ని గడిపే వ్యక్తి ఆరోగ్యం సహజంగా ఎంతో బాగుండవలసింది. కాని, ఆహార విషయంలో తనమీద గావించుకొన్న ప్రయోగాలు ఆయన ఆరోగ్యం చెడిపోవడానికి కారణమైనాయి. చక్కెరను వదలి చూస్తే, అది హాస్యాస్పదంగా కూడా తన వేయడం ఒక స్థితిలో మంచిదేకావచ్చు బడుతుంది. చైత్రమాసంలో వేపపూవు ఒక ప్రత్యేకమైన వయస్సులో ఉప్పునుకూడ పూస్తుంది. దాన్ని నేతిలో వేయించుకొని పడలివేయడం మంచిదే కావచ్చు. కాని, అహర్నిశలు ప్రజాహిత కార్యాలలో బుద్ధిని వినియోగించి పనిచేసే వారి శరీరానికి పుష్టికరమైన ఆహారం అవసరమన్న సత్యాన్ని ఆయన గమనించలేదు. అనేక సంవత్సరాలుగా టాండన్ తీసుకొంటున్న ఆహారంలో సరైన పోషక ద్రవ్యాలులేవు. ఆహార విషయంలో ఆయన అవలంబించిన పద్ధతులు ఆయన కెంతో కీడును చేశాయి.

### ఫతేగఢ్ జైలులో వేపచిగుళ్ళ వేపుడు

నాకు ఫతేగఢ్ జైలు జీవితం జ్ఞప్తికి వస్తున్నది. ఆయన వింత ప్రయోగాలలో అది చక్కని నిదర్శనం. మరొక విధంగా కొందరు తినమని మా కందరికి పెట్టేవాడు. నేను మట్టుకు తిననని స్పష్టంగా చెప్పేవాడిని. మా సహచరులు కొందరు దానిని ఏవగించుకొనేవారు. టాండన్‌కు మట్టుకు ప్రతిదినం అదే ఫలహారం. మాది 'ఎ' క్లాసు. 'బి' క్లాసులోని మిత్రులు కొందరు మాతో భోజనానికి వచ్చేవారు.

(మిగతా 5 వ పేజీలో)

# వైజ్ఞానిక ప్రపంచం

## అంధత్వ నివారణలో రష్యన్ వైద్యుల అద్భుత విజయాలు

అంధత్వ నివారణకు సోవియట్ డాక్టర్లు కొత్త కొత్త చికిత్సా ప్రక్రియలను సృష్టిస్తున్నారు. చూపును కోల్పోయినవారికి సోవియట్ అనువత్రులలో తిరిగి చూపు తెప్పిస్తున్నారు. పోయినచూపు రావడమంటే పునర్జన్మ యెత్తడమే! దేశంలోని వైద్యవిద్యా సంస్థ లన్నింటిలో అంధత్వాన్ని పోగొట్టడానికి పెద్ద యెత్తున శస్త్ర చికిత్సలు చేస్తున్నారు. అతి కష్టమైన, అతి జటిలమైన శస్త్ర చికిత్సలను కొనసాగిస్తున్నారు.

నేత్ర వ్యాధులను గురించి పరిశోధనలను జరుపుతున్న ఒడెస్సా, వైద్య విద్యాసంస్థ ప్రపంచ విఖ్యాతిని ఆర్జించుకొన్నది నేత్ర విఖ్యాత వైద్యుడు వ్లాదిమీర్ ఫిలతోవే పని చేసింది ఇక్కడనే. కాదనిబంబ మనబడే కంటి ఎదుటి భాగమైన శుక్ల మండలాన్ని ఒక కంటినుండి తీసి, చెడిపోయిన కంటికి అతుకు వెయ్యడం ద్వారా నేత్ర వ్యాధులను కుదిర్చే విధానాన్ని కనిపెట్టినది ఈయనే.

దీనిని ఈ నాడు "ట్రాన్స్ ప్లాంటింగ్ ఆఫ్ ది కార్నియా" అని అంటున్నారు. ఈ శస్త్ర చికిత్సా ప్రక్రియవల్ల అనేకులకు తిరిగి చూపువస్తున్నది. ఇటీవలి సంవత్సరాలలో నడెజ్డా ఫ్రుచ్‌కోవ్ స్కయా ఈ శస్త్ర చికిత్సలను అధిక సంఖ్యలో ఫలప్రదంగా కొనసాగించారు. అగ్నిప్రమాదంవల్ల దెబ్బతిన్న కంటికి, కాదనిబంబం ముందుకు పొడుచుకు రావడంవల్ల, కనుగ్రుడ్డు, కంటిగుడ్డుకు అంటుకొనడంవల్ల తప్పిన చూపును తిరిగి తెప్పించడానికి ఈ శస్త్ర చికిత్సలు ఉపయుక్తమౌతున్నాయి

ఇటీవలి వరకు బాలలకు ఈ శస్త్ర చికిత్సలను కొనసాగించడం సాధ్యం కాదని భావించబడుతూ వచ్చింది. ఒడెస్సా వైద్య విద్యా సంస్థకు చెందిన నుసన్నా బరకాష్, ఈ అభిప్రాయం సరియైనది కాదని ధ్రువపరిచారు. ఆమె ఇటీవల బాలలకు 300 శస్త్ర చికిత్సలను తున్నారు. లోకంలో ఒక నవలోకం సృష్టి కొనసాగించారు. ఈ అంశంపై ప్రొఫెసర్ వ్లాదిమీర్ షెవలెవ్ కొన్ని పరిశోధనలను కొనసాగిస్తున్నారు. శుక్ల మండలపు పొర అరిపోతే, దానివల్ల చూపును కోల్పోయిన వారికి తిరిగి చూపును తెప్పించడం ఎట్లాగన్న అంశంపై ఆయన తమ దృష్టిని కేంద్రీకరించారు. క్రకోమా మొదలైన కంటి జబ్బులలో కంట తడి వుండదు. అందుచేత రోగికి చూపు తప్పిపోతుంది. ప్రొఫెసర్ షవలెవ్ నోటిలోని లాలా జలం ఎట్లా ఏర్పడుతుందో, కంటి నీరు అట్లా ఏర్పడుతుందని తెలుసుకున్నారు. భాష్పజలం కంటిలోకి ప్రవేశించి కనిగుడ్డును శుభ్రపరిచే ప్రక్రియ సక్రమంగా కొనసాగడానికి తగిన శస్త్ర చికిత్సను ఒక దానిని ఆయన కనిపెట్టారు. ఆ వైద్య విద్యాసంస్థ ఆటువంటి ఆపరేషన్లను నూటికిపైగా కొనసాగించింది. దీనివల్ల రోగులందరికీ చూపు వచ్చింది.

సోవియెట్ డాక్టర్లు కొనసాగిస్తున్న ఈ కంటి ఆపరేషన్లను ఇప్పుడు అమెరికా, రుమేనియా మొదలైన దేశాల డాక్టర్లు కూడా కొనసాగిస్తున్నారు. ఈ పద్ధతులకు వైద్య ప్రపంచంలో మంచి ప్రాచుర్యం వస్తున్నది.

నేత్రాంతః పటలం దెబ్బతిన్నందువల్ల చూపును కోల్పోయినవారికి తిరిగి చూపు తెప్పించడానికి సోవియట్ డాక్టర్లు కొన్ని శస్త్ర చికిత్సా విధానాలను సృష్టిస్తున్నారు. ఇటీవలి వరకు ఇటువంటి రోగాలను కుదర్చడం అసాధ్యమని భావించబడుతూ వచ్చింది. ఒడెస్సా డాక్టర్ల కృషి, ఆశ వదలు కున్నవారికి అనేకులకు చూపును ప్రసాదించ గోతున్నది. శస్త్ర చికిత్సలవల్ల ఈ రకిపు రోగులకు కూడా చూపు తెప్పించ

అంధత్వ కారణంగా ప్రపంచానికి, జీవితానికి కొరగాకుండా పోయిన వారు వందల కొలదిమంది తిరిగి చూపును పొందగలుగుతున్నారు. లోకంలో

# రాగరేఖలు

డాక్టర్ జి. వి. కృష్ణారావు

(గత ఆదివారం తరువాయి)

## 9

ఆ సమయం వచ్చింది. మాలతి ఊహించిన దానికంటె చిత్రకు పెద్ద విపత్తు కలిగింది. అయితే మాలతి వలసికాదు.

ధర్మకీర్తి కొంచెం తేరుకున్నాడు. తనదుస్తులు తానే వేసుకొని ఇంట్లో కాస్త అటూ ఇటూ తిరిగే స్థితి ఏర్పడింది. శాంతకి కొంత ఊరట కలిగింది. తిరిగి ఆమె ఎప్పటివలె పనిపాటలో నిమగ్నమవుతూ వచ్చింది. ఆనాడు సాయంకాలం వాగు వైపు వెళ్ళి వంటచేటు ఒకసారి చూతామనుకున్న బుద్ధిపుట్టి బయలుదేరింది. ఆ పల్లగాలి ప్రకృతి దృశ్యాలు చాల దూరం లాక్కు వెళ్ళాయి. మనస్సు చీకట్లు నడుతున్నవి. ఆమె ఇంటివైపు బయలుదేరి వస్తున్నది. రెల్లుదుబ్బుల దగ్గరకు వచ్చేటప్పటికి ఇద్దరు వ్యక్తులు ఒడ్డారుల కొగిలిలో తవిలి ఉన్న దృశ్యం కనిపించి విస్తుపోయింది. అంతలోనే ఆ విస్మయం కోపంగా మారింది. ఆమె చూపు ఆ కన చిత్రలో ఆ వ్యక్తులను గుర్తించగలిగింది. జేవురించిన కన్నులతో చూస్తూ నిలబడ్డది అప్పుడే ఎడమైపు చిత్ర కదలింది. ఒక్క క్షణం ఎవరూ మాటాడలేదు. మొదటిసారిగా ఆ దుర్భర నిశ్చలతను భగ్నం చేస్తూ "అత్తయ్యా!" అని చిత్ర పలకరించింది.

"పోర్మయ్! పాపిష్టురాలా! తిన్నగా ఇంటికి పద" నీతిమేమంగర్జించింది. గుణవర్ధనునివైపు గిరుక్కున మళ్ళి "ఈ క్షణంనుంచి నీ చిక్కడ ఉండనక్కరలేదు. పో. నీ యిష్టం వచ్చిన చోటికి వెళ్ళు" అన్నది. కొంచెంమెగ "బాబువద్దకు పద నీ సంగతి అతడే తేలుస్తాడు" అన్నది. "ఇంకా దేనికి, పో" అని మళ్ళీ కసిరింది. "పొమ్మంటే ఇంకా నిలుచున్నావా?"

గుణవర్ధనుడు కదలలేదు. శాంతి వ్యధ అరుగుతున్నట్టు చిత్రవైపు తిరిగాడు. ఆమెకు ఇష్టంలేని పని చెయ్యడం అతనికి గిట్టదు. ఈ విషమ పరిస్థితిలో ఆమె మనస్సేమిటో అతనికి తెలియదు.

"గుణవర్ధన్ వెళ్ళు" అని నిర్భరంగా చెప్పి చిత్ర కాంతవైపు తిరిగి నిలబడ్డాడు. అతడు ఆమె మాటలను తిరిపాపాహించి వెళ్ళిపోయాడు.

చిత్ర నిండుకుండలాగ నిలబడడం, గుణవర్ధనుడు తన మాట లెక్కచేయక చిత్రమాటకు తల ఒగ్గడం, ఈ రెండూ శాంతకు నిప్పుమీద తిప్పాయి. మున్ను కని విని ఎరుగని కోపం ఆనాడు చిత్రకు శాంతలో కనిపించింది. "అత్తయ్య" చిత్ర ఏదో చెప్పబోయింది. అంతలోనే ఆమె చెంప చెళ్ళున మోగింది.

"నోర్మయ్!" అంటూ చిత్ర చెయ్యి పట్టుకొని జరజర ఇంటివైపు శాంత లాగుకొని పోతున్నది.

"అబ్బబ్బ! నొప్పి అలా ఈడుస్తావు దేనికి? ఇంటికి వస్తున్నా వఁలు:" చిత్ర నడుచుపెదుకు లేకుండా అంటేసింది.

"ఇది నిజంగా చిత్రేశా" శాంత విస్తుపోయింది. సిగ్గుపడి ఆమె చేయి వదిలిపెట్టింది. తారల కాంతిలో చిత్ర పిచ్చిదాన, మొండివట్టు ఆమెకు కనిపించాయి. "దీని తెక్కడనుంచి వచ్చిందా ఈమొండి ధైర్యం" అని కోపంతో వణికిపోయింది. మళ్ళీ చెయ్యి పట్టుకొని లాక్కుపోయి చిత్రను గదిలోకి త్రోసి తాళంవేసి పైటగొగున చివ ముడిచి రొంట దోపింది.

మాలతి అంతా కనిపెడుతూనే ఉంది. చిత్రా గుణవర్ధనులు రెండుగదియల క్రిందనే రెల్లుదుబ్బులవద్దకు చేరారని ఆమెకు తెలుసు. శాంతమ్మ వెళ్ళి చాలా సేపయింది. ఇంకా రాదేమా అని తహతహపడుతున్నది. ఒకటి రెండుసార్లు ఎసిబాబువద్దకు వెళ్ళి అతని ఆరోగ్యం కోరుతున్నదానివలె "బాబుగారికి ఆకలి కాపడం లేదా? అమ్మగారూ, మీరూ, ఒకేసారి భోంచేస్తారా?" అని అడిగింది.

"అమ్మ వచ్చేదాకా భోజనం చేయను" ధర్మకీర్తి చెప్పాడు ఈసారి అతనికి చిత్రా గుణవర్ధను లెక్కడ ఉన్నారో తెలుసు. అమ్మ ఎక్కడికి పోయిందో ఎరుగు. కాని ఆ రెల్లుదుబ్బుల మీదుగా ఇంటికి తిరిగివస్తుందనుకుంటే చిత్ర ను ఆ శాంతమ్మ గదిలోకి త్రోసి తాళంవెట్టి పైటగొగున చివ ముడిచి రొంట దోపింది.

"ఇష్టం లేదనుకోను. అయినా ఆమె ఇష్టాఇష్టాలు ముందుగా తెలుసుకోవడం కష్టం, ఆ ప్రతిపాదన చేసినబాబు చేశాడు"

"ఆమె ఇష్టాఇష్టాలు ముందుగా తెలియవంటున్నావేమిటి?"

"ఏమీలేదు. ఇది నా కిష్టం, ఇది నా కిష్టం కాదు." అని ఆమె ఖచ్చితంగా ఎన్నడూ చెప్పదు ప్రతి దానికి చిన్నబాబుకో, శాంత లిద్దరికో వదలి వేస్తుంది. చివరకు మాత్రం ఆమె కోరినట్టే జరుగుతుంది. అత్తయ్య నిజంగా విచిత్ర వ్యక్తి!"

"బాబు అంటే ఆమెకు పంచప్రాణాలంటుంది" సమాధానం చెప్పక తాను దాట వేయాలని చూచాడు.

"అవును. ఎంతగా ప్రేమిస్తున్నదో నీకు సరిగా తెలియదు. ప్రపంచంలో మరొక మానవమాత్రుణ్ణి ఆమె ప్రేమించదు. ప్రేమించలేదు ఆ అఖండ ప్రేమ అంతా బాబుదే. అతడు చనిపోయి ఉంటే ఆమె బ్రతికి ఉండేదికాదు. అందువల్లనే నీవంటే ఆమెకు ఇష్టం బాబును బ్రతికించావని ఆమె నమ్మకం" చిత్ర నవ్వుతూ తన వంక చూచింది.

"నేనంటే ఆమెకు ఇష్టం ఉన్నదనుకోను. ఈనలు ప్రపంచంలో ఎవరంటేనూ ఇష్టం లేదేమో అలాంటి మనిషిని నేనెక్కడా చూడలేదు"

"అవును. ఆమె అంటే నాకు ఎక్కడ లేని భయం చిన్నప్పటినుంచి చూస్తున్నాను గదా! నేనంటే ఏవగింపూ, కోపం తప్ప మరొకటిలేదు. ఇప్పుడు నేనేమైనా ఆమె పట్టించు కోదనుకొంటాను. ఆమెకు కావలసింది ఒకటే. నేనామెకు కంటబడరాదు." పాదాలముందు ప్రవహిస్తున్న సీళ్ళ వంక ఆమె చూస్తూ అన్నది: నదిరేయి ఎన్నోసార్లు ఈ వాగువద్దకు వచ్చాను. అది పెద్ద నది అయితే ఎంత బాగుండేది? సీళ్ళలో దూకితే నా శరీరం సముద్రంచేరి ఉండేది అని మహాపాపం, విష్ణువు ఆత్మహత్య కూడదని చెబుతుండేవారు. మరునాడు మేల్కొని వణుకు కిలకిలారావాలు విన్నప్పుడు, రంగురంగుల లోకాన్ని చూపుతున్న సూర్యరశ్మిని చూచినప్పుడు ఆ పని చేయనందుకు సంతోషించేదాన్ని నీకిప్పుడైనా అలాంటి దుఃఖం కలిగిందా?"

"లేదు. చేతులారని నిందుపాలాలు తీసుకోవడం మహాపాపం. ఆ పని ఎప్పుడూ చేసి ఉండేవాణ్ణికాదు. నీ కష్టాలు విని మనస్సు కలత పడుతున్నది. నీకివి తప్పవా? ఎల్లప్పుడు నీ చిక్కడే ఉండాలా?"

"పొరపాటు. నేనెప్పుడూ ఇలాగే ఉంటాన్నాననుకోకు. సాధారణంగా నేను హాయిగానే ఉంటా. పాపం చేయని జీవి ఎప్పుడు సుఖంగానే ఉంటుంది విషపు లంటారు. వతికగడియ ఆనందించాలి ఈ పెలుగు, చీకటి, చేతనిండుగా పని ఉంటే ఎందుకు దిగులుపడాలి? అయినా నేనెప్పుడూ ఇక్కడే ఉండవలసి వస్తుందని కొంటాను. నాకు మరొక ఇల్లూ వాకిలీలేదు. అత్తయ్యకు నేను పెంపకం వచ్చాను. ఈమె అక్కయ్య మొదట నన్ను పెంచుకొన్నది. ఆమె నా చిన్నతనంలోనే చచ్చిపోయింది. దయతోనే ఆ అత్తయ్య నన్ను చూస్తున్నది. "అమ్మా నీవు ఆమె మేలు పరువరాదు" అని విషపుడు చెప్పేవారు.

తాను ఆమెవంక తేరి చూచాడు. వేదగిరి చెప్పిన కథ అతని మనస్సులో మెదలింది. "నీవు పెద్దదానవు కావు మనది ఒకటే జాతి," అని అందామని అనుకొన్నాడు. కాని, అనలేకపోయాడు.

చిత్ర ఆవేశంలో తన కథ చెప్పసాగింది. "అత్తయ్య మా అమ్మ ఎవరో చెప్పకపచ్చింది. ఆమె బ్రతికి ఉన్నదో, లేదో తెలియదు. ఒకసారి అడిగాను. మళ్ళీ తానెత్తే దంతవరకు ఆ ప్రస్తావన తివద్ద న్నదు. సమయం వచ్చినప్పుడు తానే చెబుతానన్నది. ఇ తవరకూ చెప్పలేదు.

రహస్యం తెలుసుకున్న సంతోషంతో తాను కంపించి పోయాడు. సత్యం చెపితే ఏమవుతుంది? ఆ రహస్యం ఆమెను తనకు సన్నిహితురాలిని చేస్తుందా, లేక ఎడబాపుతుందా?

"మళ్ళీ అసంగతి అడగలేదా?"

"ఆమె మాటను ఎవరు దిక్కరించలేరు" చిత్ర విస్మయపడి అన్నది.

"నేనైతే అడిగి ఉండేవాణ్ణి"

"మాటలు ఎన్నైనా చెప్పవచ్చు నీకైనా అడిగే దమ్ములుండవు. విష్ణువుల సరిగాను."

"ఏమన్నారు?" కుతూహలంతో తాను అడిగాడు

"వారూ ఆ మాటే అన్నారు. తెలుసుకో దగిన వయస్సు రాలేదన్నారు. సమయం వచ్చినప్పుడు చెబుతా మన్నారు సమయం మంటే అర్థమేమిటి?"

"నాకుమాత్రం ఏమితెలుసు? మీవాళ్ళ వనులు నాకుతోడవవు అయినా మీ అమ్మ ఎవరో వాళ్ళకు తెలియదేమో?"

"కాదు. కాదు వాళ్ళకు తెలుసు. పోపి

[మిగతా 6 వ పేజీలో]

## సీరియల్ నవల



ప్లానింగ్ కమిషన్‌కు చెందిన అభివృద్ధి పరిశీలన, సలహాసంఘం ప్రథమ సమావేశానికి మొన్న ఢిల్లీలో కేంద్ర మంత్రి శ్రీ గుల్జారీలాల్ నందా ప్రారంభోత్సవం చేసినప్పటి చిత్రం

## రాశిచక్రం

| | | | |
|---|---|---|---|
| | | శుక్ర | బుధ రవి |
| గురు | | | రాహు |
| శని కేతు | | | శుక్ర |

15-7-62 మొదలు 21-7-62 వరకు

**గ్రహస్థితి:** వృషభంలో శుక్రుడు; మిథునంలో బుధుడు, సూర్యుడు. 16 వ తేదీ పగలు 2-00 గం. వరకు మిథునంలో. తరువాత కర్కాటకంలో. సింహంలో శుక్రుడు; మకరంలో శని; కుంభంలో గురువు; ధనుర్మకర, కుంభ, మీనాలలో రాహువు కర్కాటకంలో. కేతువు మకరంలో.

* * *

ఒంగారుదర 19, 20 తేదీలలో కొద్దిగా పెరుగుతుంది.

* * *

వేడుకనగపప్పు నూనె ధరలు 18, 19, 20, 21 తేదీలలో ప్రోత్సాహకరంగా కనబడుతవి.

**మేషం:** (అశ్వని, భరణి, కృత్తిక 1 వ పా)

డబ్బుసంబంధంలో లోగడ ఉంటూవున్న చిక్కులు ఈ వారంనుంచి పూర్తిగా తొలగిపోతవి. వృత్తిమూలముగానాని ఇతరకారణముల వల్లగాని మీచేతికి రావలసియుండిన్నీ వాలారోజులనుంచీ. ఎంతగా ప్రయత్నించేస్తూఉన్నా చేతిలోకి రాకుండా ఉంటున్న డబ్బు ఇప్పుడు మీచేతిలోకి వస్తుంది. ఈ వారం రెండవ సగంలో వృత్తి వ్యాపారాలలో అకస్మాత్తుగా మార్పులు రాగల అవకాశాలు ఉన్నవి. స్థానాలు మారుతవి. పరిసరాలు మారుతవి. ఆరోగ్యం గురించి బాగా జాగ్రత్తగా ఉండండి. విద్యావిషయాలలో బాగా పోత్సాహకరంగా ఉంటుంది. ఆప్తులకు సహాయం చేస్తారు. యంత్రాలమీద, గృహోపకరణాలమీద విశేషంగా డబ్బు ఖర్చుచేస్తారు. 15, 16 తేదీలలో బంధువర్గంలోని వారితో విరోధాలు, కోజాగరి సౌకర్యాలకు ఇక్కట్లు. త్రిప్పట

**వృషభం:** (కృత్తిక 2, 3, 4 పా: రోహిణి, మృగ 1, 2 పా)

వ్యవహార రంగంలో ఈ వారం ఎక్కువ ప్రోత్సాహకరంగా కనబడుతుంది. వ్యవహారాలు పరిష్కారం కావడానికి ముఖ్యమయిన వ్యక్తులు మీవద్దకు వస్తారు. అందువల్ల ఈ సందర్భంలో మీకు చాలా శ్రమతగ్గుతుంది. ఇప్పు యంత్రశాలలు మొదలయినవాటిమీద డబ్బు బాగా ఖర్చుపెట్టతారు. స్పెక్యులేషన్ వ్యాపారంలోగాని, లాటరీలోగాని, ప్రవేశించడం యుక్తంకాదు. కుటుంబంలో పగలను గురించి, దగ్గర బంధువులను గురించి కలతలు రాగల అవకాశాలు కనిపడుతున్నవి. మీరు ఎంత ఓర్పువూనితే అంత మంచిది. పిల్లల శుభకార్యాలను గురించి. మీరు చేస్తూవున్న ఆలోచనల ఫలితానికి వచ్చే అవకాశాలు కనబడుతవి. పుణ్యకార్యాలు నిర్వహించడానికి ప్రయాణాలు సాగించడం జరుగుతుంది. సంఘంలో గౌరవ ప్రతిష్ఠలు పెరుగుతవి 18, 19 తేదీలలో దేవతాదర్శనం, దాన, ధర్మాలు. కొద్ది అనారోగ్యాలు. విందులు. వృత్తి వ్యాపారాలలో వృద్ధి.

**మిథునం:** (మృగ 3, 4 పా, ఆర్ద్ర, పునర్వసు 1, 2, 3 పా.)

ఈ వారం మీనహం స్వధానికి, పరీక్ష సమయం. మీరు ఓర్పు వహిస్తూ ఉన్నకొద్దీ మీ ఎదుటి వారికి మిమ్మలను రెచ్చగొట్టి బాధిద్దామనే కోరిక ఎక్కువ అవుతూ ఉంటుంది. ఈ వారం, మీరు మీ స్వంత మనుష్యుల సంతృప్తి కోసం, వారు మీ విషయంలో అసంతృప్తి పడకుండా ఉండడం కోసం, శక్తికి మించిన శ్రమ భరిస్తారు. తెలిసి ఉంటే బాగా, దుబారా ఖర్చులను పైన వేసుకొంటారు. ఇంత చేసినప్పటికీ, ఏదో ఒక చిన్న కారణం వెదికికొని ఇమ్మారాలు వచ్చి పడతవి. బంధువుల రాకపోకలు తాకిడి ఎక్కువ. పిల్లల నగలు, బట్టలు మొదలయిన వాటికి కూడా పెద్ద మొత్తాలలో డబ్బు ఖర్చు అవుతుంది. వ్యాపారాలలో ఈ వారం అనుకూల సూచనలు కనబడతవి. పెద్ద ప్రయత్నాలు, శ్రమ లేకుండా ఆదాయం పెరిగేటందుకుదారులు కనపడుతూ ఉంటవి. 17, 18 తేదీలలో త్రిప్పట; వత్తిత్వాన పైన పెట్టుకొంటారు. ఉద్యోగంలో అభివృద్ధి రాగలసూచన కనబడుతుంది. గణితం, వైద్యం—ఈ విద్యలలో కృషి చేసేవారికి. ఈవారం ప్రోత్సాహకరంగా ఉంటుంది వారం రెండవ సగంలో దండగ ఖర్చులు ఎక్కువ అవుతవి. శ్రీ సూర్య నమస్కారాలు అనుష్ఠించడం మంచిది. 15, 16 తేదీలలో, సంతానం కీర్తి గౌరవాలు; ధనాదాయం.

**తులా:** (చిత్త 3, 4 పా; స్వాతి, విశాఖ 1, 2, 3 పా.)

గత వారంలో మాదిరిగానే యీ వారం కూడా, దండగ ఖర్చులు తటస్థపడగల అవకాశం ఉన్నవి. గత వారపు అనుభవాలను మీరు, బాగా గుర్తుపెట్టుకొని, వీలయినంత వరకు హుషారుగా ఉండండి. ఏ విషయంలోను తొందరపాటు పనికిరాదు. వస్తువులు, నగలు వాహనాలు మొదలగునవి కొనవలసివస్తే, ఒకసారికి రెండు సార్లు ఆలోచించుకొని అప్పుడు సలహా సహాయం తీసుకొని జాగ్రత్తగా వ్యవహరించండి. కొందరు మిమ్మలను వివాదాలకు రెచ్చగొడతారు. అటువంటప్పుడు కూడా. మీరు తొందరపడవద్దు. ఉద్రేకాలకు పోవద్దు. ఎండగింపులు అయినా, పైన వేసుకొనడానికి, సిద్ధపడి వచ్చుగాని, కీర్తికి కళంకం తెచ్చుకొవద్దు. ఇతరుల వద్ద నుంచి రావలసిన డబ్బు ఈ వారం కూడా చేతికి రాదు. వృత్తి వ్యాపారాలలో పై ఆడంబరం ఎక్కువ. లాభం, సుఖం తక్కువ. 20, 21 తేదీలలో అనారోగ్యం. కీర్తికోసం నష్ట కష్టాలను పైన వేసుకొనండి. త్రిప్పట.

**వృశ్చికం:** (విశాఖ 4 పా: అనూరాధ, జ్యేష్ఠ)

డబ్బు చిక్కులు, ఈ వారం ఎక్కువగా కనిపడుతవి. పెద్ద మొత్తాలతో సరిపడ్డవలసిన వ్యాపారాలు ఎక్కువగా కనిపడుతవి. కాని, అందుకు అవసరమయిన డబ్బు సమకూరదు. మనసుకు బేజారు ఎక్కువ అవుతుంది. యీ ప్రయత్నాలను గురించి, ప్రయాణాలు కూడా చేస్తారు. వెళ్ళిచూడండి. మీకు సహాయం చెయవలసిన వారు, మీకు సహాయం చేయక, యుక్తిగా తప్పించుకొంటారు. వారం మధ్య కాలంలో అకస్మాత్తుగా, పుణ్య యాత్రా ప్రయాణాలు చెయ్యడం జరుగుతుంది. ఆత్మీయుల శుభకార్యాల ఆలోచనలలో మీరు బాగా సహాయం చేస్తారు. అయితే, ఎవరికైతే, మీకు సహాయం చేశారో వారు మీ మీద నిందలు, విమర్శలు వేస్తారు. వ్యాపారంలో కొత్త భాగస్తుల సంబంధం ఏర్పడుతుంది. 17, 18 తేదీలలో అనర్థాలతో కలసి తిరుగుడు; పేరుకు చిక్కులు; వివాదాలు.

**ధనుస్సు:** (మూల, పూర్వాషాఢ, ఉత్తరాషాఢ 1 పా.)

ఈ వారం మీకు ఎంతో సహనంతో కాని, మీరు మనస్సును ముందుకు పోనీయవద్దు. పగ్గాలు లాగిపట్టాలి. ఇతరులవద్దనుంచి రావలసిన్నన్న మీ డబ్బు వీలువగల వస్తువాహనాలు మొదలయినవని మీరు అనుకొనివున్నట్టుగా ఈ వారం చేతికి రాకపోవచ్చు. అందువల్ల మీరు చికాకుపడవద్దు. రానున్న వారం తప్పకుండా మీచేతికి అందుతవి. పిల్లల విషయంలో మీరు ఎక్కువ శ్రద్ధ, ఆదరం కనబరచాలి. వారిపై మీకు ఉన్న ప్రేమను ఆదరణ రూపంలో చూపించాలి, దూరమందున్న బంధువుల వద్దనుంచి, ఆశాంతకరమైన వార్తలు వింటారు. 14, 19, 20 తేదీలలో పుణ్య ప్రసంగాలు, అతిథి. అభ్యాగతులరాకడి; వ్యవహారానుకూలత.

**మకరం:** (ఉత్తరాషాఢ 2 3, 4, పా., శ్రవణం, ధనిష్ఠ 1, 2, పా)

వృత్తి, వ్యాపారాలలో ఈవారం కొన్ని చిక్కులు తలమీద తగల అవకాశాలు కనబడుతున్నవి. వ్యవహార రంగంలో అనుకూలత తక్కువ. మీరు మీ పక్షాన్ని సమర్థించుకోడానికి ఎంత ప్రయత్నించినా మీ ఎదుటివారు అంతకన్నా ఎక్కువగా మీకు చిక్కులు ఎక్కువ చేయడానికి బాగా ప్రయత్నంచేస్తారు. ఈ సందర్భంలో మీరు పట్టుదలకు పెనగులాడడంకన్నా, ఆప్తుల ద్వారా రాజీగా వ్యవహారాలు తేల్చుకొనడానికి ప్రయత్నించడం మంచిది. దేవుని దయవల్ల డబ్బును గురించిన చిక్కులు అంతగా ఉండవు. విందుదనం చెడకుండా ఐంది దొర్లించుకొనిపోగలుగుతారు. వారాల్లు మొదలయిన పరివారం, హంగులు పెరుగుతవి. స్థిరాస్తిమీద విశేషంగా డబ్బు ఖర్చు పెడతారు. 16, 17, 18 తేదీలలో సత్యహవాసం, విందులు; పుణ్య ప్రసంగాలు.

**కుంభం:** (ధనిష్ఠ 3, 4 పా; శతభిషం) పూర్వాభాద్ర, 1, 2, 3 పా.)

కుటుంబంలో ఆనారోగ్యాలు మొదలయిన ఉపద్రవాలు, డబ్బు ఖర్చులు ఎక్కువ అవుతవి. మీరు ఎంత సహనం వూపుతున్నా ఆ సహనానికి భంగం తెచ్చే చిక్కులు; సమస్యలు ఎక్కువ అవుతూ వున్నట్టే కనబడుతూ ఉంటుంది. అయితే, ఈ ఉపద్రవాలు గత నాలుగైదు వారాలలో ఉన్నంత తీవ్రంగా ఉండవు తీవ్రత కొంతవరకు తగ్గుముఖంపట్టే సూచనలు కనబడుతవి. వారం మొదటి సగంలో, మీరుచేసే దూరపు ప్రయాణాలు విజయవంతంగా పూర్తి అవుతవి. భూములు, యంత్రాలు మొదలయిన వాటిమీద పెద్ద డబ్బు వినియోగించవలసి ఉంటుంది. పిల్లల శుభకార్యాల విషయంలో, కొందరు ఆప్తులు సహాయంచేసి తృప్తికరమయిన దారికి తీసుకొనివస్తారు. వ్యాపార, ఉద్యోగాలలో వారంతరంలో వృద్ధికి అవకాశాలు కనబడుతవి. 18, 19 20 తేదీలలో విజయ వార్తలు, ధనం విషయంలో అనుకూలత; పరోపకారకార్యాలు.

**మీనం:** (పూర్వాభాద్ర 4 పా. ఉత్తరాభాద్ర, రేవతి.)

ఈ వారం గతవారంకన్నా అనుకూలంగా ఉంటుంది అని కనబడుతున్నది. స్థిరాస్తి విషయంలో, డబ్బు విషయంలో ఉంటున్న పెద్ద చిక్కులు క్రమంగా సడలిపోతవి వృత్తి, వ్యాపారాలను లోగడకన్నా ఎక్కువ వృద్ధికరంగా నడపడం జరుగుతుంది కొందరు సన్నకారు వ్యక్తుల మధ్య మధ్య చిక్కులు రేపడానికి ఆలోచిస్తూ వుంటారు. అయినా, మీవల్ల దైవానుకూలత బాగుండడంవల్ల వారి ప్రయత్నాలు మిమ్మలను బాధించవు పుణ్య కార్యాల బాధ్యతలు నెత్తిన వేసుకొనడం జరుగుతుంది. ఈ సందర్భంలో ప్రయాణాలుకూడా చెయ్యడం జరుగుతుంది. కుటుంబంలోనివారికి మీరారోగ్యాలను గురించి బాగా జాగ్రత్తగా ఉండండి. కోర్టు వ్యవహారాలను గురించి ఆందోళన పడవలసిన అవసరంలేదు. ఈ సంబంధంలో అదనంగా కొంత డబ్బు ఖర్చు అయినా పర్యవసానం మనస్సు తగ్గిస్తుంది. 19, 20, 21 తేదీలలో పెద్ద సాంఘిక కార్యాలలో బాధ్యత వహించడం, పరోపకారం; విజయం.

పాతూరి సుబ్బరాయశాస్త్రి,
147-11 డి, బాలాజీ నగర్, మద్రాసు—14.

## పెత్తందారు

"కొత్త కాలం"

# బాలజ్యోతి

## రాధారాణి

(గత ఆదివారం తరువాయి)

తన ఎదుట కూర్చున్న వ్యక్తి మాట్లాడుతున్న మాటలను వింటున్నప్పుడు రాధారాణికి ఆశ్చర్యం, సంతోషం ముప్పిరిగొన్నవి. ఆయన చెబుతూ వగం లోనే మౌనం వహించాడు.

"ఆ బాలిక సంగతి తర్వాత ఏమి జరిగిందో చెప్పండి."

"మనస్సులో ఎప్పటికైనా రాధను చూడగలనా అని ఆశ మెదలుతూ వుండేది."

"అయితే మరి?"

"ఒకనాడు నేను కామాఖ్యాబాబు పెద్ద కుమారుణ్ణి ఇక్కడ రాధారాణి ఎవరు అని అడిగాను. వారికి ఈ విషయంచెప్పడం ఇష్టలేదు. మేము ఎరిగిన వారి అమ్మాయి అని మాత్రం చెప్పారు. అంతకన్న ఎక్కువగా ఏమీ చెప్పలేదు.

"తరువాత ఏమి జరిగింది?"

"రాధారాణి ఎందుకు వెదుకుతున్నది అని అడిగాను. నాకు ఎక్కువగా తెలియదు అని చెప్పారు. బహుశా మా చెల్లెకు తెలియ వచ్చును. అని వారు లోపలికి వెళ్ళారు. తన చెల్లెల్ని వెంటబెట్టుకుని మళ్ళీ వచ్చారు. ఆమెతో మాట్లాడిన తరువాత ఆమెయే ఈ వృత్తరం ఇచ్చి నన్ను ఇక్కడికి పంపింది. ఇక్కడికి రావడం వల్ల ఏమైనా తప్పు జరిగిందా?"

రాధారాణి ఇలా అన్నది — "అఁ. నేను అలా అనడం లేదు. మీకేమైనా శ్రమ కలిగిందేమోనని నే ను అనుకుంటున్నాను. ఇక్కడ మీరు అనుకున్న రాధారాణి లేదు. ఆమె ఎవరో నాకు తెలియదు. ఆమె ఎవరు? ఆమెను గురించి మీకు తెలిసినది ఇంకేమైనా ఉంటే చెప్పండి. నాకేమైనా తెలిస్తే నేను చెప్పగలను.

దూపాయిల నోటును గురించి, వీరెను గురించి చెప్పడం వదలిపెట్టి రుక్మిణీ కుమారుడు తనకు తెలిసిందంతా చెప్పి వేశాడు.

"మీరు చెప్పవలసినదంతా చెప్పలేదు. మీరు దయాళువుగా కనబడుతున్నారు. ఆమె అంత కష్టదశలో ఉండినప్పుడు ఆ మెకు ఏదైనా సహాయపడి ఉండ వలసింది.

అనాడు నేను పడవలో రథయాత్ర చూడాలని మహేశపురము వచ్చాను. తోడుగా వానకురిసింది. అప్పుడే నేను ఆ మెను చూశాను. నాదగ్గర కొద్దిగా డబ్బు ఉండినది ఉన్నంత వరకు ఇచ్చివేశాను. ఎవరికీ నేను సహాయం చేసినట్లు తెలవడం నాకు ఇష్టం లేదు. అందుకని రుక్మిణీకుమార్‌రావు అని పేరు చెప్పుకున్నాను. మరునటి రోజు ఉదయం వద్దామని నేను అనుకున్నాను, కాని తండ్రిగారు జబ్బుగా నున్నట్లు కబురు రావడంవల్ల, ఆకస్మికమే బయలుదేరి వెళ్ళవలసి వచ్చింది. మళ్ళీ నేను రాలేకపోయాను."

తరువాత ఏమి జరిగింది?

నేను మరునటిరోజు కాశీ వెళ్ళిపోయాను. ఒక సంవత్సరం తరువాత తిరిగి వచ్చాను ఆ ఊళ్ళో రాధారాణి లేదు. రాధారాణి కుటీరము లేదు."

"నేను ఒకమాట అడగనా? ఆ వర్షం కురిసిన రోజున మీరు కుటీరం ముందు ఎంత సేపు నిలబడినారు?

"ఎంతోసేపు లేదు. రాధారాణి దీపం వెలిగించటానికి లోపలికి వెళ్ళింది. నేను కూడా వెళ్ళినే వెళ్ళిపోయాను. ఆమెకు ఒక దీపెను తెచ్చిపెడదామని వెళ్ళాను.

"అయితే ఏమి తెచ్చిపెట్టారు?"

"ఏమి ఇస్తాను? ఒక నోటు మాత్రం కుటీరం ముందు వదలి వెళ్ళాను."

"ఆ నోటును మీరు పోగొట్టుకున్నారా?"

"లేదు. ఆ నోటుమీద నా పేరు, రాధారాణి పేరు పెన్సిలులో వ్రాశాను."

రాధారాణి తన ఆవేదనను ఆపుకోలేకపోయింది. ఆవేదన పడుతున్నట్లు బయటకు కన్పించడంకూడా ఆమెకు ఇష్టం లేదు. తరతరా నడచి లోపలికి వెళ్ళింది. లోపలికి వెళ్ళి బావురుమని ఏడ్చింది.

* * *

రాధారాణి మళ్ళీ తొందరగానే బయటకు వచ్చింది. ఎంతో ప్రయత్నంమీద ఆమె కన్నీరు తుడుచుకున్నది. మనస్సును కుదుటపరచుకున్నది. ఈయన ఆ రుక్మిణీకుమార్‌రావే. తాను ఆ రాధారాణియే, ఈ పేరు ఆయన అసలుపేరు కాదు అని అన్నారు. అయితే ఆయన అసలుపేరు ఏమిటో? ఇది నాకు తెలవ గలదా? వారు తన అసలుపేరు చెప్పగలరో లేరో తెలియదు. ఆయన కులమేమిటో? ఈయనే రుక్మిణీకుమార్‌రావు అని నమ్మకంగా తెలిసింది. రాధ సంతోషంతో ఉప్పొంగి పోతున్నది. ఆమె ఎంతో కాలం తపస్సుచేసి తన ఇష్టదేవతను పొందగలిగింది.

ఈమె అదే రాధారాణియా? దీనికి రుజువు ఏమిటి? చెప్పుకోడానికి చెప్పుకోవచ్చు. దీనికికూడా గట్టి రుజువు కావలెనా?

రాధారాణి తన చేతిలోకి వచ్చింది.

ఆ నాడు రుక్మిణీకుమారుడు ఇచ్చిన నోటును బయటికి తీసింది. నోటును ఎంతో ప్రాణప్రదంగా దాచిపెట్టి వుంచింది. ఆ నోటును తన పమిటకొంగున కట్టుకొని బయటకు వచ్చింది. ఆమె రావడం చూచి రుక్మిణీకుమారుడు అన్నాడు - 'మీరు నన్ను సాగనంపకుండానే లోపలికి వెళ్ళిపోయారు. అందుకనే తొందరపడి ఉన్నాను. నేను అడిగిన దానికి మీరు స్పష్టంగా జవాబు...'

"బాబు మీరు రాధారాణికోసం వచ్చారు. నాకు ఈ సంగతి తెలుసును. ఈ భవనంలో అటువంటి రాధారాణి ఒకామె వున్నది. రాధారాణి ఇష్టదేవతకు వున్న అసలుపేరు మీరు చెప్పగలరా. "దేవతా! అని ఎవరు అన్నారు?"

రాధారాణికి తాను అన్న తప్పు తెలిసింది. అనుకోకుండానే ఆమె నోటి నుంచి తుతప్పు జారింది. మళ్ళీ కొంచెం తెప్పరిల్లుకొని ఇలా అన్నది—"పేరును అడగవలసివస్తే ఇలానే అడగాలి."

"మంచిది. నా పేరు దేవేంద్రనారాయణ."

రచన

**బంకిం బాబు**

"నేను రాజా దేవేంద్రనారాయణ పేరు విన్నాను."

"నాకున్న కుమార అనేపేరు గౌరవసూచకమైనది."

"మంచిది."

"మీరు మా జాతికి చెందినవారే. మీరు ఇవ్వాళ మా ఇంటనే భోజనం చేయాలి."

"భోజనం సంగతి తరువాత. ఏరాధారాణిని గురించి మీరు చెప్పుతున్నది?"

"భోజనం అయిన తరువాత చెప్తాను."

మనస్సు ఏమీ బాగులేదు. అన్నం సయించదు.

"రాధారాణి కోసం మనస్సుకు ఇంతబాధ ఎందుకు?"

"ఎందుకో చెప్పలేను. ఎనిమిది సంవత్సరాలనుండి నా మనస్సు ఇలానే బాధాకరంగా ఉన్నది."

"ఒకసారిగా రాధారాణిని గురించి పరితపించడానికి సంకోచంగా ఉన్నది. రాధారాణి మీ ఎదుటనే ఉంటే మీరు ఏమి మాట్లాడతారు?"

"మాట్లాడే దేమిటి? ఒక్క సారి తనివి తీరా చూస్తాను."

"ఈ చూడడానికేనా మీరు ఎనిమిది సంవత్సరాల నుండి బాధపడుతున్నది?"

"ఎవరి మనస్సు తీరు వారిది."

"సరే భోజనం అయిన తరువాత నేను ఈ అద్దంలో రాధారాణిని మీకు చూపిస్తాను. మీరు సంతృప్తి పడగలరా?"

"అద్దంలోనా?"

"బాబు. ఆమె ఒక ఇంటి కోడలు."

నా మాట వేరు నేను అన్ని ఏనుగులు చూసుకోవాలి. ఈ కరణాలయం బాధ్యత అంతా నా మీద ఉన్నది. ఎవరు వచ్చినా, వారితో మాట్లాడాలి. ఆమె సంగతి అట్లా కాదు. నేను ఎవరికి ఆదేశ రాలను కాను. ఆమె ఆదేశురాలు.

"ఆమె ఎవ్వరికి ఆదేశురాలు?"

"తన భర్తకు"

"భర్త!"

"బాబు. ఆశ్చర్యమెందుకు?"

వివాహం అయింది గదా! హిందువులలో ఫంబొమ్మిది సంవత్సరాలకుడు వచ్చిన తరువాత ఆడపిల్లలు వివాహితులు కారా?"

దేవేంద్ర నారాయణరావు తల పట్టుకుని కూర్చున్నాడు. ఆయన హృదయానికి గట్టి దెబ్బ తగిలింది, ఈ విషయాన్ని రాధారాణి గ్రహించింది.

* * *

కొంచెం సేపు ఇద్దరు మౌనంగా కూర్చున్నారు. ఎవరు మాట్లాడ లేదు.

రాధారాణి అడిగింది-"మీకు రాధారాణిని పెండ్లి చేసుకోవాలని ఉన్నదా?"

"మానవుడు కోరుకున్నదల్లా అయి తీరుతుందా?"

"మీకు ఈ కోరిక ఉన్నట్లు రాధారాణికి తెలుసునా?"

"చాలా సంవత్సరాలు అయి పోయింది. నా భార్య చనిపోయింది."

రాధారాణి ఒక్కసారి దేవుణ్ణి తలచుకుంది. ఆ దేవుడు తన హృదయానికి కొంత బల మివ్వాలని కోరుకున్నది. ఆమె ధైర్యాన్ని కోల్పోయింది.

"రాధారాణి మరొకరి భార్య అన్న సంగతి మీకు తెలుసునా? ఇప్పుడుకూడా ఆమెను మీరు చూడాలని కోరతారా?"

"అఁ చూడకుండా ఉండలేను."

"ఇది మీకు శ్రేయస్కరమా?"

"రాధారాణి నన్ను వెదకడం ఎందుకో ఒకసారి తెలుసుకుంటాను."

"మీరు ఇంతకు పూర్వం రాధారాణికి ఏమో ఇచ్చినారు. దానిని తిరిగి ఇచ్చివేద్దాం అని ఆమె కోరిక. మీరు దాన్ని తీసుకుంటారా?"

దేవేంద్రుడు నవ్వాడు— "సరే అదైనా సరే"

"ఇదివరకు మీరు ఏమి ఇచ్చారు?"

"ఒక నోటు ఇచ్చాను."

"ఇది ఆమెవద్ద ఉన్నది."

రాధారాణి నోటు ఆయన చేతుల్లో పెట్టింది. దేవేంద్రనారాయణ ఆ నోటును తిరిగి తోర్లవేసి చూశాడు, ఇదే తన నోటని గుర్తించాడు.

"ఇదే. బాబు. దీనిని నేనే ఇచ్చాను. రాధారాణి భర్త ఈ నోటును ఎప్పుడు చూడలేదా?"

"చూడలేదు."

"....."

సమాజాభివృద్ధి కార్యక్రమం కింద మధ్యప్రదేశ్‌లోని బాల్వాడీలో నిర్మించిన బాల వికాస కేంద్రంలో ఆడుకొంటున్న బాలలు

"రాధారాణికి ఇంకా పెళ్ళికాలేదు. మీతో అబద్ధం చెప్పాను."

దేవేంద్రుని వాడిపోయిన ముఖం వికసించింది. ఇలా అన్నారు— "అయితే అంతా వసూలు అయింది అన్నమాట."

"ఇంకా ఏమైనా ఉన్నదా?"

"రెండు రూపాయలూ, ఒక చీరె."

"ఇవ్వడే ఇస్తే మీరు వెళ్ళిపోతారు. రావలసింది వసూలు అయితే అప్పు పెట్టిన వారు అగరు, భోజనం చేసిన తరువాత మీకు వాటిని కూడ ఇస్తాను."

రాధారాణి సిగ్గుతో చిరునవ్వు నవ్వుకుంటూ తలవంచుకుని వెళ్ళిపోయింది.

* * *

రాధారాణి ఆజ్ఞానింతగా దివాన్‌జీ రాజా దేవేంద్ర నారాయణను గౌరవసహితంగా తీసుకుని వెళ్ళినారు. అతిథిగా ఆయన్ని గౌరవించారు. రాధారాణి స్వయంగా అక్కడ నిలబడి భోజనం వడ్డించింది.

భోజనం అయిన తరువాత రాధారాణి ఇలా అన్నది—"మీరు ఇచ్చిన నగదు రూపాయలు ఖర్చయి పోయినవి. చీరె చినిగిపోయింది. వీటికి బదులుగా మీ కోసం ఒక వస్తువును ఉంచడం జరిగింది. దానిని మీరు గ్రహించండి."

రాధారాణి అ మూ ల్య మై న వజ్రాల హారాన్ని దే వే ం ద్ర నా రా య ణ మెడలో వేసింది.

"ఈవిధంగా అప్పు తీరిపోతే మీ మెడలో ఉన్న దానిని తీసుకుంటాను."

"రాధారాణి నవ్వి తన మెడలో ఉన్న హారాన్ని వారి మెడలో వేసింది."

దేవేంద్రుడు అన్నారు—"ఇప్పుడు నేను మీకు ఋణపడిపోయాను. మీ మాటలకు ఇవ్వవలసిన డబ్బు...దానికి బదులుగా ఈ మాల!"

రాధ నవ్వింది.

దేవేంద్రనారాయణ ఆ మాలను తన మెడనుంచి తీసి రాధారాణికి వేశాడు.

ఇంతలోనే శంఖం మ్రోగింది.

"ఎవరీ శంఖాన్ని ఊదింది?" అని రాధ అడిగింది.

"నేనే అని" ఒక దాసి పలికింది.

"ఎందుకు ఊదావు?"

"ఏమైనా ఇహుమతి ఇస్తారని!"

దాసి బహుమతిని తీసుకుని వెళ్ళిపోయింది.

రాధారాణి, దేవేంద్రనారాయణ ఇద్దరు మాత్రమే కూర్చుని ఉన్నారు. ఆమె ఆయనకు మొత్తం జరిగిన కథ అంతా వినిపించింది.

దేవేంద్రుని కోరిక నెరవేరింది.

ఆయన ఇలా అడిగాడు: "మీకు ఎవరూ లేరా?"

"లేదు"

"మరి ఈ ఇంటిలో ఇంతమంది ఎందుకు ఉన్నారు?"

"కష్టాలలో ఎవరు ఆదుకోలేదు. మంచి రోజులలో అందరు వచ్చారు. నేను ఒంటరి దాన్ని కనుక అందరికీ ఆశ్రయ మిచ్చాను."

"వీరిలో ఎవరు పురోహితులు లేరా?"

రాధ సిగ్గు పడింది. లేచి వెళ్ళిపోయింది.

పెళ్ళి ముహూర్తం నిశ్చయం అయింది. ఇంతలోనే కామాఖ్యాబాబు కుటుంబం వచ్చింది. వసంతకుమారి కూడ వచ్చింది.

"కబుర్లు ఏమైనా ఉన్నాయా?"

"అఁ. కబుర్లకు తక్కువేమిటి? నీవు ఎవ్వరినిబడితే వారిని ఉత్తరాలు ఇచ్చి ఇలా పంపించరుమేనా?"

వసంత నవ్వింది. "ఎటువంటి వారిని బడితే అటువంటి....."

"బాగు"

"నీవు రేపు కూడా ఇదే మాట అంటావా?"

రాధ సిగ్గుతో తల వంచింది. ఇవ్వాళ రాత్రి దేవేంద్రనారాయణతో ఆమె వివాహం జరిగిపోతుంది.

"ఆగు. ఆగు. ఇందుకు నీకు తగిన శిక్ష విధించాలి." అంటూ రాధ వసంత మెడలో పత్రాలహారం వేసింది. ఇద్దరు కౌగలించుకున్నారు.

సమాప్తం

(పిల్లలకోసం ఈ నవలను శ్రీ గుంటుపల్లి రాజగోపాలంగారు కుదించి, సులభశైలిలో తెలిగించారు)

[శేష పేజీ తరువాయి]

టాండన్ వారికికూడా తన పలహారం పెట్టేవాడు. తరువాత తింటామని పట్టుకువెళ్ళి, వారు దాన్ని పారవేసేవాళ్లు. టాండన్‌వాళ్ళను బ్రహ్మాండంగా బాగుచేశారు. నేనొకసారి ఆయనతో నవ్వుతూ అన్నాను: "వాళ్ళకు మీద స్వర్గప్రాప్తికాకుండా చేస్తున్నారు. వాళ్లు మీ ముందు కాదనలేక తింటామని అబద్ధమాడి, దాటుకు పోయి పారవేసి పోతున్నారు." కాని, ఆయన ఈ మాట నమ్మలేదు.

### జైలులో జ్వరం

ఒకసారి అయిన జ్వరపడ్డాడు. కాన్పూర్ వాసి శ్రీ రమ్‌వీరి దయాళ్‌జీ అనే వైద్యుడుకూడా మాతో జైలులో వుంటూ వుండేవాడు. ఆయన యిలా అన్నాడు: "అయ్యా. వేప యిగురు వేపుకు తినిగోరితే నేతితో వేపుకు తినండి, ఈ నూతనసరకుకే చేశారు. లేకపోతే, జ్వరంవస్తుంది. ప్రస్తుతం మీ జ్వరానికికూడా ఇదే కారణం." వరకసంహితలో ఇది కలదో, లేదో నాకు తెలియదు. కాని, ఆయన చెప్పినమాట టాండన్‌గారి మీద బాగుగా పని చేసింది. టాండన్ నేతిని వాడే వారు కాదు. అందువల్ల వేపయిగుళ్ళు వేపుడును కూడా మానివేశారు. జ్వరం రెండు మూడు రోజులో తగ్గిపోయింది.

ఈ కథవల్ల ఆయన జీవితంలో మరొక విషయం తెలుసుకోగలము. ఆయన అతి నేర్పుగలరాజకీయవేత్త, విద్వాంసుడు, కర్మయోగి. కొన్నిశాస్త్రాన్ని విషయంలో మాత్రం పనిపాడవలె ఎంతో అమాయకంగా వుండేవాడు. ఏదైనా వ్రతాల కారణం లేదే, ఎవ్వరి మీద అయనకు అవనమ్మకం వుండేదికాదు. కాని, ఎవరి ప్రవర్తనైనా అనుమానాస్పదమైనదిగా తోస్తే మాత్రం వాళ్ళకు కాళ్ళతంగా దూరమై పోయేవారు.

### భారతీయ సంస్కృతిపట్ల శ్రద్ధాభక్తులు

భారతీయ సంస్కృతిపట్ల ఆయన శ్రద్ధాభక్తులు అతిశయమైనవి. ధార్మిక, సాంఘిక విషయాలలో ఆయనది నిష్కపటపాత్రైనది, సహజ భావం. అయినా, ఆయనకు హిందూమతంలోని ఆచార వ్యవహారాలపట్ల నమ్మకం ఇంతంతకాదు. నేనంటే టాండన్‌కు ఎంతో ప్రేమ, ఎంతో అభిమానం ఆ మహానుభావుని తో కలసి పని చేసే అవకాశం లభించడం నా అదృష్టవిశేషం. కాంగ్రెస్ సంస్థలో మేము సహచరులము. ఇంగ్లీషులో చెప్పాలంటే మేము "కామ్రేడ్స్." కాని, ఆయన మా కన్ని విధాల "పెద్దన్న". ఇన్ని ఎంచి గుణాలకు తోడుగా ఆయన పిల్లవాడి మాదుతో [illegible] సతో మాట్లాడుతున్నామన్న పంకోచం మాకు రానేరాదు. తన ఆరోగ్యం విషయమై తన మిత్రకోటికి ఆయన నిరంతరాందోళన కలిగిస్తూనే వుంటాడు.

# గ్రంథావలోకనం

## విశ్వకవి రవీంద్రుడు

రవీంద్ర శతవార్షిక జయంత్యుత్సవాలు 1961 లో దేశమంతట జరిగాయి. ఆంధ్రప్రదేశ్‌లో ఏర్పడిన సంఘ మెన్నో ప్రశంసాపాత్రాలైన కార్యకలాపాలు సాగించింది. అందు గ్రంథ ప్రచురణ మొకటి. 'టాగోర్' ఆంగ్ల వ్యాస సంపుటి, రవీంద్ర భారతి జాతీయ నాటకశాల ప్రారంభిస్తూ డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ చేసిన ప్రసంగంతో ఆరంభించబడింది. సర్వతోముఖ ప్రతిభాశాలియైన రవీంద్రుని వ్యక్తిత్వంలోను, రచనలలోను గల విశిష్టతను వ్యక్తీకరిస్తూ పలువురు ప్రసిద్ధ ఆంగ్ల సాహితీవేత్తలు రచించిన వ్యాసాలీ సంపుటాన్ని అలంకరించాయి. 'విశ్వమానవునిగా రవీంద్రుడు' అని హుమాయూన్ కబీరు, 'ఆధునిక కవిగా రవీంద్రుడ'ని వి. కె. గోకలే, 'టాగూర్ కథానికలు' అని కె. ఆర్. శ్రీనివాస అయ్యంగార్ ప్రధాన రచనలతో పాటు వివిధ దృక్పథాల నుంచి టాగోర్ పైని సమర్థుల సవిమర్శక వ్యాసాలెన్నో ఉన్నాయి. టాగోర్ రచనా వైవిధ్యాన్ని, కృషి వైభవాన్ని అవగాహన చేసికొనుట కీ గ్రంథం చాల ఉపకారకము. సందర్భోచితంగా, ఎంతో అందంగా ముద్రించబడింది.

(టాగోర్: వెల రు 5/- ప్రచురణ. ఆంధ్రప్రదేశ్ రవీంద్ర శతవార్షిక జయంత్యుత్సవ సంఘం-హైదరాబాద్.)

* * *

తెలుగులో పిల్లల కుపయుక్తంగా టాగోర్ జీవితాన్ని తెలిపే ఉత్తమ గ్రంథానికి రెండు వేల రెండు వందల ముప్పైరెండు రూపాయి లీయవలెనని శత జయంత్యుత్సవ సంఘం నిర్ణయించింది. ఆ బహుమతి సందుకొన్న గ్రంథ మిది. కోడూరి లీలావతి, కోడూరి శ్రీరామమూర్తి రచించారు. సంఘవారు ప్రచురించారు. ఈ గ్రంథంలో రవీంద్రుని జీవితం సంగ్రహంగా చెప్పబడింది. పిన్న వయస్కుల కభిరుచి కలిగించే విషయాలే ఎత్తి వ్రాయబడ్డాయి. కథనము, భాషా, శైలి పిన్నల కెంతో ఆసక్తి కలిగించేటట్టు, అవగాహ నమ్యేటట్టు ఉన్నాయి. ముద్రణ స్ఫుటమైన అక్షరాలతోను, అబ్బూరి గోపాలకృష్ణ వ్రాసిన అందమైన చిత్రాలతోను చూడముచ్చటగా ఉంది. పిల్లలను ఆకర్షించేటట్టు ఉంది. విశ్వకవి జీవితాన్ని తెలిసికోవడానికి బాలురకీ ప్రచురణ మెంతేని సహకారి కాగలదు.

(రవి కవి: వెల రు.2-50 న.పై. ప్రచురణ ఆంధ్రప్రదేశ్ రవీంద్ర శతవార్షిక జయంత్యుత్సవ సంఘం, తిలక్ రోడ్డు, హైదరాబాద్)

* * *

జానా ప్రణయ గాథ (గేయ కావ్యం)

హిందుకుష్ లోయలో నివసించే ఒక పేద కుటుంబంలో సౌందర్యవతి జానా. దేరాలు వేసుకొంటూ విలువగల మేల్మురుగు వస్త్రాలమ్ముకొంటూ దేశాలు తిరిగి వ్యాపారంచేసే తరుణ యువకుడు వల్లీ ఎంతో అందమైన పట్టువస్త్రాన్ని అమ్మజూపుతుంటే జానా కిది కావలె నని పించింది. తల్లి దండ్రులు ధన మిచ్చుకోలేక నిస్పృహ వెలబుచ్చారు. జానా ఒంటిమీద పెట్టుకొని మురిసిపోయింది. వల్లి ధర కేమిలెండి ఎప్పుడైనా యిచ్చివేయవచ్చును ఇచ్చేస్తాడు. అంతటి విలువగల వస్త్రం ఆ యింటిలో ఒక కలవరపాటునే రేపింది—కట్టుకోలేక జానా సౌందర్యం కూడ ఆ వల్లీ మనస్సులోను అవ్యక్తంగా కలవరపాటు కేపింది. ఇది ఒక సంకేతిక స్థలంలో నన్నివేళంగా మారి తల పని తలంపుగా కలిగిన ఉదంతంతో ఎడబాటుగా పరిణమించింది. వల్లి నిస్పృహతో దేశాలో నిష్క్రమించాడు. జానా తిరిగి వచ్చి వల్లి వియోగానికి దుర్భరమైన దుఃఖ పరవశయైపోయింది.

ఉన్మాదావస్థలో దరిద్ర ప్రసిద్ధమైన వారి సంకేతిక స్తంభం వద్ద వల్లీ లేఖ కోసం అన్వేషణ మారంభించింది. ఆ అన్వేషణలో పొరబడిన రత్నాలతో తండ్రి భాగ్య సంపన్నుడై సౌధాన్ని నిర్మించాడు. ఆ సౌధంలో జానా విరహ శుష్కజీవనగా కాలం దొర్లిపోయింది. వల్లి ఏనాటికో తిరిగి వచ్చి కుటీరం సౌధంగా మారిపోవడం చూచి జానా ధ్యానంతో మావి చెట్టుకడ నిలిచిపోయాడు. వయసంతా చెల్లి జానా అవ్యయిపోయింది. ఆవ్యక్తు ఈ పాంథునిజూచి జాలిగా "పాంథా! చవిరేల నేల? ఆరు బయట! రారమ్ము లోనికి" అన్న పిలుపే మిగిలిపోయింది. రసవత్తరంగా చిత్రింపబడిన గాథ. ఈగాథకు సందర్భానుసారంగా చేసిన వర్ణనలలో ఒక ప్రత్యేకత ఉంది. రచనలో, భావనలోనూతనత్వాన్ని ప్రదర్శించాలనే యత్నం ప్రస్ఫుటంగా గోచరిస్తుంది. రచయిత సాహితీ సంపన్నత కావ్యమంతా ప్రతిఫలిస్తున్నది.

[రచయిత: దుర్గానంద్; ప్రచురణ: దేశ కవితా మండలి, విజయవాడ - 2. వెల రు. 3/-]

* * *

మేఘ సందేశం: ఇది జగత్ప్రసిద్ధమైన కాళిదాసు మేఘసందేశ కావ్యానికి ఆంధ్రానువాదం. ఒకరకంగా మేఘ సందేశం భారతీయ సాహిత్యంలోనే కాదు, [illegible] నెరవేరుటలో కలిగిన మేమరుపాటుతో తన ప్రభువుచేత ఒక సంవత్సరంపాటు ప్రవాస మనుభవించవలసివచ్చి రామగిరిమీద ఉన్నాడు. వియోగంలో ఉన్న తాను ఆషాఢ ప్రథమ దివసంలో కనబడిన ఒక మేఘాన్ని చూచి తన ప్రియురాలికి సందేశాన్ని పంపాలని తలపెట్టాడు. ఇంతటికంటే ఇతివృత్త మేమీలేని ఈ కావ్యంలో మహాకవి భావన, ఊహాతీత సీమలుకూడ దాటి, రసజ్ఞలోకాన్ని ఆనంద తన్మయాశ్చర్యాలలో ముంచేదిగా సారస్వత జగత్తులో విలసిల్లుతున్నది. ఎందరో ప్రజ్ఞావంతులు ఈ కావ్యాన్ని ఆంధ్రీకరించారు. ఎంద రాంధ్రీకరించినా, ఆ కావ్యానందంలో వివశులైనవారికి మళ్ళీ ఆంధ్రీకరించాలను ఊహ పొడముటలో ఆశ్చర్య మేమీ లేదు.

"నే నింత రసానుభూతిని భరింపలేను... నన్ను నీ అమేయ భావనా బలంతో వివశుని చేసివేయకు" అని 'మేఘం'లో వరవశుడై మహాకవిని వేడుకొంటున్న రచయిత తాను కూడ ఆంధ్రీకరింప బూనుకోవడం సహజమేమో!

రెండు విధాలుగా ఈఆంధ్రీకరణం ప్రత్యేకత వహించింది. మొదటిది, కాళిదాసు మందాక్రాంత వృత్తాన్ని తాను కూడ కార్దూల మత్తేభాది వృత్తాలతో కాకుండ ఒక శ్లోకాన్ని రెండుగా విభజించుకొని, కందము వంటి పరిమిత ఛందస్సులో చెప్పడము. రెండవది కాళిదాసు కావ్యంలో నిర్మించిన సంస్కృతపు మూసలోనే-శబ్దజాలాన్ని కూడ అలాగే పడిపస్తూ-పోకుండా మూల భావనకు భంగం లేకుండా తెలుగుదనము లోనికి పరివర్తన మొనరించడం. ఈ కృషిలో అనువాద కర్త కృతకృత్యుడై ప్రశంసా పాత్రుడైనాడు. కందస్సులో వృత్తాని కున్న గంభీర గమనం కందానికి వస్తుందా అని సంకోచం కలిగినా, తెలుగుదనము కలగడానికి, భావ స్పష్టతకు కందము కలిగించిన వెసులుబాటు దాన్ని పరిహరిస్తున్నది. అనువాదం స్వతంత్ర కావ్యంలా, ఆద్యంతము ఉత్తుంగా సాగిపోతున్న ఉత్తమ ఆంధ్రీకరణము. ఉదాహరణకు రెండు పద్యాలు:

పొమ్మా నది పుట్టిన యవ
లమ్మునకు, తుషార గౌరిలమ్మునకునూ!
అమ్మల బండల, విడియు మృ
గమ్ముల కస్తూరి వలవు మమ మమ
లాడుచున్.

అక్కొండ కొమ్మపై నిల
ద్రొక్కుక: దగగిర్చు కోమము తోయి.
అవు దా
ముక్కంటి గిత్త గెడైల
తెక్కిన యసులట్లు రూపు పేకుడు నీకున్.

మేఘసందేశం. అనువాదకులు: విద్వాన్ విశ్వం: ప్రచురణ: అన్నపూర్ణ పబ్లిషర్స్-విజయవాడ-2.

— కె. రా.


## నెర్వీటాల్

నరమండల బలహీనతకున్నూ, రక్తపోటున్నకున్నూ రామబాణము. అనుభవయుక్తముగా చేయబడినది.

8 ఔ., సీసా 6-75. పోస్టేజీ 1-75

ఇండియన్ మెడిసిన్ హౌస్
విజయవాడ - 2.


## వర్గీకృత ప్రకటనలు

### కావలెను

1963 సంవత్సరం కేలండర్లు, ప్లాస్టిక్ నామప్లేట్స్‌కు ఆర్డర్లు సంపాదించుటకు కమిషన్‌పై ప్రతిచోట పార్ట్ టైమ్ ఏజంట్లు కావలెను. ఇంగ్లీషులో వ్రాయండి.

ప్రభాత్ కేలెండర్ కంపెనీ, లక్నో.

### ప్రకటన

బాపట్ల తాలూకా యింకొల్లు కాపురస్థుడు ఆలపాటి అచెయ్య కుమారుడు వెంకయ్య తెలియజేయునది: నాకు మా గ్రామంలో గల యాపదాస్తిని నా కుమార్తెపేర పెట్టియున్నాను. యీ గ్రామ కాపురస్థుడు గొట్టిపాటి వెంకటేశ్వర్లు మూపై దావా వ్యవసారములు జరుపుతూ ఆ కక్షిల వల్ల, సకలరామకోటి మరికొందరి సహాయముతో నాపై బడినన్నూ, స్పృహ తప్పునట్లు కొట్టినాడు. నా ఎడమచేతి వ్రేళ్ళకుగల నల్లటి రంగును బట్టి నన్ను మోసగించి నా చేరి ముద్రలు [illegible] బలవని యిందుమూలముగా తెలియజేయుచున్నాను.

ఆలపాటి వెంకయ్య నిజాలి.

# రామాయణకాలంలో భారతీయ సంస్కృతి - జాతీయ జీవితంలో ఋష్యాశ్రమాల పాత్ర

(గత ఆదివారం తరువాయి)

## ఆశ్రమములు

రామాయణంలో నగర సంస్కృతి తర్వాత ఆశ్రమ సంస్కృతికి విశేష ప్రాధాన్యత కలదు. ఈ ఆశ్రమములు అరణ్య భాగాలలోవుండేవి. అక్కడి శాంతి, ఏకాంతత, ప్రకృతి దృశ్యాలు శాంతి ప్రియులను తమ వైపు ఆకర్షించేవి. రామునికి చిత్రకూట పర్వతాది దృశ్యాలు, సుందరమైన సాన్నిధ్యము, అయోధ్యా నివాసం కంటె ఎక్కువ సుఖకరములుగా కన్పట్టాయి.

దర్శనం చిత్రకూటస్య నందాకిన్యాశ్చ శోభనే అధికం పురవాసాచ్చ మన్యేతవసతిర్వనాత్ (2-95-12)

ఆశ్రమముల నిర్మాణము రమ్యమైన వన స్థలులలో వీలునుబట్టి జరిగేది. జీవితం ప్రాథమిక అవసరాలు సులభంగా తీర్చుకొనుటకు తగు పరిస్థితులు గల చోటును చూసికొనేవారు... రాముడు అతనిని కులపతి యని పిలిచేవారు. వాల్మీకి, అగస్త్యుడు, భరద్వాజుడు మొదలగువారు ఆయుగంలోని ప్రసిద్ధికెక్కిన కులపతులు. వారి ఆధ్యాత్మిక నాయకత్వములో ఎంతో మంది తాపసులు తమ లౌకిక వాంఛల నుండి విముక్తి నొంది, సంఘాన్ని వదలి అక్కడ నివసిస్తూ వుండేవారు.

ఈ ఆశ్రమాలు శృంగారమృగాలతో నిండిన అరణ్యములలోనే నిర్మింపబడేవి. ఆ శృంగారమృగములు కూడా అపవిత్ర జీవితాన్ని గడుపుతూ నిర్లక్ష్యంగా వుండే తాపసులను మాత్రమే ఆహారంగా తీసుకొనేవి.

(వ్యాలాః) ఉచ్ఛిష్టం వా ప్రమత్తం వా తాపసం బ్రహ్మచారినం, అదంత్యస్మిగన్ సుహారన్యే..... 2-119-20)

ఆ వనవాసానంతరములు దుర్గమాలుగా వుండేవి, అందులోనుంచి ఫలాలు తెచ్చుటకు ఋషులు మార్గాలను ఏర్పరచుకొన్నారు. (ఏష పంథామహాన్వేనాం ఫలాన్యాహరతాంవనే అనే నతువనం దుర్గం గంతుం రాఘవతే క్షమం. 2-119-21)

ఈ మార్గాలద్వారానే ఋషుల ప్రవంతంతో వారికి సంబంధం వుండేది. తాపసులు మార్గాలను కనుగొనుటకు ఎత్తైన వృక్షాలైన కుశ వస్త్రాలు కట్టేవారు (క్వతం వృక్షేత్ర చిహ్నాం కృతవిరైః క్వచిత్ పచిక్ 2-99-6)

చిత్రకూటంవద్ద లక్ష్మణుని ద్వారా కట్టబడిన ఇలాంటి వస్త్రాలు భరతునికి కనబడినవి. (ఉచ్చైర్భర్తా చీరాని లక్ష్మణేన భవేదయం అభిజ్ఞాన కృతః పంథాభవికాలే గంతుమిత్యతః 2-99-10)

రామాయణకాలంలోని భారతదేశంలో ఉత్తరాన సరయూ తీరం నుంచి దక్షిణాన గోదావరి తటంవరకు ఒక పెద్ద ఆశ్రమాల వరుస కలదు. దండకారణ్యంలోను, నర్మదా గంగా తీరములలోను, చిత్రకూట పర్వతము మీదను అనేక ఆశ్రమాలు కేంద్రితాలైనవి. అగస్త్యుడు, వశిష్ఠుడు అత్రి, శరభంగుడు, వాల్మీకి, భరద్వాజుడు, సుతీక్షుడు, శబరి మొదలగు వారి ఆశ్రమాలు, విష్ణు సిద్ధాశ్రమం, శివుని కామాశ్రమం ఆ యుగంలో విఖ్యాతి కెక్కిన తపోవనాలు.

రాముడు తన వనవాసపు పదమూడు సంవత్సరాలు దండకారణ్యంలోని ఆశ్రమ మండలంలో గడిపాడు. ఈ ఆశ్రమ సముదాయం పెద్ద పెద్ద యజ్ఞశాలలు, మృగచర్మాలు, కుశలు, సమిధలు, నీటి కలశాలు, పలమూలలతో శోభాయమానంగా వుండేది. ఎక్కడచూచినకుశికలు వ్యాపించివుండేవి. బ్రహ్మవిద్యాతేజం కన్పించేది. నలువైపులా పలురకాల పక్షులు, పుష్పాలు, రుచికరాలైన పలాలు గల వృక్షరాశులు వ్యాపించి వుండేవి. అంతేగాక పలమూలాహారాదులు చీర వల్కలధారులు, కృష్ణాజినసేవితులు సూర్యతంత్రుల వలె దీప్తివంతులైన వారు, శాంతి దాంతాలు గల ముని సమూహం అక్కడ వుండేది నియత ఆహారమును తనికొను (భుజించు) పవిత్రమైన పరమ ఋషులతో సుశోభితమై ఎల్లప్పుడూ వేదాధ్యయన ఘోషలతో ప్రతిధ్వనించు ఆ ఆశ్రమ మండలం బ్రహ్మలోకమువలె కన్పట్టుచుండెను. (3-1-1,3)

అగస్త్యమహర్షి ఆశ్రమమును విభాగరులు అత్యాచారాల నుంచి రక్షించుకొనుటకు తపస్సుల తపోబలమే కారణం. అగస్త్యుని ఆధ్యాత్మిక తేజోప్రభావం చేత అక్కడి రాక్షసులు అతనికి ఏమీ హాని చేయలేక పోయేవారు. దూరం నుంచే అతని ఆశ్రమ వేదికనుంచి వెలువడు పొగ కనిపించేది అక్కడక్కడ ప్రోగుచేయబడిన కాష్ఠసముదాయము, విడువబడిన కుశలు కన్పించేవి. (3-11-50,2)

## భరద్వాజుడు

భరద్వాజమహర్షి ఆశ్రమం అయుగంలోని ఆశ్రమాలన్నిటి కంటె గొప్పదని చెప్పవచ్చు. అక్కడి భరతుడు, ఆయన అంతఃపురం, ఆయన పరివారం విడిది చేయుటకు తగుఏర్పాట్లు కావి ఏర్పడినవి. ఆశ్రమంలో గజశాలలు, గుర్రపుశాలలు, హర్మ్యాలు, తోరణయుక్తాలైన ప్రాసాదములు నిర్మించబడినవి. రాజకీయ అతిథులకు ఒక రాజవేశ్మమువుకూడ నిర్మింపబడినది. అందులో షడ్రసోపేతాలైన భోజనాలు, వస్త్రాలు, శయ్యలు, ఆసనాలు, వాహనాలు వున్నవి. (2-91-32,5). ఆశ్రమంలో అతిథులకు గానం, నృత్యం ద్వారా మనోరంజనమునకు తగిన ఏర్పాట్లు వున్నవి. ఈ వైభవాలు కలిగిన ఆతిథ్యం ఆనాడు ఎటువంటి సుఖసాధనాలు కలిగియుండెదో మనకు తెలివరచుచున్నది.

ఆశ్రమాలు :- బ్రహ్మయా లక్ష్మ్యా సమావృతం, ఆధ్యాత్మిక తేజస్సుతో, ఓజప్రోక్షమైనట్లు చెప్పబడినవి. (3-11-21) అక్కడ వుచిత మర్యాదలు, గౌరవాలు లభించేవి. స్వేచ్ఛావారమైన ఆదరణం వర్ణితం (విశేషేణాశ్రమస్థానే హాసోయం సప్రవేశ్యతే 3-62-6) అత్రి ఆశ్రమంలో ప్రవేశించుటకు పూర్వము రాముడు తన ధనస్సు బాణాలను కిందకు దింపాడు. (విష్యం కృత్వా మహద్ధనుషి, 3-1-10) భరతుడు తన సైన్యమును భరద్వాజ ఆశ్రమమునకు ఒక క్రోసు దూరంలో నే విడిది చేయించి అతడు అస్త్రశస్త్రాలను, రాజోచిత వస్త్రాలను అక్కడనే వదలిపెట్టాడు. (2-90-1,2). ఆశ్రమంలోని పవిత్రవాతావరణంలో మనుష్యులు అసత్యం, మొదలైన శరీర, మనస్సులకు సంబంధించిన పాపాచారణమునకు దూరంగా వుండు (ప్రవేశవ స్వయంగానే కలిగేది (అన్యతం నహి రాఘవస్య కదా చిదపి సత్యతం. విశేషణ శ్రమస్థస్య... 3-17-14) అగస్త్యమహర్షి ప్రభావం చేత ఆయన ఆశ్రమంలో ఎవరైన అబద్ధం చెప్పవారు, క్రూరుడు, మూర్ఖుడు, పాపాచారాలు చేయువాడు ప్రాణాలతో వుండేవారు కాదు.

(నాత్ర జీవన్మేవృషా వాది క్రూరో వాయది వాశఠః నృశంసః పాప వ్యత్తో వామునిరేష తథా విధః 3-11-80 ఇటువంటి తపోవనాలు ప్రాచీన భారతదేశంలో విద్యకు, నాగరికతకు, వుచితమైన కేంద్రాలుగా నిలిచిల్లాయని చెప్పడంలో ఆశ్చర్య మేమీలేదు.)

వనవాసులైన తపస్సుల జీవితాలు విశేషంగా కర్మకాండల సంపాదనం, కఠిన వ్రతాల పాలనంలోనే వ్యతీతా లయ్యేవి. వారు దినమునకు మూడుసార్లు స్నానం చేసేవారు.

[కార్య త్రయమిషేకశ్చ కాలే కాలేచ నిత్యశః (2-28-15]

## దినచర్య

ఉషః కాలంలో నిద్రనుండి స్నానాది కాలకృత్యాలను, తీర్చుకొనే వారు, మంత్ర జపాలలో నిమగ్నులయ్యేవారు. (స్నానాత్ కృతజపాచ్చాపి 1-23-17) ఋషుల సమూహం, నదులలో స్నానం చేయడం, జలాలతో నిండిన కలశాలతో సూర్య భగవానునికి అర్ఘ్య మొసంగడం, కలశాలు నింపి జలసిక్తమైన వల్కలాలు ధరించి తమ కుటీరాలకు వెళ్ళుట ఆశ్రమంలోని ఒక సాధారణ దృశ్యం.

యతే బాహ్యాభిషేకార్థా మనుయః కలశోద్యతాః సహితావుపవర్తంతే సలిలార్థిన వల్కలాః (2-119-5)

దేవగణాలు పితృగణాల పూజనం, అతిథి సత్కారం, యజ్ఞ వేదికలందు పుష్పాలు దర్భలు తపస్సుల నిత్యకృత్యాలు. అగస్త్యుని ఆశ్రమంలో ఏకాంతంలో నిర్మింపబడిన తీర్థంలందు స్నానంచేసి తాపస గణాలు తమ చేతులతో సేకరించిన పుష్పాలతో పూజార్చనలు చేయడం రాముడు చూచాడు.

(నివిక్తేషు ఏతీర్థేషు కృతస్నానా ద్విజాతయః పుష్పోపహారం కుర్వంతి కుసుమైః స్వయమర్జితైః॥ (3-11-52)

ఋషులు అగ్నిహోత్రాలు శాస్త్ర విహితాలైన యజ్ఞాలుస్థానాలు గూడ కావించేవారు. ఆనాడు భేదరులైన ప్రాణుల బలి దేవతలకు అగ్నిలో మంత్రయుక్తమైన పుత్ర ఆహుతియివి రెండు రకాల కానుకలు (3-1-6) హవన కుండములో నుంచి ప్రజ్వలించే యజ్ఞాగ్ని భోగలు ఏదోయొక ఆశ్రమ అస్తిత్వమును ఋజువు పరచెడివి. (2-99-12; 2-119-6 ; 3-11-51)

వుపైర్ప్రశ్వరంలో చేదపఠనం కావించడం ఆశ్రమ వాసుల నిత్యకృత్యము. ఆశ్రమాలు - బ్రహ్మ ఘోష నినాదితం - వైదిక ఘోషలతో ప్రతిధ్వనించేవి. అగ్నిహోత్రం, స్వాధ్యాయనంతరం ఋషిమునులు తమ శిష్యులతో పరిపేష్టితులై సుఖపూర్వకంగా కూర్చుండి దర్శనం. దర్శనమును గూర్చిన కథాప్రసంగాల చేసెడివారు.

(ప్రసన్నా రజనీ పుణ్యాచిత్రాః కథయతః కథాః 2-54-34) వందుగులయందు వారు సమాధిలో లీనమయ్యేవారు. (సర్వకాల సమాహితః 3-38-4). తపస్సులు అన్నపానాదుల యందు సంయమము వహించేవారు. ఈ విషయం రాముడు సీతతో చెప్పాడు. (యథాలబ్ధేన సంతోషః కర్తవ్యస్తేనమైథిలి 2-28-17) వనంలో లభించే పదార్థాలతోనే వారు తృప్తులయ్యేవారు. మాంసాహారం వారికి వర్జితం (హిత్వామునివదామిషం. 20-20-29). శక్తికొలది వారు వ్రతాలు, ఉపవాసాలు చేయవలసి యుండేది. (వుపవాసశ్చ కర్తవ్యోయథా ప్రాణేన మైథిలి 2-28-13) వనవాసులు భుజించే ఫలమూలాలు 'వన్యమాహారం' అని పిలువబడేది. ఫలాలు కోసేవారు కాదు. అవి క్రిందపడి నవుచే తినేవారు (ఫలైర్ వృక్షావపతితైః) వారు రోజుకు రెండు సార్లు భుజించేవారు. పొలంలో పండిన ధాన్యమును కూడ వారు సేవించేవారు. దానిని వారు 'వూంధ వృత్తి' అనేవారు (2-24-2).

సమ్యమితమైన జీవనమునకు తగ్గట్లు తాపసుల వేషధారణకూడ విచిత్రంగాను, వన్యసామగ్రితోనే నిర్మితమయ్యేది. కుశ, వల్కలాలు, కృష్ణమృగచర్మాలు, చెట్ల బెరడులు వారి వస్త్రాలు, (వల్కలాంబర ధారణం) వల్కలము వుత్తరీయంగా వుపయోగించెడివారు (వల్కలోత్తర వాసన) మృగచర్మం మొలకు కట్టుకొనేవారు, వస్త్రాదులు గోధుమ రంగు కలిగివుండేవి (కాషాయ పరిధాన) శిరస్సుపైన జటలు ధరించెడివారు.

తాపసుల దైనందిన వ్యవహారమునకుపయోగింపబడే వస్తువులు ఈ క్రింద పేర్కొనబడినవి : 'స్రుక్' (వుదుంబర అనే కర్రతో చేయబడిన ఆసనం; దర్భతో చేయబడిన ఆసనము 'పిష్ట' అని పిలువబడేది (2-20-28), 'చీర' (గడ్డితో నేయబడిన వస్త్రం). జటాబంధన (జడలకట్టుత్రాడు) కలశము, కృష్ణాజిన (నల్లమృగ చర్మము) కమండలము, కాపీన (లంగోటా), కుశాన్ గొద్దలి). కాషాయ వస్త్రం, కాష్ఠరజ్జు (కర్రలకట్టుత్రాడు) కాష్ఠధార. వల్కల (వృక్షపు బెరడు) యజ్ఞసూత్ర (పవిత్రమైనదారము). యజ్ఞభాండ (యజ్ఞములో వుపయోగించే పాత్ర). కుశలవుల రామాయణ గానాలు విని ముగ్ధులైన మునులు వారికి పైన పేర్కొన్న కానుకలు సమర్పించారు.

(1-4-20,25)

తపస్సుల ముఖ్యకార్యం అరణ్యంలోని ఏకాంతస్థానంలో తపస్సుచేస్తూ శాంతిని పొందడం (తపోహి పరమం శ్రేయః సమ్మోహామితరత్ సుఖం 7-84-9) ఆత్మ నియమము, ఆత్మత్యాగము, కష్టసహిష్ణుత ద్వారా ఎన్నో వ్రతములు తపస్సుయందు వారు ఆచరించవలసివచ్చేది. వాటి లక్ష్యం అంతరంగంలోని కోరికలను చంపడమే. తపస్సు కాలంలో తపస్సులు ధర్మపాలనం. వేదముల స్వాధ్యాయము, నియమితాహారం. ఇంద్రియ సంయమం, సదాచారం, సమాధి, సత్యం, వీటిని అభ్యసించవలసి వచ్చేది తపస్సులోని సాఫల్యము ఆ వదేశం పవిత్రతపై ఎక్కువగా ఆధారపడి వుండేది. చిత్రకూటం అలాంటి ప్రదేశమే. అక్కడ ఎంతోమంది ఋషి మునులు సిద్ధిని పొందగలిగేవారు. (ఋషయస్త్ర బహవో విహృత్య శరదాం శతం తపసాదివమారూఢాః 2-54-31). ఆ పర్వతరాజ శిఖరాలను దర్శించినంతమాత్రముననే మానవునకు శుభము కలిగెడిది. వారి బుద్ధిని జ్ఞానం ఆవరించేది. (యాపతా చిత్రకూటస్య నరః కృతాంగాణ్యవేక్ష్యతే కళ్యాణాని సమారత్తే నమో హోకుదుతే మనః 2-54-30).

రాముడు జనస్థానములోనికి వచ్చినపుడు ఆయన దర్శనార్థము అనేక రకములైన తపస్సులుచేయు తాపసులు వచ్చారు. (3-6-2, 6) అందులో అన్నిరకాలైన మహాత్ములు వున్నారు. సంప్రజ్ఞలో (భోజనానంతరం తమ పాత్రలను కడిగి శుభ్రపరచేసెడివారు. అసగా మరుపూటకు మిగిలించువారు కావివారు) మరీచిప (సూర్యతంత్రుల కిరణములను పానము చేసి జీవించెడివారు) అష్టకుట్ట (వచ్చి ధాన్యం రాళ్ళలో దంచి తినేవారు) పత్రాహార (ఆకులమీదుగా తినేవారు). దంతోలూఖలి (దంతాలతోనే రోటివనిని నిర్వర్తించేవారు). ఉన్మజ్జక (కంఠం వరకు నీళ్ళలో మునిగి తపస్సు చేసేవారు) గాత్రశయ్యా (శరీరమునే శయ్యగా వుపయోగించేవారు. అసగా పరుపులేకనే భూతలపై తలనుంచి నిద్రించేవారు), అశయ్యా (శయ్యా మొదలైన సాధన రహితులైనవారు), అనవకాశిక (నిరంతరం సత్కర్మలలో నిమగ్నులైనందు చేత ఎప్పుడును తీరికలేనివారు), సలిలాహార (జలాలను త్రాగి జీవించువారు), వాయుభక్షి (గాలిని సేవించి జీవించేవారు), ఆకాశనిలయ (మైదానములో వుండేవారు), స్థండిలశాయి (వేదికపై నిద్రించువారు). పూర్వస్వామి (పర్వత శిఖరాలు మొకలగు ఎత్తైన స్థలాలందు నివసించువారు), దాంతా (మనస్సు, యింద్రియములను వశమునందుంచుకొనేవారు, ఆర్ద్ర వితవాసా (ఎల్లప్పుడూ తడిసిన బట్టలు ధరించేవారు), సజప (నిరంతరం జపము చేసేవారు), తపోనిష్ఠా (తపస్సు లేక వరమార్థ తత్వాలను గూర్చి ఆలోచించేవారు), వంచాగ్నిసేవి (గ్రీష్మ ఋతువులో సూర్యుని తాపం, నలువైపుల అగ్నితాపం సహించేవారు) మొదలగువారు. వీరంతా బ్రహ్మతేజో సంపన్నులు. యోగాభ్యాసముచేత వీరి చిత్తములు ఏకాగ్రతను చెందియుండినవి. (సర్వే బ్రాహ్మ్యా శ్రీయాయుక్త దృఢయోగ సమాహితాః 3-6-6).

రామాయణంలో 'శ్రమణ' యనబడు తాపసులలోని ఒక వర్గమును గూర్చిన వర్ణన అనేక స్థలాలలో జేయబడినది. దశరథుని పుత్రేష్టి యజ్ఞములో బ్రాహ్మణులతో పాటు శ్రమణులకుకూడ రుచికరమైన భోజన పదార్థాలతో సంతృప్తము కావింపబడినది. (బ్రాహ్మణ భుంజతే నిత్యం...శ్రమణాశ్చైవభుంజతే 1-14-12) అరణ్య కాండంలో కబంధుడు రామునకు శబరి అనబడే ఒక శ్రమణిని పరిచయం చేశాడు. (శ్రమణీ శబరీనామ 3-73-26) వారిలో వారిందు శ్రమయాన రాముడు ఒక పాపాచారియైన శ్రమణునిగూర్చి పేర్కొన్నాడు. అతనికి రాముని పూర్వజన్మ వృత్తాంతాలు తెలిసివున్నాయి. (ఆర్యేణ మమ మాంధాత్రా వ్యసనం ఘోరమీప్సితం. శ్రమణేన కృతేపాపం...4-18-33).

టీకాకారులు "శ్రమణ" అను శబ్దమునకు అర్థం. "బౌద్ధభిక్షువు" లేక "క్షపణకుడని" ఇచ్చారు. కాని శ్రమణ శబ్దమునకు ఈఒక్కఅర్థమేకాదు బ్రాహ్మణగ్రంథాలలో శ్రమణ శబ్దం అర్థం బౌద్ధభిక్షువుగా పేర్కొనబడలేదు. బౌద్ధమతం వుదయించుటకు పూర్వమే భారత దేశములో శ్రమణులు వున్నారు. మొట్టమొదటిసారిగా శ్రమణ శబ్దము "బృహదారణ్యకోపనిషత్" (4-3-221) లో వుల్లేఖింపబడినది. అంతేకాక వాల్మీకికూడ నాస్తికులైన చార్వాకులను దూషించాడు. ఒకవేళ శ్రమణులు వేదనిందకులైన బౌద్ధులేయైనచో యజ్ఞ సమయంలో వాల్మీకివారిని సన్మానించి స్వర్గానికి అధికారులని ఒప్పుకొనేవాడు కాదు. శబరి తన్నుతాను అగ్నిలో ఆహుతి యిచ్చుకొన్నది. ఈ ఆచారం బ్రాహ్మణుల ద్వారా ఆచరించినట్లు మనకెన్నో నిదర్శనాలున్నవి. బౌద్ధులలో ఈ ఆచారంవున్నట్లు మనకు ప్రమాణాలు లభించవు. అందుచేత రామాయణంలో వుల్లేఖించబడిన శ్రమణులను వైదిక తాపసుల వర్గంలో లెక్కించవచ్చు. బ్రాహ్మణులు, గృహస్థులు వనవాసులైన తాపసులతో సాంఘిక్యమును స్థాపించుట కొరకు, తమ్ము తాము శ్రమణులని చెప్పుకొనేవారు. స్త్రీలు కూడ తపస్సుచేసినట్లు రామాయణంలో మనకెన్నో కథలు లభిస్తాయి. అత్రిముని పత్ని అనసూయ అనేక సంవత్సరాలు తపస్సు చేసినది. ఆమె కరవుకాటకాలు, అనావృష్టి, ఇతర ఆపత్తులలో తన సేవల ద్వారా ఎంతో సహకారం చేసి. (అనసూయా వ్రతైస్తాత వ్రత్యూహాశ్చ నివర్తితాః 2-117-11).

కొంతమంది స్త్రీలు వ్రతంత బంధనాలను వదలి తపస్విని వ్రతమును అంగీకరించేవారు. ఇలాంటి తపస్వినులలో శబరి, స్వయంప్రభ పేర్లు పేర్కొనదగినవి. వారిని 'తాపసీ' లేక 'శ్రమణీ' అని పిలిచేవారు, వారుకూడ తాపసుల మృగచర్మం, జటలు, వల్కలాలు ధరించి యింద్రియాలను వశపరచుకొని, ధర్మము నాచరిస్తూ ప్రాణుల కల్యాణం నిమిత్తం, నిమగ్నులై, ఆధ్యాత్మిక తేజస్సుతో విలసిల్లేవారు. ఆమె నమాధిద్వారా శబరికి పుణ్యలోకం ప్రాప్తించినది.

వానప్రస్థ ధర్మం ఆచరించే మునులు వెంట వారి భార్యలుకూడా వుండేవారు. మునుల కిన్నరులను అలాంటి తపస్సులకు సమర్పించేవారని మనకుకొన్ని కథల ద్వారా తెలుస్తున్నది. అప్పుడప్పుడు కొంతమంది యువతులు తమ యిష్టంలేని తపస్సుయందు విమగ్నులైన ఋషులను తమ భర్తగా వరించేవారు. ఇద్దరు లేక ఎక్కువమంది తపస్సులు ఒక స్త్రీతో సంబంధం కలిగి వుండినం, పాపకార్యముగా భావింపబడేది. (కథం తాపసయోర్వాంత వాసః ప్రమదయాసహ అధర్మచారిణీ పాపి కా యువాం మునిదూషణౌ. 3-2-11, 2) వ్యభిచారులైన తాపసులకు కఠోరమైన దండన నిచ్చేవారు. తపస్సులు కాపు వానసలకు పరిధానములగుట వారి ఆధ్యాత్మిక వ్యుత్థానమునకు గొప్ప అవరోధంగా వుండేది. బాలకాండలో కామ క్రీడలలో ఆసక్తులై తమ పుణ్య తపశ్చర్యలనుంచి చ్యుతులైన అనేకమంది ఋషుల జీవితాలు వర్ణింపబడినవి. ఇంద్రుడు మొదలగు దేవతలు మహామునుల వుగ్రతపస్సునకు భయం చెందేవారు. అందుచేత అందమైన యువతులను పంపినపుడు తపః కామవాసనలకు లోబడి ఋషులు తమ ధ్యేయమునుంచివిరతులుకావలెనివారుఅప్సరసలను పంపేవారు. మేనకా విశ్వామిత్రుల కథ ఇందుకు వుదాహరణం. ఎన్నో సంవత్సరాలు తపస్సులో విమగ్నులైన మునులుకూడ రమణుల హావభావాలకులోనై తమ వివేకం, అమూల్యమైన సమయం, కర్తవ్యము మరచేవారు. కేవలం గ్రామ్యసుఖాలకు తమ తపోధనమునంత కొల్లగొట్టిన తర్వాత వారి ఆత్మస్మృతి మేల్కొనేది. అప్పుడు వారు పశ్చాత్తాపం, ప్రాయశ్చిత్తాలద్వారా తమను శుద్ధిపరచుకొని మరల క్రొత్తగా తపస్సునందు ప్రవృత్తులయ్యేవారు.

ఋషి మునులందు కోపం ఇచ్చే ఒక దుర్గుణ ముండేది. ప్రాచీన భారత దేశంలోని సాధువులు, సన్యాసుల కోప స్వభావం లోక విదితమే. అగస్త్యుడు, వసిష్ఠుడు, గౌతముడు, దుర్వాసుడు, విశ్వామిత్రుడు మొదలగు ఋషులు ప్రజలు మర్యాదను అతిక్రమించినప్పుడు శపించేవారు. కోపప్రభావం శపించేవారి తపోబలం, వారి పుణ్యంపై ఆధారపడేది. శపించడంచేత, కోపపడడంచేత తాపసుల ఆధ్యాత్మిక సంపద క్షీణించేదని వాల్మీకి అనేకచోట్ల పేర్కొన్నాడు. రంభను విశ్వామిత్రుడు శపించినపుడు అతని ఆత్మామళాసనం దెబ్బతిన్నది. (కోపేన చ మహాతేజా స్తపోవిహరణే కృతే: 1-64-16) తపస్సు క్షీణించుననే భయం తాపసుల యజ్ఞాలకు భంగం కలిగించే రాక్షసులను సంహరించడంలో అడ్డుతగిలేది.

రామాయణకాలంలో ఆశ్రమాలకు, రాజధానులకు ఎక్కువ సంబంధముండేది. ఋషులు, రాజులు పరస్పరం కలుసుకొన్నపుడు, వారు కుశలప్రశ్నలు వేయుటే కాక వారికిగల అవినాభావ సంబంధాన్ని తెలియజేస్తుంది. రాజులు తాపసుల తపస్సును, అగ్నిహోత్రమును, వారి శిష్యుల విషయ తపస్సును ఎక్కువగా విచారించేవారు. (తపోగ్నిహోత్ర శిష్యేషు కుశలం పర్యపృచ్ఛత. 1-52-4) రాజులు చేత రక్షకులైన కారణంచేత తాపసుల యజ్ఞ యాగాదికాలు నిర్విఘ్నంగా కొనసాగేందు బాధ్యత కలిగి వుండేవారు. ఋషులు, మునులు యుద్ధకళలలో నిష్ణాతులు కాని కారణంచేత (రణ కర్మసు అకుశలాః) రాజులవద్దకు రాక్షసులనుంచి తమ్ము రక్షించమని సహాయార్థం వెళ్ళేవారు. రాముని జీవిత మంతా-వనవాస కాలం లోనేకాక పట్టాభిషేకమునకు పూర్వంకూడా-ఇలాటి సహాయం చేసినట్లు మనకెన్నో వుదాహరణలు లభిస్తాయి. ఋషులు కూడా రాజులు ధర్మమార్గంలోనే రాజ్యపాలనం చేయు కార్యత వహించేవారు అంతేకాక, రాజ్యంలోనివారుకులపు ఉత్తమ శిక్షణ గలుపు మహత్తరమైన కార్యభారం వహించేవారు.

ఆర్యుల రాజ్యం నరభక్షకులైన రాక్షసులతో నిండిన అడవులతో పరివేష్టితమై వుండేది. అగస్త్యునిలాంటి ఋషులుకూడా తమ తపస్సు పరిసమాప్తికి ఇలాంటి వన్య ప్రదేశాలనే ఎన్నుకొన్నారు అక్కడి వన్య జాతులవారు వారిని ఎదిరించి ఎన్నో విధాల కష్టపెట్టడం ప్రారంభించారు. రాక్షసుల ఉత్పాతాల గూర్చిన సమాచారం రాజులకు అందజేయబడేది. ఈ రీతిగా అనార్య జాతుల సంహారం. ఆర్యుల రాజ్య విస్తారం జరిగినది.

ఆర్యుల రాజ్యాలలో వైదిక సంస్కృతిని పరిరక్షించు గౌరవం అరణ్యవాసులైన ఋషి మునులకే దక్కినది. ఈ ఋషులు ఏదో ఒక రాజ్యానికి సంబంధించినవారుగా కాక అన్ని రాజ్యాలలోను సమానంగా గౌరవింపబడేవారు. వీరి ఆశ్రమాలకు అన్ని రాజ్యాలకు చెందిన రాజులు వచ్చేవారు వీరుకూడా సమస్త రాజ్యములకు వెళ్ళి అక్కడ ధర్మ ప్రబోధం కావించేవారు. ఈ రీతిగా వీరు ఆర్య సంస్కృతిలో ఏకత్వము, అభిన్నత్వమును సాధించడంలో మహత్తరమైన కృషి సల్పారు. అనేక రాజ్యాల కింద విభజించబడిన ఆర్యావర్తమును ఈ ఋషి మునులే సౌహార్దం, సద్భావాలనే సూత్రాలతో బంధించ గలిగారు.

(సశేషం)

# రాగరేఖలు

(4 వ పేజీ తరువాయి)

అక్షతలను దేనికి? సుఖవార్తలు చెప్పుకొందాము. నీవు ఇక్కడ ఉంటున్నావా?"

"ఉంటే సంతోషపడుతావా?" అని తాను ప్రశ్నించాడు.

"ఎంతోసా? ఆ సంగతి నీకే తెలుసు. నీవు లేకపోతే ఇక్కడ ఒక్కపని జరగదు. బాబు నిన్ను పొసీయడు."

"మా నాన్న ఏమంటాడో? నిన్ననే ఆయన దగ్గర నుంచి మనిషి వచ్చాడు. చినబాబు ఉండమంటున్నాడు, మరేమి చేయమంటాడో కబురు చేయండని ఉత్తరం వ్రాసి పంపాను. మా నాన్న మూడు కాళ్ళ ముదుసలి. నన్ను వదలి ఆయన ఉండలేడు పైగా మా నాన్నకు నేను ఒక్కణ్ణే. మా అమ్మ ఎప్పుడో చచ్చిపోయింది. మాయింట మేమిద్దరమే. నేను లేకపోతే మా నాన్న ఒక్కడే బిక్కు బిక్కు మంటూ ఉంటాడు. అయితే నేను డబ్బు సంపాదించడం మా నాన్నకు ఇష్టం, అందువల్ల ఉండమంటాడనుకొంటాను. మా గ్రామానికి ఎన్నో వసతులు కల్పించాలని ఉన్నది. మా వాళ్ళంతా ఆ పూటకు పొయ్యరాజని నిడుపేదలు. సంపాదించినది తినటానికి చాలదు. తాను కన్ను మూసేలోగా వారికి ఒకదారి చూపించిపోవాలని ఆయన ఆశ. యువకులు వచ్చి చుట్టు ముట్టడిస్తున్నారు. అందువల్ల ఎంతో భయపడుతున్నాడు ఉన్నభూమి పరాక్రాంతం కానీకి నిలబెట్టాలని ఆయన తహతహ. చుట్టూ ఆలవ వేయించాలని చూస్తున్నాడు అయితే ఆ పని మా వాళ్లు చేయలేకపోతున్నారు. కాలమంతా ఉత్తరపోషణకే సరిపోతున్నది. ఇప్పుడు మా నాన్న బ్రతుకు కాపాడు కోసం నానాపాట్లు పడుతున్నాడు. ఎప్పుడైన మా ఊరు చూశావా?"

"లేదు. ఊరు పెద్దదా?" చిత్ర అడిగింది.

"లేదు. లేదు. మొత్తం ఏ ఇరవై ఇళ్ళో వుంటాయి. అని ఇళ్లుకాదు గుడిసెలు, తీగల నేత. ప్రక్కనే పూజామందిరం. దానికి ఆవల శ్మశానం."

"మీ ఊళ్ళో ఎంతమంది ఉంటారు"

"మొత్తం రెండువందలు. అయితే అందరూ ఉండరు. చాలమంది పనిపాటల కోసం దేశాలకు వెళ్లుకు పోతుంటారు. పొలం పనులు కాలువల త్రవ్వకం చూచుకొంటారు. అంత లేదనీ మరొక్కదా చూడవు."

చూచాను. సన్యాసినుల ఆరామంలో ఉండగా చూచాను. అప్పుడప్పుడు భిక్షువులు ఆ పేరలకు అన్నవస్త్రాలు దానం చేసేవారు. వారిలో ఎవరికీ అక్షరం ముక్కరాదు."

"అదే వచ్చిన చిక్కు. చదువుకోండిరా అని మా నాన్న నెత్తినోటికొట్టుకొని చెబుతుంటారు. వింటేగా. చదువు తిండి పెడుతుందా? గుడ్డ ఇస్తుందా? అంటాడు. ఆయన ఎప్పుడూ ఏదోసాయం చేస్తూనే ఉంటాడు, అయినా నిత్యదారిద్ర్యమే అంతమందిలోను వ్రాయను, చదువను నేర్చినవాడు ఒక్కడే. అదేమంటే తీరిక ఏదీ అంటాడు. అగోడు అలా ఉంది."

ఇంతకు ముందెన్నడు వారిద్దరు తమ సొంత విషయాలు చెప్పుకోలేదు.

"నా కష్టాలు కష్టాలుకావు. నీవి నిజమయిన కష్టాలు. మీ వాళ్ళకు లోద్దాలని ఉన్నది. మీ వూరు ఈ దాపులో ఉంటే చదువు నేర్పగలిగేదాన్ని. బిక్షువులు ఎప్పుడూ చెబుతుండేవారు, నిరక్షర కుక్షులకు చదువు చెప్పటంకంటె మరొక పుణ్య కార్యం లేదనేవారు. నేను మీ వాళ్ళకు చదువు చెప్పాలని ఉన్నది. ఇంతకూ నువ్విక్కడి ఉండటానికి మీ నాన్న ఒప్పుకోడనుకుంటాను" అని చిత్ర అన్నది.

"అలాగే కనిపిస్తున్నది."

"ఆయన ఒప్పుకొనకపోతే ఉండవుగా"

"ఎలా వుంటాను?"

"ఉండటం మంచిదికాదు." చిత్ర కన్నులవెంట అశ్రువులు జారాయి. ఇద్దరు ఒంటరులు కౌగిలిలో ఒదిగారు. "అయితే నాతో వచ్చివేస్తావన్నమాట" ఆమె తల ఊపింది. సరిగా ఆ సమయానికే శాంతమ్మ కేక పెట్టింది.

"ఈ దృశ్యం స్మరిస్తూ గుణవర్ధనుడు అలాగే పూలమొక్కల మాటున కూర్చున్నాడు. శాంత కొడుకు దగ్గరకు వచ్చి మాటాడి తిరిగి తన గదికివెళ్ళి గడియ వేసికోవటం అతడు విన్నాడు. వెంటనే ధర్మకీర్తివద్దకు వెళ్ళి మెల్లిగా 'బాబూ' అని పిలిచాడు.

"ఇస్. అలికిడి అవుతుంది. తెల్లవారు జామున పశువులకొట్టం వెనుక కలిసికొంటాను. ఇక్కడ మాటాడటం మంచిది కాదు" అని బాబు అన్నాడు.

"శాంతమ్మగా రెక్కడ?"

"గదిలో."

గుణవర్ధనుడు వెనుకకు తిరిగాడు.

(సశేషం)



నాగార్జునకొండ శిల్పం

# ఆకాశవాణి

## సోమవారం, జులై 16

(శక 1884 ఆషాఢ 25)

### విజయవాడ

357.1 మీ (840 కిలోసై)

ఉ॥ 6-30 సుప్రభాతం,

# భారత భూభాగంలో చైనా గస్తీ కేంద్రాలు

## ఇటీవల కొత్తగా తొమ్మిది నెలకొన్నట్టు ఇండియాప్రభుత్వం పంపిన లేఖలో వెల్లడి

న్యూఢిల్లీ, జులై 13—

చైనావారు ఇటీవలి కొద్దివారాలలో భారత భూభాగం లోపల లడఖ్ ప్రాంతంలో కొత్తగా తొమ్మిది గస్తీ కేంద్రాలను నెలకొల్పినట్టు ఇండియా ప్రభుత్వం చైనా రాయబారికి నిన్న అందజేసిన నిరసన లేఖలో వెల్లడించబడింది.

వీటిలో ఏడు కేంద్రాలు చిప్‌చాప్ నదీప్రాంతంలోను, ఒకటి చాంగ్‌చెన్‌మో లోయ ప్రాంతంలోను, ఒకటి స్పాన్‌గుర్ ప్రాంతంలోను ఏర్పాటు అయినట్టు ఈ నిరసన లేఖ తెలియజేసింది.

భారతీయ భూభాగంలో కొత్త కేంద్రాలను ఏర్పాటుచేసి చైనా మరొకసారి ఇండియా ప్రాదేశిక సమగ్రతను తీవ్రంగా ఉల్లంఘించినదని, భారతీయ గస్తీ కేంద్రాలను చైనాదళాలు చుట్టుముట్టడమే కాకుండా కవ్వింపు చర్యలను జరిపి ఉద్రిక్తతను అధికం చేస్తున్నవని, దీనివల్ల ఏ క్షణంలోనైనా సంఘర్షణ జరిగే అవకాశం వున్నదని ఈ లేఖలో తెలియజేశారు.

కొత్త సైనిక కేంద్రాలను ఏర్పాటుచేసినందుకు తీవ్రమైన నిరసన తెలియజేస్తూ, సరిహద్దులవద్ద ప్రతిష్టతిని నిర్వహింతగలమని చెప్పినా చైనా దురాక్రమణలను చేస్తూనే వున్నదని ఇండియా తెలియజేసింది.

ఉభయ దేశాల సత్సంబంధాలు, శాంతి పరిరక్షణల దృష్ట్యా భారతీయ భూభాగంనుంచి చైనా తన సేనలను ఉపసంహరించుకొని, సరిహద్దులలో శాంతి భద్రతలను నెలకొల్పాలని ఈ లేఖలో ఇండియా విజ్ఞప్తి చేసింది.

చైనా కొత్తగా నెలకొల్పిన సైనిక కేంద్రాలను గురించి వివరిస్తూ చిప్‌చాప్ నది ప్రాంతంలో ఏర్పాటయిన ఏడు కేంద్రాలు భారతీయ భూభాగంలోనేవున్నవని. 1956లో చైనా ప్రచురించిన దేశపటం రీత్యాకూడా ఈ ఏడు కొత్త కేంద్రాలు వున్న ప్రాంతం ఇండియాకు చెందినదేనని లేఖలో పేర్కొన్నారు.

చైనా నెలకొల్పిన ఏడు కేంద్రాలలో ఒకటి వారు ప్రచురించిన పటంలోని సరిహద్దు రేఖకు రెండున్నర మైళ్ళ తూర్పున (భారత భూభాగంలో) వుందని, రెండవది అంతర్జాతీయ సరిహద్దుకు నాలుగు మైళ్ళు దక్షిణంగా వుందని, మూడవది కూడా చైనా పటంలోని రేఖకు అరు మైళ్ళలో వుందని, నాలుగవది ఎనిమిదిమైళ్ళ దక్షిణంగా వుందని. అయిదారు కేంద్రాలు ఆ రేఖకు తొమ్మిది మైళ్ళ దూరంలో వున్నవని ఏడవది ఆ రేఖకు నైఋతి దిశగా 12 మైళ్ళలో వుందని ఇండియా తన లేఖలో వివరించింది.

చాంగ్‌చెన్‌మో లోయలో చైనా ఏర్పాటు చేసిన కొత్త సైనికకేంద్రం అంతర్జాతీయ సరిహద్దుకు పశ్చిమంగా 30 మైళ్ళ దూరంలో వుందని స్పాంగుర్ ప్రాంతంలోని కేంద్రం 12 మైళ్ళలో వుందని ఇండియా లేఖలో పేర్కొన్నారు.

1956లో చైనా ప్రచురించిన దేశపటం దృష్ట్యానైనా, చైనా కొత్త సైనిక కేంద్రాలు మొత్తం తొమ్మిదిఅయినా అవు భారత భూభాగంలోనే వున్నవని, పూర్తిగా తప్పుల తడకైన తమ పటంలో సూచించిన రేఖను కూడా దాటి చైనా సైనికులు ముందుకు రావడం పెకింగ్ రాజ్య విస్తరణ కాంక్షను వెల్లడిస్తున్నదని ఈ లేఖలో అన్నారు.

## గాల్వాన్ లోయ దిగువ భాగాలు

### తమకు చెందినవేనని చైనా బూకరింపు

పెకింగ్, జులై 13—చైనాకు వ్యతిరేక వాతావరణాన్ని సృష్టించడానికి వీలుగా, ఇండియా ఉద్దేశ్య పూర్వకంగానే సరిహద్దుల వద్ద సైనిక సంఘర్షణను రెచ్చగొడుతున్నదని పెకింగ్ నేడు ఆరోపించింది.

చైనా నేడు భారతీయ రాయబార కార్యాలయానికి రెండు నిరసన లేఖలను అందజేసింది. సాయుధ బలంద్వారా చైనా భూభాగాన్ని ఆక్రమించడానికి ఇండియా ప్రయత్నించడమే కాకుండా, సరిహద్దులవద్ద సాయుధ సంఘర్షణను రెచ్చగొడుతున్నదని ఈ లేఖలలో పేర్కొన్నారు.

చైనా విదేశాంగశాఖ ప్రతినిధి మేడమ్ కాంగ్‌పెంగ్ గాల్వాన్‌లోయలో ఇటీవల జరిగిన సంఘటనలకు సంబంధించిన ఈ రెండు లేఖల ప్రతులను నేడు పత్రికలకు విడుదల చేశారు.

ఇండియా చేసే వాదాలకు విరుద్ధంగా గాల్వాన్ లోయ దిగువ భాగాలు ఎల్లప్పుడు చైనాకు చెందినవేనని, జులై నాలుగవ తేదీకి ముందు భారతీయదళాలు ఆ ప్రాంతాన్ని ఆక్రమించుకొనలేదని ఆమె చెప్పింది.

ఏప్పుతో చెలగాటం పనికిరాదని, దాని వల్ల చేటులు కాగలవని ఇండియా ప్రభుత్వాన్ని హెచ్చరించాలని కాంగ్ పెంగ్ పేర్కొన్నట్టు నవచైనా వార్తా సంస్థ తెలియజేసింది.

ఇండియా సైన్యాలు తమ తర్యలవల్ల వాటి సవాలు చైనా తప్పని సరిగా ఎదుర్కొనవలసిన పరిస్థితిని కల్పిస్తున్నాయని ఆమె నిమర్శించారు.

జులై 6 వ తేదీన ఇండియా సైన్యాలు చైనాగస్తీ కేంద్రం దారిని దాటి గాల్వాన్ లోయలో బహిరంగ దురాక్రమణ జరిపి, చైనా సైనికులపై కవ్వింపు చర్యలు జరిపారని. భారత సైనికులు కవ్వింపు చర్యలు వెంటనే నిలిపివేసి ఆక్రమిత చైనా భూభాగం నుంచి వైదొలగాలని పెకింగ్ తన నిరసన పత్రంలో పేర్కొందని మేడమ్ కాంగ్ పెంగ్ పేర్కొన్నారు.

ఇండియా ప్రభుత్వం జులై 10 వ తేదీ లేఖలో గాల్వాన్ లోయ దిగువ భాగంలో ఇండియాకు ఇదివరకే గస్తీ కేంద్రంవుందని ఈ ప్రాంతం 1956 చైనా మ్యాప్‌లు సూచించిన చైనా సరిహద్దు రేఖకు ఇవతల వున్నట్టు పేర్కొందని, ఇది యథార్థం కాదని. గాల్వాన్ లోయ దిగువ భాగాలు అక్సాయ్ చిన్ ప్రాంతంలో భాగాలుకాబట్టి చైనా భూభాగమేనని ఆమె వాదించారు

1956 వ సంవత్సరం మ్యాప్‌లో ఈ భాగాలు చైనా ప్రాంతాలుగానే చూపబడ్డాయట.

గాల్వాన్‌లోయలో ఇండియా సైన్యాలచే దిగ్బంధమై వున్న చైనా గస్తీ కేంద్రానికి ఎనిమిది రోజులుగా కేంద్ర కార్యాలయంతో సంబంధాలు లేవని చైనా నిన్నటి విరసన పత్రంలో తెలియజేసిందని నవచైనా వార్తా సంస్థ పేర్కొంది.

జులై 11వ తేదీన ఇండియా హెలికాప్టర్లు సైనిక శక్తిని పెంపొందించడానికి ఆ ప్రాంతంలో బాగా కిందుగా ఎగిరాయని చైనా ఆరోపించింది.

## అసెంబ్లీలో ప్రశ్నలు వేసే పద్ధతి

### సభ్యుల సూచనలకు స్పీకర్ అంగీకారం

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, జులై 13— అనుబంధ ప్రశ్నలు వేయదలచిన సభ్యులు సభాపతికి కనబడే విధంగా నిలబడవచ్చునా? లేదా? అనే సమస్య నేడు అసెంబ్లీ సమావేశంలో ప్రస్తావించబడింది.

ఇందు నిమిత్తం సభ్యులు తమ స్థానాల నుంచి లేచి నిలబడ నవసరం లేదని, చేతులు పైకి యెత్తితే చాలునని స్పీకర్ శ్రీ బి. వి. సుబ్బారెడ్డి సూచించారు.

శ్రీ తెన్నేటి విశ్వనాథం మాట్లాడుతూ, చేతులు యెత్తడం కంటే, లేచి నిలబడడమే మంచి పద్ధతిగా తాను భావిస్తున్నానని చెప్పారు.

శ్రీ తెన్నేటి సూచనను, శ్రీ వావిలాల సమర్థిస్తూ, సభ్యులు తమ స్థానాల నుంచి లేచి నిలబడడమే పార్లమెంటరీ సంప్రదాయమని అన్నారు.

ఇంతలో ఆర్థిక మంత్రి జోక్యం చేసుకుని, మాజీ స్పీకర్ స్వర్గీయ కాళేశ్వరరావు గారు సభ్యులు తమ స్థానాల నుంచి లేచినిలబడే ఉత్తమ సంప్రదాయాన్ని అనుసరించారని చెప్పారు.

సభ్యుల సూచనలకు స్పీకర్ శ్రీ సుబ్బారెడ్డి అంగీకరించి, వారి సూచనలనే తాను కూడా అనుసరించ గలనని చెప్పారు.

## ప్రధాని నెహ్రూ

### అక్టోబర్ 13 న సింహళం పర్యటన

కొలంబో, జులై 13—కొలంబో సమీపంలోని నవిన్నాలో ఆయుర్వేదిక్ పరిశోధనా సంస్థకు ప్రారంభోత్సవం చేసే నిమిత్తం అక్టోబర్ 13 వ తేదీన సింహళానికి రావడానికి ప్రధాని నెహ్రూ అనుమతించారని ఆరోగ్యశాఖామంత్రి శ్రీ ఏ. పి. జయసూర్యనే డిక్కడ ప్రకటించారు.

ప్రధాని నెహ్రూ సింహళంలో ఒకటి, రెండు రోజులు మాత్రమే వుంటారని ఆయన అన్నారు.

సెప్టెంబర్‌లో లండన్‌లో జరిగే కామన్‌వెల్త్ రాజ్యాల ప్రధానుల మహాసభలో పాల్గొన్న తర్వాత ఘనా, నైజీరియాలను ప్రధాని నెహ్రూ సందర్శించవలసి వున్నందున ఆ నెలలో సింహళం రావడానికి ఆయనకు వీలుపడదని శ్రీ జయసూర్య చెప్పారు.

ప్రధాని నెహ్రూ ప్రారంభోత్సవంచేసే పరిశోధనా సంస్థకు స్వర్గీయ బండారునాయకే పేరు పెడతారు ఈ సంస్థ ఇండియాకు చెందిన డాక్టర్ బలదేవ్‌శర్మ ఆజమాయిషీలో వుంటుంది.

## డచ్ నాయకులతో శ్రీ మురార్జీ చర్చలు

### సమష్టి మార్కెట్‌లో బ్రిటన్ చేరికపట్ల ఆందోళన

హేగ్, జులై 13—ఇండియా ఆర్థిక మంత్రి శ్రీ మురార్జీ దేశాయ్ నిన్న ఇక్కడ డచ్ ప్రభుత్వ నాయకులతో చర్చలు జరిపారు.

సమష్టిమార్కెట్‌లో బ్రిటన్ చేరితే, ఇండియా ఎగుమతులకు దెబ్బతగల వచ్చునన్న ఆందోళనను ఆయన ఈ సందర్భంలో వ్యక్తం చేసినట్టు విశ్వసనీయమైన వర్గాల ద్వారా తెలియవచ్చింది.

సమష్టి మార్కెట్‌లో బ్రిటన్ చేరితే, ఆ మార్కెట్‌లోని సభ్యరాజ్యాలకు ఇండియా చేసే ఎగుమతులకు గ్యారంటీలివ్వడం వాంఛనీయమని ఆయన పేర్కొన్నారట.

సమష్టి మార్కెట్‌లో హాలెండ్ సభ్యరాజ్యం. అంతేకాక, పరిశ్రమల మయమైన ఈదేశం "ఎయిడ్ ఇండియాక్లబ్"లో కూడా సభ్యరాజ్యం.

డచ్ ప్రధాని డాక్టర్ జాన్ డిర్క్వే విదేశాంగ మంత్రి లూన్స్, ఆర్థిక మంత్రి లూన్స్‌లతో శ్రీ మురార్జీ దేశాయ్ జరిపిన చర్చలలో హాలెండ్‌లో ఇండియా రాయబారి శ్రీ ఆర్. కె. టాండన్, ఆర్థికశాఖ కార్యదర్శి శ్రీ ఎల్. కె. ఝా, బ్రిస్సెల్స్‌లో ఇండియా రాయబారి శ్రీ కె. బి. లాల్ కూడా పాల్గొన్నారు.

నూలు, రసాయన పదార్థాలు, యంత్రాలు వాటి పరికరాలు, విద్యుచ్ఛక్తి సామగ్రి మొదలైనవాటిని ఇండియాకు హాలెండ్ ఎగుమతి చేస్తున్నది.

పోతే జనపనార, కాఫీ, తేయాకు, పొగాకు, వస్త్రాలు మొదలైన వాటిని హాలెండ్‌కు ఇండియా ఎగుమతి చేస్తున్నది.

## శ్రీ మురార్జీ దేశాయ్ బాన్ ఆగమనం

బాన్, జులై 13—ఇండియా ఆర్థిక మంత్రి శ్రీ మురార్జీ దేశాయ్ జెనీవానుంచి నేడు విమానంలో ఇక్కడికి వచ్చారు.

ఇక్కడ వుండే నాలుగు రోజులలోను ఆయన ఆర్థిక విషయాలపై పశ్చిమ జర్మనీ ప్రభుత్వ నాయకులతోను, బ్యాంకర్లతోను చర్చలు జరుపుతారు.

పాకిస్తాన్‌లోని రాజకీయ వేత్తలందరూ భావి రాజకీయ పార్టీలలో సభ్యులుగా వుండడానికి అంగీకరించాలని తూర్పు పాకిస్తాన్ గవర్నర్ సత్యు లోకడు కోరారు.

# "వసుధైక ప్రభుత్వం స్థాపనకు కృషి చేయాలి"

## హైదరాబాద్ సభలో రాష్ట్రపతి ఉద్ఘాటన

హైదరాబాద్, జులై 13—

ప్రపంచంలో శాంతి, సౌభాగ్యాలు వర్ధిల్లాలన్న లక్ష్యాన్ని సాధించడానికి వసుధైక ప్రభుత్వం ఏర్పడడం అవసరమని రాష్ట్రపతి డాక్టర్ రాధాకృష్ణన్ నేడిక్కడ చెప్పారు.

ఆంధ్రప్రదేశ్ హైకోర్టు న్యాయవాదుల సంఘంవారు సమర్పించిన స్వాగత పత్రానికి డాక్టర్ రాధాకృష్ణన్ సమాధానమిస్తూ స్థానికంగా ప్రయివేటు సైన్యాలను వివిధ దేశాలు ఎలా రద్దుచేసినవో, అలాగే ప్రపంచ రాజ్యాలన్నీ తమ జాతీయ సైన్యాలను ఉపసంహరించుకొని, అంతర్జాతీయ న్యాయసూత్రానికి కట్టుబడివుండే అంతర్జాతీయ సైన్యాన్ని ఏర్పాటు చేయాలని అన్నారు.

నేటి ప్రపంచంలోని ప్రజలందరూ సమైక్యం కావడానికి నిరాయుధీకరణ అవసరమని కొందరంటున్నారని, మానవ సమాజం పరిణతి చెందడానికి మూడు దశలు వున్నాయని మొదటిది ఆటవిక దశని, రెండవది శక్తుల్ద్వారా పరిపాలన జరిగే దశని మూడవది ప్రేమతో పరిపాలన జరిగేదని ఆయన చెప్పారు.

## పాథెట్‌లావో దళాలపై లావోస్ మితవాద సైనిక దాడి

మాస్కో, జులై 13 — లావోషియన్ మితవాద వర్గం దళాలు పాథెట్ లావో సైన్యాలపై దాడి జరిపాయని, పాథెట్‌లావో రేడియో తెలియజేసినట్టు టాస్ వార్తా సంస్థ నేడు ప్రకటించింది.

గత శనివారంనాడు మితవాద దళాలు క్వియాంగ్ - కువాంగ్ రాష్ట్రంలోనికి అక్రమంగా ప్రవేశించాయని, వారి విమానాలు పాథెట్‌లావో దళాలపై బాంబుల వర్షాన్ని కురిపించాయని టాస్ పేర్కొన్నది.

## న్యూయార్క్ కాటన్

న్యూయార్క్, జులై 13—

| | | |
|---|---|---|
| ఓపెనింగ్ | ... | 33 92 |
| క్లోజింగ్ | ... | 33.92 |

# గోవాలో వ్యవసాయం, పరిశ్రమల అభివృద్ధి

## దాని ఆర్థిక స్థితిని మెరుగుపరచడానికి అవసరమని లఘు పరిశ్రమల సంస్థ సూచన

న్యూఢిల్లీ, జులై 13—

ఆర్థికంగా గోవాను పటిష్ఠం చేయడానికి అక్కడ భారీ, లఘు పరిశ్రమలను ప్రారంభించాలని, వ్యవసాయాన్ని అభివృద్ధి చేయాలని, పారిశ్రామిక ఆర్థిక సహాయాన్ని, బ్యాంకింగ్ సౌకర్యాలను కల్పించాలని కేంద్ర లఘు పరిశ్రమల సంస్థ సిఫారసు చేసింది.

గోవా పరిపాలనా వ్యవస్థ కోరికపై లఘు పరిశ్రమల సంస్థ బృందం ఒకటి గోవాలో పర్యటించి, పరిశీలనలు జరిపి ఈ సిఫారసులను చేసింది.

పోర్చుగీసు పాలనలో సరియైన అజమాయిషీ లేక గోవా ఆర్థికవిధానం బాగా దెబ్బతిన్నదని ఆక్కడి సహజ సంపదలన్నీ ఎగుమతి చేయబడేవని, విద్యుచ్ఛక్తి లేకపోవడంవల్ల, సరియైన నిర్వహణ లేకపోవడంవల్ల ఆక్కడి పరిశ్రమలు అభివృద్ధి చెందలేదని ఈబృందం అభిప్రాయం పడింది.

మార్గోవాలో సాంకేతిక సిబ్బంది శిక్షణ కేంద్రాన్ని, గోవాలో పరిశ్రమల శాఖను ఏర్పాటు చేయాలని ఈ బృందం సూచించింది.

కోయనా ప్రాజెక్టునుంచి గోవాకు విద్యుచ్ఛక్తిని సరఫరా చేయవచ్చునని, ప్రస్తుతం గోవాలో వున్న విద్యుచ్ఛక్తి రేట్లు పారిశ్రామికాభివృద్ధికి ఆటంకంగా వున్నవని బృందం తెలియజేసింది.

దుక్కిఇనుము ఫర్నేసులను, ఔషధాలు, వెల్డింగ్ ఎలక్ట్రోడ్‌ల ఉత్పత్తి కర్మాగారాలను, గడియారాలు, కీటొమ్మలు ఉత్పత్తి కేంద్రాలను గోవాలో నెలకొల్పవచ్చునని కూడా పరిశీలక బృందం సూచించింది.

బియ్యం, వండ్ల ఉత్పత్తిని పెంపొందించడానికి తక్షణ చర్యలను తీసుకొనాలని గోవా, దయ్యూ, డామన్‌లలోని ఖనిజాల త్రవ్వకానికి భారతీయ భూగర్భ పరిశోధన సంస్థ శాఖను, గనుల బ్యూరోను అక్కడ నెలకొల్పాలని బృందం సిఫారసు చేసింది.

గోవాలోని గనుల యజమానులు ఏ విధమైన రాయల్టీని చెల్లించడం లేదని, వనిగంటలపై కంట్రోల్ లేదని బృందం తెలియజేసింది.

గోవాలో వండ్లను విల్వచేయడానికి అవసరమైన సహాయాన్ని చేయాలని, జీడి గింజల పెంకునుంచి నూనెను ఉత్పత్తి చేయాలని బృందం సూచించింది.

## దామోదర లోయలో భూసార పరిరక్షణ

### కేంద్రంచే 2.50 కోట్ల మంజూరు

అర్రా, జులై 13 —తృతీయ ప్రణాళికాలంలో దామోదర లోయలోను, మోరక్షీ లోయలోను భూసార పరిరక్షణకు, ఆడవుల పెంపకానికి భారతప్రభుత్వం రెండున్నర కోట్ల రూపాయిలను మంజూరు చేసినదని కేంద్ర ఆహార, వ్యవసాయశాఖ స్టేట్‌మంత్రి డాక్టర్ రామ్ సుభాగ్‌సింగ్ నేడిక్కడ వెల్లడించారు.

బీహారులోని పదహారువందల ఎకరాలలో ఆడవులను పెంచడానికి కేంద్రం 3.2 లక్షల రూపాయలను కేటాయించినదని ఆయన అన్నారు.

## సరిహద్దులలో పాక్ సిపాయి అరెస్టు

### భారతీయుని అపహరణకు ప్రయత్నించాడట

కలకత్తా, జులై 14—పశ్చిమ బెంగాల్‌లోని 24 పరగణాల జిల్లా బాడురియా పోలీసు స్టేషన్ ప్రాంతంలో ఒక భారతీయుని అపహరించడానికి ప్రయత్నించగా ఒక పాకిస్తాన్ జాతీయుని, భారత సరిహద్దు పోలీసులు అరెస్టు చేసినట్టు విశ్వసనీయ వర్గాలు ఇక్కడ తెలియ వచ్చింది.

ఆ పాకిస్తాన్ జాతీయుడు సరిహద్దు దాటి భారత భూభాగంలో ప్రవేశించాడు.

తాను తూర్పు పాకిస్తాన్ రైఫిల్స్ దళానికి చెందిన సిపాయిని అని అతడు తెలియజేశారు.

## డచ్చి నిర్బంధంలోని ఇండొనీసియన్ల విడుదల

### పియా వార్తా సంస్థ ప్రకటన

జకర్తా, జులై 13—పశ్చిమ ఇరియన్‌లోని తానామెరాలో డచ్చివారి నిర్బంధంలో వున్న అనేకమంది ఇండొనీసియన్ వలంటీర్లను స్థానిక ప్రజలు జైలుపై దాడిజరిపి విడిపించారని పియా వార్తా సంస్థ నేడు ప్రకటించింది. అయితే డచ్చి నిర్బంధంలో వున్నవారిని ఇండొనీసియా పారాట్రూప్ సైనికులు విడిపించారని జకర్తా రేడియో వెల్లడించింది.

ఇండొనీసియన్‌లను డచ్చివారు చిత్రహింస పెట్టారని పశ్చిమ ఇరియన్ యువకులలోని విప్లవ శక్తిని అణగద్రొక్కడానికి డచ్చివారు అమానుష చర్యలను జరుపుతున్నారని పియా వార్తా సంస్థ ఆరోపించింది.

పాట్నా, జులై 13— దిహెంగ్ లైరాగ్ని యాలమధ్య బాగ్మతి నది వరదలవల్ల దెబ్బతిన్న రైలుపంతెనను భాగుచేశారని, ప్రస్తుతం ఆ లైనులో రైళ్ళు యథాక్రమంగా నడుస్తున్నవని ఇక్కడకు అందినవార్తలు తెలియజేస్తున్నవి. అయితే ఈ పంతెనమీదుగా వగలు మాత్రమే రైళ్ళ రాకపోకలు జరుగుతున్నవి.

# అస్పృశ్యతా నివారణకు మరింత తీవ్ర కృషి

## అవసరమని అసెంబ్లీలో పలువురి సూచన

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి) హైదరాబాద్, జులై 13—

అస్పృశ్యతను నివారించడానికి మరింత తీవ్రకృషి అవసరమని నేడు ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీలో పలువురు సభ్యులు సూచించారు

సాంఘిక సంక్షేమశాఖ పద్దుపై నేడు అసెంబ్లీలో జరిగిన చర్చలో శ్రీమతి బి. దుర్గిజీదేవి (కాంగ్రెస్) హరిజనుల కోసం ఉద్దేశించిన ప్రయివేటు హాస్టల్సు పనిచేసే తీరును విమర్శించి, వాటిని ప్రభుత్వం చక్కదిద్దుకొనాలని సూచించారు.

షెడ్యూల్డు తరగతుల, షెడ్యూల్డు జాతుల ఆర్థిక సహాయసంస్థ నిర్వహణ తీరును శ్రీ తెన్నేటి విశ్వనాథం విమర్శిస్తూ ఈ సంస్థలో షెడ్యూల్డు జాతులవారు వాటాదార్లుగా వుండాలని సూచించారు.

కాఫీతోటల పెంపకాన్ని విస్తృత ప్రాతిపదికపై సాగించాలని ఆయన కోరారు.

శ్రీ జి. సి. కొండయ్య (కాంగ్రెస్) ఆర్థిక స్తోమతనుబట్టి పెనుకబడిన తనాన్ని నిర్ణయించాలన్న ముఖ్యమంత్రి సూచనను గురించి ప్రస్తావిస్తూ ఇది మంచి అభిప్రాయమేనని. అయితే ఇంకా ఇందుకు తగిన సమయం రాలేదని అన్నారు.

హరిజన సంక్షేమానికి కేటాయించిన సొమ్ము దుర్వినియోగం కాకుండా చూడాలని ఆయన చెప్పాడు.

శ్రీవావిలాల గోపాలకృష్ణయ్య తన వసంగంలో పొరపాటున ఒక హరిజనుడు ముఖ్యమంత్రి అయితే అగ్రజాతులవారు ఎంతో కలవర పడ్తారన్నారు.

హాస్టల్సు అన్నిటిలోను నూటికి 40 వంతుల స్థానాలను హరిజనులకు కేటాయించాలని, ఇలా చేస్తే జాతీయ సమైక్యానికి దోహదం చేకూరగలదని అన్నారు.

ముఖ్యమంత్రి ప్రతిపాదనను అవరించి దానికి తగిన సమయం ఇంకా రాలేదన్నారు

కొందజాతి ప్రజలను మధ్యవారు మోసపుచ్చుతున్నారని శ్రీమతి రోడా మిస్త్రీ (కాంగ్రెస్) చెప్పారు.

హరిజనులకు కేటాయించిన నిధులు దుర్వినియోగ మవుతున్నవని శ్రీ బి. నాగభూషణరావు ఫిర్యాదు చేశారు.

ముఖ్యమంత్రి ప్రతిపాదనను సుల్తాన్ సలాహుద్దీన్ బలపరచారు.

అస్పృశ్యతా నివారణకు మరింత తీవ్రకృషి అవసరమని శ్రీ జి. సూర్యనారాయణ (కాంగ్రెస్) సూచించారు.

షెడ్యూల్డు జాతులకు ప్రత్యేకంగా ఒక డైరెక్టరేట్‌ను ఏర్పాటు చేయాలని శ్రీ జి. వెంకటేశ్వర్లు (కాంగ్రెస్) కోరారు.

వెనుకబడిన తరగతులవారిని మధ్యవారు మోసపుచ్చుతున్నారని శ్రీ కె. బుచ్చయ్య (ఇండిపెండెంటు) ఆరోపించారు.

కాంగ్రెస్ సభ్యుడు శ్రీ జి. కామయ్య ముఖ్యమంత్రి సూచనకు హర్షం వెలిబుచ్చుతూనే హరిజనులకు కేటాయించిన సొమ్మును ఇతరత్రా వినియోగించరాదని కోరారు.

అస్పృశ్యతా నివారణకోసం ప్రచారకులనునియమించాలని ఆయన సూచించారు.

ప్రతిపక్ష నాయకుడు శ్రీ సుందరయ్య తర్వాత మాగింపజేస్తూ జాతీయ సమైక్యాన్ని సాధించాలన్న ముఖ్యమంత్రి ఆందోళనను తాను అవగాహన చేసుకొన్నానని, అయినా రాష్ట్ర ఆర్థిక పరిస్థితిని దృష్టిలో పెట్టుకొని వ్యవహరించ వలసి వున్నదని అన్నారు.

ఇప్పటి ఆర్థిక పరిస్థితిలో అందరకు సరిపడేటంత ఎక్కువసొమ్మును కేటాయించడం సాధ్యం కాదని, ఇప్పుడున్న కేటాయింపునే అందరు పేదవారలకంటే హరిజనులకు మిగిలేది చాలా తక్కువగా వుంటుందని ఆయన అన్నారు.

బీదవారందరి స్థితిగతులను మెరుగుపరచవలసి వున్నమాట వాస్తవమే అయినా, హరిజనులు అందరికంటె తక్కువ స్థితిలో వున్నందున వారికి ప్రాధాన్యం ఇవ్వడం జరిగివచన్నారు.

హరిజనుల అభ్యున్నతికోసం ప్రభుత్వం గత పదహేను సంవత్సరాలుగా చాలా విశాల కృషి చేస్తున్న మాట వాస్తవమేనని తాడా ఆయన తెలిపారు. అయినా దీనివల్ల సమస్య పూర్తిగా పరిష్కారం కాలేదని ఆయన తెలియుతూ ద్వితీయ ప్రణాళికా కాలంలో వారికి 22 వేల నివేశన స్థలాలు మాత్రమే కేటాయింత బడిన వన్నారు.

ఈ పరిస్థితిలో హరిజన లందరకు కనీస సౌకర్యాలు కలిగిందడానికి ఎంతకాలం పట్టగలదో తనకు తెలియడం లేదన్నారు.

## శ్రీ జయప్రకాశ్ లండన్ పయనం

పాట్నా, జులై 14—సర్వోదయ నాయకుడు, ప్రపంచ శాంతి దళం సంయుక్త అధ్యక్షుడు అయిన శ్రీ జయప్రకాశ్‌నారాయణ్ జులై 28 వ తేదీన ఢిల్లీనుంచి విమానంలో లండన్ వెడతారు. ఆయన జులై 29 వ తేదీనుంచి ఆగస్టు రెండవ తేదీవరకు లండన్‌లో జరుగనున్న ప్రపంచ శాంతిదళం కేంద్ర మండలి సమావేశంలో పాల్గొంటాడు.

ఈ మండలిలో ఇతర భారత సభ్యులైన శ్రీ నారాయణ్ పెంటవెడతారని భావి స్తున్నారు.

## బ్రిటిష్ మంత్రివర్గంలో మార్పులు

### ప్రధాని మాక్మిలన్ ప్రకటన

లండన్, జులై 13 —బ్రిటిష్ ప్రధాని శ్రీ హెరాల్డ్ మాక్మిలన్ నేడు తన మంత్రివర్గంలో చేసిన మార్పులను ప్రకటించారు.

ఈ మార్పుల రీత్యా ఇప్పటివరకు ఆర్థిక మంత్రిగా వున్న శ్రీ సెల్విన్ లాయిడ్ మంత్రివర్గంనుంచి తొలగుతారు. హోం మంత్రి శ్రీ ఆర్. ఏ. బట్లర్ విదేశాంగశాఖ మొదటి మంత్రి వదవిని నిర్వహిస్తారు.

బ్రిటిష్ మంత్రివర్గంలో ప్రస్తుతం జరిగిన ఈ మార్పులవల్ల ఏడుగురు మంత్రులు తమ వదవులనుంచి వైదొలగుతారు.

ఇప్పటి వరకు వలసల మంత్రిగా పని చేసిన శ్రీ రెజినాల్డ్ మాడ్లింగ్‌ను ఆర్థిక మంత్రిగాను, ఆర్థిక మంత్రికి ప్రధాన కార్యదర్శిగా పనిచేసిన శ్రీ హెన్రీ బ్రూక్‌ను హోం మంత్రిగాను నియమించారు.

ప్రస్తుత మార్పులవల్ల మంత్రిపదవిని కోల్పోయిన మిగిలిన ఆరుగురు వీరు.

లార్డ్‌ఛాన్సలర్ వైకౌంట్ కిల్‌మూయర్, రక్షణమంత్రి హెరాల్డ్ వాట్కిన్‌సన్, విద్యామంత్రి సర్ డేవిడ్ ఎక్లెస్, స్కాట్‌లాండ్ వ్యవహారాలమంత్రి జాన్ మాక్‌లే, స్థానికపరిపాలనమంత్రి డాక్టర్ చార్లెస్‌హిల్, పోర్టుఫోలియోలేని మంత్రి లార్డ్ మిల్స్.

ఈ మార్పులలో చెప్పుకొనదగు ముఖ్య విషయం కామన్వెల్త్ వలస వ్యవహారాల మంత్రి వదవులను ఒకటిగా చేయడం. ఈ శాఖను డంకన్ శాండిస్‌కు ఇచ్చారు

ఆర్. ఏ. బట్లర్ ఉపప్రధానిగా వ్యవహరిస్తారని ప్రకటించారు. ప్రధాని మాక్మిలన్ ఉపప్రధానిని అధికార పూర్వకంగా పేర్కొనడం ఇదే మొదటిసారి.

ప్రధాని మాక్మిలన్ చేసిన ముఖ్య మార్పులు ఇవి:

మొదటి మంత్రి, ఉప ప్రధాని-ఆర్. ఏ. బట్లర్ (ఇదివరకు హోం మంత్రిగా వుండేవారు)

కామన్వెల్త్, వలస వ్యవహారాల మంత్రి డంకన్ శాండిస్ (ఇదివరకు కామన్వెల్త్ వ్యవహారాల మంత్రిగా వుండేవారు).

ఆర్థిక మంత్రి, రెజినాల్డ్ మాడ్లింగ్ (గతంలో వలసమంత్రి).

హోం మంత్రి- హెన్రీ బ్రూక్ (ఇదివరలో ఆర్థికశాఖ ప్రధాన కార్యదర్శి).

రక్షణమంత్రి- పీటర్ థార్నీక్రాఫ్ట్ (ఇదివరలో విమానయాన మంత్రి). లార్డ్ చాన్సలర్-సర్ రెజినాల్డ్ మన్నింహంబట్లర్ (ఇదివరకు అటార్నీ జనరల్‌గా వుండేవారు).

విద్యామంత్రి- సర్ ఎడ్వర్డు బోయిల్ (ఇదివరలో ఆర్థికశాఖలో కార్యదర్శి).

ఆర్థికశాఖ ప్రధాన కార్యదర్శి- జాన్ బాయిడ్ కార్పెంటర్ (ఇదివరలో పెన్షన్స్ మంత్రి)

గృహ నిర్మాణం, స్థానిక పరిపాలన, వెల్ వ్యవహారాలమంత్రి- సర్ కేథ్ జోసెఫ్.

పోర్టుఫోలియోలేని మంత్రి (సమాచారం) విలియమ్ డీడెస్.

ఆరోగ్య మంత్రిత్వశాఖ ప్రతిపత్తిని కాబినెట్‌హోదాకు పెంచి ఇదివరకటి మంత్రి పాలర్‌ను అదే వదవిలో తిరిగి నియమించారు.

## జనరల్ ఎన్నికలు జరపాలని గెయిట్‌స్కెల్ విజ్ఞప్తి

బ్రిటిష్ మంత్రి వర్గంలో మార్పులపై లేబర్‌పార్టీ నాయకుడు శ్రీ హూగ్‌గెయిట్‌స్కెల్ రాత్రి వ్యాఖ్యానిస్తూ జనరల్ ఎన్నికలు జరపాలని కోరారు.

శ్రీమతి అరాదేవిగార్లు కూడా ఈ మార్పులు ప్రస్తుత ప్రభుత్వం ఘోరంగా విఫలమైనట్లు సూచిస్తున్నవని. దీనికి మంత్రివర్గ సభ్యులందరు బాధ్యులని, అందుచేత వారందరినీ వదవుల నుంచి తొలగించవలసిందని ఆయన అన్నారు.

మంత్రివర్గంలో మార్పులు చేయడంకంటే ప్రధాని మాక్మిలన్ రాజీనామాచేసి, ప్రజలకు కొత్త ప్రభుత్వాన్ని ఎన్నుకొనే అవకాశం కల్పించవలసిందని గెయిట్ స్కెల్, తన్నాటించారు.

## డామన్‌లో భూస్వాముల యాజమాన్యం రద్దు

### రాష్ట్రపతి ఉత్తరువు

న్యూఢిల్లీ, జులై 13—డామన్‌లోని భూస్వాముల యాజమాన్యపు హక్కులను భారత రాష్ట్రపతి నేటి నుంచి రద్దుచేశారు.

జులై 13వ తేదీగల అత్యవసరపు గెజెట్‌లో ప్రచురించిన 1962 డామన్ రెగ్యులేషన్ ప్రకటనలో యాజమాన్యపు హక్కులు రద్దయిన భూస్వాములకు నష్టపరిహారాన్

# తృతీయ ప్రణాళికలో టెలివిజన్ కేంద్రాలు

## పెద్ద నగరాలలో స్థాపించడాన్ని గురించి పరిశీలిస్తున్నట్టు డాక్టర్ గోపాలరెడ్డి ప్రకటన

బొంబాయి, జులై 14—

తృతీయ ప్రణాళికాకాలంలో పెద్ద నగరాలలో టెలివిజన్ కేంద్రాలను స్థాపించే విషయమై కేంద్ర ప్రభుత్వం పరిశీలిస్తున్నదని కేంద్ర రేడియో, సమాచారశాఖ మంత్రి డాక్టర్ బెజవాడ గోపాలరెడ్డి నిన్న ఇక్కడ వెల్లడించారు.

అంతర్జాతీయ క్లబ్‌వారు తనకిచ్చిన గౌరవార్థం చేసిన విందులో ప్రసంగిస్తూ మొదటి టెలివిజన్ కేంద్రాన్ని బొంబాయిలోనే స్థాపించవచ్చునని ఆయన తెలియజేశారు.

ఈ కేంద్రాల స్థాపనలో తోడ్పడడానికి జపాన్, బ్రిటన్, మరికొన్ని విదేశాలు తమ సంసిద్ధతను తెలియజేసినవని మంత్రి చెప్పారు.

దేశంలో 24 లక్షల రేడియోలు కలవని, వార్తా పత్రికలకు 50 లక్షల మంది పాఠకులు వున్నారని శ్రీ గోపాలరెడ్డి తెలియజేశారు.

ఇండియావంటి ప్రజాస్వామ్య దేశంలో ప్రజలను, విజ్ఞానవంతులను చేయడానికి రేడియో, చలనచిత్రాలు ముఖ్యమైన సాధనాలని ఆయన ఉద్ఘాటించారు.

ఈ సాధనాలద్వారా ప్రజలకు మరింత సేవ జరగగలదని ఆయన హామీ ఇచ్చారు.

కేంద్ర రేడియో సమాచార శాఖ మంత్రి శ్రీ గోపాలరెడ్డి, ఉపమంత్రి శ్యామ్‌నాథ్‌లకు అంతర్జాతీయ క్లబ్ అధ్యక్షుడు కేంద్ర ఆహార వ్యవసాయ శాఖ మంత్రి అయిన శ్రీ ఎస్. కె. పాటిల్ స్వాగతం చెప్పారు.

ప్రెసిడెంట్ డాక్టర్ రాధాకృష్ణన్ హైదరాబాద్‌లో జులై 13వ తేదీన ఆంధ్రప్రదేశ్ హైకోర్టు న్యాయవాదుల సంఘ సభ్యుల సమావేశంలో ప్రసంగిస్తున్నప్పటి చిత్రం

## "ముద్రణ కూడా ఒక కళే"

### దీన్ని అభివృద్ధి చేయాలని శ్రీ గోపాలరెడ్డి ప్రసంగం

బొంబాయి, జులై 14—ముద్రణ అనేది ఒక కళ అని, దాన్ని ఉత్తమంగా నిర్వహించాలని కేంద్ర సమాచారశాఖ మంత్రి డాక్టర్ బెజవాడ గోపాలరెడ్డి నిన్న ఇక్కడ అన్నారు.

ఉత్తమ ముద్రణాపరిశ్రమ, దేశాభివృద్ధికి, నాగరకతకు చిహ్నమని ఆయన అన్నారు.

ఇండియాలో ముద్రణ పరిశ్రమకు ఉజ్వల భవిష్యత్తు కలదని ఆయన చెబుతూ ఉత్తమ ముద్రణకు బహుమతులిచ్చే పద్ధతిని ప్రవేశపెట్టడం ద్వారా తమశాఖ ఈ పరిశ్రమలోని వారికి ఒకవిధమైన ప్రోత్సాహం కల్పించిందని పేర్కొన్నారు.

విజ్ఞానసర్వస్వాలు, నిఘంటువులు, పాఠ్యగ్రంథాలు మొదలైన వాటిని ఇతోధికంగా మాత్రం ముద్రించాలని ఆయన ముద్రాపకులకు విజ్ఞప్తి చేశారు.

అఖిలభారత ముద్రాపకుల సమాఖ్య ఆధ్వర్యాన జరిగిన సభలో శ్రీ గోపాలరెడ్డి ప్రసంగించారు.

సమాఖ్య అధ్యక్షుడు శ్రీ జి. యు. మెహతా స్వాగతం చెప్పారు.

## రాష్ట్రంలో నీటి పారుదల సౌకర్యాల అభివృద్ధి

### కడెం ఆనకట్ట పనుల సమాప్తి

హైదరాబాద్ జులై 14 — కడెం ప్రాజెక్టుకు సంబంధించిన సివిల్‌వర్కు పూర్తి అయ్యాయి. ఇకతలుపులు మాత్రమే బిగించవలసి ఉంది. వచ్చే సంవత్సరంనుంచి దానికింద సాగయోగ్య భూములకు నీటి సరఫరా చేస్తారు.

### సైఫన్ మరమ్మతులు

మైసూరు ప్రాంతంలో ఉన్న రాజోలి బండ డైవర్షన్ కెనాల్ సైఫన్ ఇటీవల చెడిపోయింది. దానిని బాగుచేయడం సకాలంలోనే జరిగింది. ఇందుకు కావలసిన ఉక్కు తదితర పరికరాలను ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం వెంటనే మైసూర్ ప్రభుత్వానికి అందజేసింది.

### వరంగల్లుజిల్లాలో కాల్వలు

వరంగల్లు జిల్లాలోని పాకాల, రామప్ప, లంకపరంచెరువుల కింద 20 వేల ఎకరాలు సాగు కావలసి ఉంది. కాని ప్రస్తుతం 18 వేల ఎకరాలు మాత్రమే సాగవుతున్నది. ఇక్కడి కాలువలను బాగుచేయడానికి ఆయా ప్రాంతాలను సర్వేచేయడం పూర్తి అయినది. కాలువల బాగుచేయడం జరిగిన తర్వాత మొత్తం 30 వేల ఎకరాలకు నీటి పారుదల సౌకర్యం లభిస్తుంది.

## రూర్కెలా ఉక్కు కర్మాగారం

### ఉక్కు కడ్డీల ఉత్పత్తిలో కొత్త రికార్డు

రూర్కెలా, జులై 14 — రూర్కెలా ఉక్కు కర్మాగారంలోని ఉక్కు కడ్డీలు ఉత్పత్తిచేసే మిల్లు ఎనిమిది గంటల కాలంలో 1,771 టన్నుల కడ్డీలను ఉత్పత్తి చేసి, ఇటీవలి పరీక్షింపబడిన అత్యధిక ఉత్పత్తి శక్తిని అధిగమించినట్లు నిన్న ఇక్కడి అధికారయంత్రంగా తెలియ వచ్చింది.

జర్మనీ సాంకేతిక నిపుణులు ఇటీవల ఉత్పత్తిశక్తిని పరీక్షించగా 1629 టన్నుల కడ్డీలు ఉత్పత్తి చేయబడినవి.

ఈ మిల్లు మామూలుగా ఎనిమిది గంటల కాలంలో 1300 టన్నుల కడ్డీలను ఉత్పత్తి చేస్తుంది. ప్రస్తుతం చేసిన పరీక్షవల్ల ఈ మిల్లు 411 టన్నులు ఎక్కువ ఉత్పత్తి చేయగలదని వెల్లడియింది.

## విశాఖజిల్లా గ్రామాలకు సహాయం

[1 వ పేజీ తరువాయి]

కొన్ని అనుబంధ ప్రశ్నలకు మంత్రి సమాధానమిస్తూ మరి 370 గ్రామాలు అనావృష్టి పరిస్థితికి లోనయినట్లు రెండవ నివేదికలో తెలియజేయబడిందని, వాటికి కూడా సహాయం మంజూరు చేయబడుతుందని చెప్పారు.

### హైవేస్ ఉద్యోగులకు కనీస వేతనాలు

హైవేస్ ఉద్యోగులకు కనీస వేతనాలు అమలు జరపవలసిందిగా జులై అయిదవ తేదీన ఉత్తరువులు జారీచేయడం జరిగిందని భవన నిర్మాణం, కమ్యూనికేషన్లు శాఖామంత్రి శ్రీ మీర్ అహమద్ అలీఖాన్ నేడు అసెంబ్లీలో శ్రీ వి. కె. ఆదినారాయణరెడ్డి అడిగిన స్వల్పకాలిక ప్రశ్నకు సమాధానంగా తెలియజేశారు.

కొన్ని తరగతులకు చెందిన ఉద్యోగులకు ఈ ఉత్తర్వులను వర్తింపజేసే విషయమై హైవేస్ చీఫ్ ఇంజనీర్ కోరిన కొన్ని వివరాలను పరిశీలించడానికి లోగడ ఈ కనీస వేతనాల అమలును ఆపుచేయడం జరిగింది.

కొన్ని అనుబంధ ప్రశ్నలకు ఆయన సమాధానం చెబుతూ, ఈ సందర్భంలో ఉద్యోగుల నుంచి వసూలు చేసిన మొత్తాన్ని తిరిగి ఇచ్చివేయడం జరుగుతుందని చెప్పారు.

### రోడ్డు మేస్త్రీల ఉద్యోగాలు

రోడ్డు మేస్త్రీల ఉద్యోగాలను భర్తీచేసే సమస్యను ప్రభుత్వం పరిశీలిస్తున్నదని ప్లానింగ్ మంత్రి శ్రీ చెన్నారెడ్డి నేడు అసెంబ్లీలో తెలియజేశారు.

మార్కాపురం బ్లాకులో రోడ్డు మేస్త్రీలను ఉద్యోగాలనుంచి తీసివేశారన్న విషయమై శ్రీ వి. సుబ్బయ్య అడిగిన ఒక ప్రశ్నకు సమాధానం చెబుతూ ప్లానింగ్ మంత్రి పైవిధంగా అన్నారు.

కేంద్ర ప్రభుత్వోద్యోగులవలె, మూడు సంవత్సరాల సర్వీసువున్న ఉద్యోగుల నందరినీ భర్తీచేసే విధానాన్ని అవలంబించాలని ప్రతిపక్ష నాయకుడు శ్రీ సుందరయ్య మంత్రిని కోరారు.

మంత్రి శ్రీ చెన్నారెడ్డి దీనికి సమాధానం చెబుతూ, ఇందుకొవున్న ఆర్థిక సమస్యలను గురించి పరిశీలించడం జరుగుతుందని, అవసరమైతే మంత్రివర్గం ఈ విషయమై నిర్ణయం తీసికుంటుందని చెప్పారు.

మద్రాసు రాష్ట్రంలో సిమెంట్ పంపకంలో గల లోపాలను తొలగించే నిమిత్తం ప్రస్తుతం అమలులో వున్న విధానాన్ని గురించి సమగ్ర పరిశీలన జరపడానికి ప్రభుత్వం నిశ్చయించింది. దీనికి సంబంధించి పబ్లిక్‌వర్క్సు మంత్రి శ్రీ వి. రామయ్య జులై 14 వ తేదీన అసెంబ్లీలో ఒక ప్రశ్నకు సమాధానంగా చెప్పారు.

## హనుమంతుని బొమ్మగల బంగారు నాణాలు

నెల్లూరు, జులై 14— బాస్తాకు సమీపంలో వున్న నాగా గ్రామంలో హనుమంతుని బొమ్మగల బంగారు నాణెములు దొరికాయి.

కొంతమంది కర్షకులు తమ పొలాలలో వంటకాలవలను త్రవ్వుకొంటుండగా ఈ నాణెములు దొరికినవట వాటిని పోలీసులకు స్వాధీనం చేశారు.

## అమెరికాకు ఇండియా చక్కెర

### అవకాశం కల్పించే బిల్లుకు ప్రెసిడెంట్ కెనెడీ ఆమోద ముద్ర

వాషింగ్టన్ జులై 14—ప్రెసిడెంట్ కెనెడీ నిన్న సంతకం చేసిన ఒక బిల్లు ప్రకారం అమెరికాకు చక్కెర ఎగుమతి చేయడానికి అనుమతించిన దేశాలలో ఇండియా, ఆస్ట్రేలియా, దక్షిణాఫ్రికా, బ్రిటన్, వెస్టిండీస్‌లు వున్నాయి.

## అగ్ని బాధితులకు ఇతోధిక సహాయం

### ప్రస్తుత నిబంధనలను సవరించే విషయాన్ని పరిశీలిస్తున్నట్టు రెవిన్యూ మంత్రి ప్రకటన

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి) హైదరాబాద్, జులై 14—

అగ్ని ప్రమాదాలకు, ఇతర ప్రకృతి వైపరీత్యాలకు గురిఅయిన బాధితులకు ఇచ్చే సహాయాన్ని ఎక్కువచేసే సమస్యను ప్రభుత్వం పరిశీలిస్తున్నదని రెవిన్యూ మంత్రి శ్రీ ఎన్. రామచంద్రారెడ్డి నేడు రాష్ట్ర శాసనసభలో తెలియజేశారు

శ్రీ పి. రాజగోపాల నాయుడు అడిగిన ప్రశ్నకు ఆయన సమాధానమిస్తూ, ప్రస్తుత నిబంధనల ప్రకారం దెబ్బతిన్న గృహాలు బాగుచేసికొనడానికి ఒక్కొక్క గృహానికి కలపతోసహా ముప్పై రూపాయలకు మించి మంజూరు చేయడానికి వీలు లేదని చెప్పారు.

ఈ సహాయం ఏమాత్రం సరిపోదని కనుగొనడం జరిగిందని, ఈ పద్ధతిని మార్చే ప్రతిపాదనను ప్రభుత్వం పరిశీలిస్తున్నదని శ్రీ రామచంద్రారెడ్డి చెప్పారు.

శ్రీ రాజగోపాల నాయుడు అడిగిన ఒక ప్రశ్నకు ప్లానింగ్‌మంత్రి డాక్టర్ చెన్నారెడ్డి సమాధానమిస్తూ, అభివృద్ధి కార్యక్రమాల ఫలితాలను అందినవేయడానికి ఆర్థిక, గణాంకశాఖ పరిశీలన జరుపుతున్నదని తెలియజేశారు.

### వ్యవసాయ పనులకు విద్యుచ్ఛక్తి సరఫరా

వ్యవసాయ పనులకు విద్యుచ్ఛక్తి సరఫరాను కోరుతూ మెదక్‌జిల్లాలోని జహీరాబాద్ తాలూకానుంచి ఇంతవరకు ఎవరిపద్దు నుంచి దరఖాస్తులు రాలేదని ఇరిగేషన్‌మంత్రి శ్రీ ఎ. సి. సుబ్బారెడ్డి వెల్లడించారు.

శ్రీ రామచంద్రరావు దేశ్‌పాండె ప్రశ్నకు సమాధానంగా ఆయన పై విధంగా చెప్పారు.

కొంతమంది దరఖాస్తులు పెట్టినట్టు తనకు సమాచారం అందినదని సభ్యులు తెలియజేయగా, ఆ విషయాన్ని తన దృష్టికి తీసుకొని రావచ్చునని మంత్రి అన్నారు.

అంతట శ్రీ పి. సుందరయ్య మాట్లాడుతూ, సభలో తెలియజేసిన విషయాలను అధికారులు గ్రాసుకొని, తరువాత అవసరమైన చర్యలు తీసికొనే సాంప్రదాయం పార్లమెంట్‌లో వుందని, అందుచేత సభలో ప్రస్తావించిన విషయాలను మన్నించి ముఖ్యుల దృష్టికి తేవలసిన అవసరం లేదు అన్నారు.

ఈ విషయాన్ని తాను పరిశీలిస్తానని తగిన సమాధానాన్ని తనకు అందజేసి వుండడానికి అధికారుల పై చర్య తీసికొంటామని మంత్రి హామీ ఇచ్చారు.

ఆ శాఖవారు ఎందుకు సరైన సమాచారాన్ని అందజేయలేదో దర్యాప్తుజరపాలని స్పీకర్ శ్రీ బి. వి. సుబ్బారెడ్డికూడా సూచించారు.

ఒక ప్రశ్నకు గృహనిర్మాణం, కమ్యూనికేషన్లమంత్రి శ్రీ మీర్ అహమ్మద్ అలీఖాన్ ఇచ్చిన సమాధానంవల్ల సభ్యులు వేసిన ప్రశ్నలకు ముఖ్యమంత్రి కలగజేసికొని సమాధానం చెప్పవలసి వస్తుంది.

అంతకుముందు కమ్యూనికేషన్లమంత్రి శ్రీ మీర్ అహమ్మద్ అలీఖాన్ ఒక ప్రశ్నకు సమాధానమిస్తూ, మూడవ ప్రణాళికలో హైవేస్ డిపార్టుమెంటుకు కేటాయించిన మొత్తం తక్కువగా వున్నందున పాలేరుపై వంతెన నిర్మాణాన్ని మూడవ ప్రణాళికలో చేర్చలేదని చెప్పారు.

అసలు మంత్రిని అడిగిన ప్రశ్న నెల్లూరు జిల్లా కనిగిరి తాలూకాలో పాలేరుపై వంతెన నిర్మాణంపై పరిశీలన పూర్తి చేయడం జరిగిందా అని.

ఈ ప్రశ్నకు సూటి సమాధానం కావాలని అనేక మంది సభ్యులు కోరగా, తాను చెప్పిన దానికి మించి తనకు సమాచారం తెలీదని మంత్రి సమాధాన మిచ్చారు.

ముఖ్యమంత్రి శ్రీ సంజీవరెడ్డి కలగజేసికొని, వివిధ ప్రాజెక్టులపై పరిశీలన జరుగుతుందని, నిధులు లభ్యం కావడాన్ని బట్టి వాటిని జరుపుతామని, ప్రస్తుత విషయంలో కూడా దర్యాప్తు జరిగి వుండవచ్చునని అన్నారు.

శ్రీ కె. ఎల్. నరసింహారావు సరాసరి జవాబు కావాలని కోరుతూ, మంత్రికి సమాధానం అందలేదా? లేక అధికారులు సమాచారాన్ని తెలపడానికి నిరాకరించారా? అని అన్నారు.

మళ్ళీ ముఖ్యమంత్రి కలగజేసికొని ఈ ప్రశ్నను మరొక రోజుకు వాయిదా వేయాలని, అప్పటికి అవసరమైన సమాచారాన్ని మంత్రి సేకరిస్తారని సూచించారు.

## బొంబాయి మున్సిపల్ పనివారల సమ్మె విరమణ

### కార్పొరేషన్‌తో జరిగిన ఒప్పందం ఫలితం

బొంబాయి, జులై 14 — బొంబాయి మున్సిపల్ కార్పొరేషన్‌లో స్వల్ప జీతాలు కల ఉద్యోగులు రెండురోజుల అనంతరం నేడు సమ్మె విరమించారు.

అదనంగా పది రూపాయల కరువువేతనం ఇవ్వాలన్న తమ కోర్కెను బలపరుస్తూ ఉద్యోగులు ప్రారంభించిన ఈ సమ్మె విరమించడానికి నిర్ణయించినట్టు మున్సిపల్ మజ్‌దూర్ యూనియన్ ప్రధాన కార్యదర్శి శ్రీ జార్జిఫెర్నాండెజ్ నేటి ఉదయం ఇక్కడ ప్రకటించారు.

నేడు కౌన్సిల్ హాలులో మహారాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ వై. బి. చవాన్ ఎదుట కార్పొరేషన్, ఉద్యోగుల సంఘం ప్రతినిధులు ఒక ఒప్పందంపై సంతకాలుచేశారు.

ఈ ఒప్పందాన్ని అనుసరించి 150 రూపాయిల వరకు జీతం వచ్చే ఉద్యోగులకు 1రుపు భత్యం పది రూపాయలు హెచ్చించడం జరిగింది. 150 నుంచి 600 రూపాయల వరకు జీతం వచ్చేవారికి కరువు భత్యం ఏడు రూపాయలు మాత్రమే పెంచారు.

పది రూపాయల అదనపు కరువుభత్యం వల్ల 45 వేలమంది స్వల్ప జీతాలుగల ఉద్యోగులు లాభం పొందగలరని అంచనా వేశారు ఆరువేలమందికి ఏడు రూపాయల వరకు కరువు భత్యం హెచ్చించారు.

## ఉత్తర ప్రదేశ్‌లో దక్షిణాది భాషల పాఠ్యప్రణాళిక

### తయారు చేయడంలో తోడ్పాటుకు డాక్టర్ బూర్గులకు ఆహ్వానం

లక్నో, జులై 14 —తెలుగు, తమిళం, కన్నడ భాషలలో పాఠ్య ప్రణాళికను రూపొందించడంలో తోడ్పడవలసిందిగా కోరుతూ ఉత్తర ప్రదేశ్ విద్యామంత్రి ఆచార్య జుగల్ కిశోర్, ఉత్తరప్రదేశ్ మాజీ గవర్నర్ డాక్టర్ బి. రామకృష్ణారావుకు ఒక లేఖ వ్రాసినట్టు తెలియవచ్చింది.

ఈ మూడు దక్షిణాది భాషలను త్వరలో ఉత్తర ప్రదేశ్‌లోని పది పట్టణాలలో ప్రవేశపెడతారు.

శ్రీ రామకృష్ణరావు నుంచి జవాబు వచ్చిన తర్వాత ఈ భాషలు బోధించడానికి ఉపాధ్యాయులకు సవరవలసిందిగా ఉత్తర ప్రదేశ్ ప్రభుత్వం మద్రాసు, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వాలను కోరుతుంది.

## తెలంగాణాలో కల్లుగీత సహకార సంఘాలు

### ప్రభుత్వవైఖరిపై అసెంబ్లీలో మంత్రివివరణ

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి) హైదరాబాద్, జులై 14—

తెలంగాణా ప్రాంతంలో కల్లుగీత పనివారల సహకార సంఘాలకు కౌలు కిచ్చే దుకాణాల సంఖ్యను హెచ్చించడమే రాష్ట్ర ప్రభుత్వ విధానమని అసెంబ్లీలో నేడు ఎక్సయిజ్ శాఖ మంత్రి శ్రీ ఎం. ఆర్. అప్పారావు పునరుద్ఘాటించారు.

శ్రీయుతులు జి. లచ్చన్న, బి. ధర్మభిక్షం, మరి ఇద్దరు సభ్యులు ప్రతిపాదించిన కాల్ అటెన్షన్ తీర్మానానికి సమాధానంగా ఒక ప్రకటన చేస్తూ మంత్రి ఈ విషయాన్ని తెలియజేశారు.

మంత్రి శ్రీ అప్పారావు తన ప్రకటనలో ఇంకా ఇలా తెలిపారు:

"కల్లుగీత పనివారల సహకార సంఘాల నిర్వహణ గురించి ప్రభుత్వం సమగ్రమైన దర్యాప్తు జరపనప్పటికీ దాదాపు 560 నెంబరు షాపులను కౌలు కిచ్చాలని 1961-62 లోనే ఉత్తరువులను జారీ చేయడం జరిగింది. ఈ సహకార సంఘాల నిర్వహణ గురించి పరిశీలన జరపవలసిందిగా మద్యనిషేధ శాఖ మాజీ కమిషనర్ శ్రీ ఆర్. ప్రసాద్‌ను ప్రభుత్వం కోరింది.

"ఈ సంఘాలలో ఏ ఒక్కటికూడా అక్కౌంట్లను సరిగా నిర్వహించడం లేదని ఆయన నిర్ణయించారు. అక్కౌంట్లను తనిఖీ చేసి, వాటిని సక్రమంగా తయారు చేయడంలో ఈ సహకార సంఘాలకు తోడ్పడగలిగినంత సిబ్బంది సహకార శాఖకులేదు. జిల్లా కాక ఇన్‌స్పెక్టర్ వుంటే ఆయన పెక్కు సంఘాల వ్యవహారాలను పరిశీలించాలి. ఆ ఉద్యోగి తన బాధ్యతలను పూర్తిగా నిర్వర్తించడం కష్టసాధ్యం. అంతే కాకుండా ఏ సహకార సంఘానికి సిబ్బంది లేదు. సభ్యులు వాటా పెట్టుబడిని పూర్తిగా చెల్లించగల స్థితిలో లేరు.

"ఈ సహకార సంఘాలకు ప్రభుత్వం ఆధ్వర్యపు నుంజూరు చేయడంలేదు. కావున అవి పాత కంట్రాక్టర్లపైన లేదా ప్రయివేట్ అప్పులపైన ఆధారపడవలసి వున్నది.

"రెండవవైపున ప్రభుత్వంకూడా ఆదాయాన్ని కోల్పోవలసి వస్తున్నది. ఇంతవరకులాభదాయకమైన షాపులన్నింటిని సహకార సంఘాలకు ప్రభుత్వం కౌలుకిస్తూ వచ్చింది. ఈ దుకాణాల విషయంలో చేలం పాటలు చెట్టివున్న పక్షంలో ప్రభుత్వానికి హెచ్చు ఆదాయం వచ్చి వుండేది.

"ప్రస్తుతం సహకార సంఘాలకు 1,012 దుకాణాలు కౌలు కిచ్చబడినవి. సహకార సంఘాలకు ఈ షాపులను కౌలు కివ్వడంవల్ల ప్రభుత్వం కొంత ఆదాయాన్ని కోల్పో[illegible] కుండా [illegible] సహకార సంఘాలను సహకార [illegible] యోగం చేసుకొనలేకపోతున్నది.

"ఈ కారణాల దృష్ట్యా ఆయా సంఘాలకు మాత్రమే తిరిగి కౌలు కివ్వాలని ప్రభుత్వం భావించింది. కాని, కొందరు తెలంగాణా శాసన సభ్యులు సమస్యను పురస్కరించుకొని, సహకార సంఘాలను మరి 300 నెంబరు షాపులను కౌలు కివ్వాలని ప్రభుత్వం నిశ్చయించింది. ఈ సంఘాల నిర్వహణనుగూర్చి విచారణ జరపాలని ప్రభుత్వం కోరింది.

## కేరళ వరదలు

### త్రిచూర్ జిల్లాలో పరిస్థితి అధ్వాన్నంగా వున్నట్టు వార్త

త్రిచూర్, జులై 14—త్రిచూర్ జిల్లా క్రంగనూర్ తాలూకాలో వరద పరిస్థితి చాలా అధ్వాన్నంగా వున్నట్టు అధికార వర్గాలవల్ల తెలుస్తున్నది.

క్రంగనూర్ తహసీల్దార్ నిన్న పత్రికా విలేకరులతో మాట్లాడుతూ, ఈ తాలూకాలో వరద చదరపుమైళ్ళ ప్రాంతం నీటిలో మునిగివున్నదని అన్నారు. ఈ ప్రాంతంనుంచి అయిదువేల మందిని సురక్షిత ప్రాంతాలకు చేర్చడం జరిగిందని ఆయన చెప్పారు.

ఈ తాలూకాలో కనీసం 25 గృహాలు నేలమట్టమై పోయినవని, ఇంకా కూలిపోయిన సందర్భంగా ఇద్దరు గాయపడ్డారని అధికార వర్గాలు వెల్లడించాయి.

వట్టణం, పంపా, మీనచిల్, ఆచన్‌కోయిల్ నదులు ఉప్పొంగడంవల్ల తిరువేంద్రంకు వందమైళ్ళ దూరంలోవున్న కొట్టాయమ్ పట్టణం చుట్టువున్న ప్రాంతాలన్నీ జలమయమయినట్టు తెలుస్తున్నది.

కంజిరపల్లి తాలూకాలో 33 గృహాలు నేలమట్టమై పోయినవని, మరి 77 ఇండ్లు దెబ్బతిన్నవని తెలుస్తున్నది. కొట్టాయమ్ చెంగన్నస్సేరి, వాయిన్‌కు తాలూకాలలోని పల్లపు ప్రాంతాలన్నీ జలమయమై పోయాయి.

### అస్సాం[illegible] పరిస్థితి

గౌహతి, జులై 14 [illegible] వరద పరిస్థితి మొత్తమీద బాగా మెరుగుపడినట్టు తెలుస్తున్నది. ఏ ప్రాంతంలోను తిరిగి పరిస్థితి క్షీణించినట్టు వార్తలు చేరలేదు

వరదదెబ్బకు గురియైన ప్రాంతాలలో, బ్రహ్మపుత్రానది నీటిమట్టం చాలవరకు తగ్గినట్టు తెలుస్తున్నది.

గౌహతి వద్ద మాత్రం ఇంకా బ్రహ్మపుత్ర నీటిమట్టం ప్రమాద స్థాయికి అయిదు అంగుళాలు పైగావుంది.

### బీహార్‌లో పంటలకు తీవ్రనష్టం

పాట్నా, జులై 14 బీహార్ ఇరిగేషన్ శాఖ ఉపమంత్రి శ్రీ కేదార్‌పాండే వరద దెబ్బకు గురియైన ప్రాంతాలలో అయిదు రోజులు పాటు పర్యటించి వచ్చిన అనంతరం నిన్న ఇక్కడి పి. టి. ఐ. విలేకరితో మాట్లాడుతూ, తన పారన్ జిల్లాలో సుమారు రెండు లక్షల ఎకరాలలోని పరిస్థితి వరదలకు కొట్టుకొని పోయినవని చెప్పారు. రామ్‌నగర్, బగహాధానాలో అయిదు వేల కరాలలో అరుగుమందాన్ని ఇసుక మేటవేయడంవల్ల పొలాలన్నీ దిబ్బలయి పోయినట్టు ఆయన తెలియజేశారు.

## క్రీడాభిరామం

### క్రికెట్ పోటీలనుంచి ఉమ్రిగార్ విరమణ

#### క్రికెట్ కంట్రోల్ బోర్డు అధ్యక్షునికి లేఖ

బొంబాయి, జులై 14—ప్రముఖ క్రికెట్ ఆటగాడు పాలీ ఆర్. ఉమ్రిగార్ శారీరక అశక్తివల్ల రెండు, ప్రథమశ్రేణి పోటీలనుంచి విరమిస్తున్నట్టు నిన్న ఇక్కడి ప్రకటించారు.

ఈ విషయాన్ని భారత క్రికెట్ కంట్రోల్ బోర్డు అధ్యక్షుడు శ్రీ ఎం. సి. చిదంబరంకు తెలియజేశారు

కొంత కాలం పాటు క్రికెట్ పోటీలలో పాల్గొనరాదని డాక్టర్‌లు సలహా ఇచ్చినందువల్ల తాను ఈ పోటీల నుంచి విరమించుకొనడానికి నిర్ణయించుకొన్నట్టు ఆయన శ్రీ చిదంబరంకు తెలియజేశారు.

1962 మార్చి నాటికి ఆయనకు 36 ఏళ్ళు నిండినవి, ఆయన గత 14 సంవత్సరాలలోను 60 టెస్టు పోటీలలో పాల్గొన్నారు.

ఇటీవల వెస్టుఇండీస్ జట్టులో జరిగిన పోటీలలో బ్యాటింగ్, బౌలింగ్‌లలో ఉమ్రిగర్ అగ్రస్థానాన్ని పొందాడు. వెస్టు ఇండీస్‌లో జరిగిన పోటీలలో ఉమ్రిగర్ సాధించిన పరుగుల వివరాలు:

బ్యాటింగ్: అయిదు టెస్టు పోటీలలో, పది ఇన్నింగ్స్‌లో బ్యాట్ చేశాడు. ఒక ఇన్నింగ్స్‌లో అవుట్ కాలేదు. 172 పరుగులు చేసి అవుట్ కాలేదు. పది ఇన్నింగ్స్‌లో మొత్తం పరుగులు 445. సగటు పరుగులు 49.44.

బౌలింగ్: 156 ఓవర్లు, 67 మెయిడిన్‌లు, 249 పరుగులు, 9 వికెట్లు, సగటు 27.66.

### శ్రీ చిదంబరం ప్రకటన

పాలీ ఉమ్రిగర్ నిర్ణయం భారత్ క్రికెట్ రంగానికి గొప్ప విషాదమని శ్రీ చిదంబరం వర్ణించారు. వచ్చే వేసవిలో ఇంగ్లండ్‌లో పర్యటించనున్న భారత జూనియర్ జట్టుకు ఉమ్రిగర్ నాయకత్వం వహిస్తారని ఆశించామని, ఉమ్రిగర్ స్థానాన్ని భర్తీ చేయడం కష్టమని ఆయన పేర్కొన్నారు.

### జూనియర్ ఇండియన్ క్రికెట్ జట్టు

#### వచ్చే వేసవిలో ఇంగ్లండ్ పర్యటన

లండన్, జులై 14—వచ్చే వేసవిలో భారత దేశం నుంచి జూనియర్ క్రికెట్ జట్టు ఒకటి ఇంగ్లండ్‌లో పర్యటిస్తుంది.

ఈ జట్టు జూన్ ఒకటవ తేదీ నుంచి జులై 31 వ తేదీవరకు పర్యటిస్తుందని నిన్న ఇక్కడి ప్రకటించారు.

ఈ పోటీలలో మూడురోజులపాటు జరిగే ప్రథమశ్రేణి పోటీలు చెర్వీషైర్, కెంట్, నార్తాంప్టన్‌షైర్, సోమర్సెట్, వర్సెస్టర్‌షైర్, ఆక్సఫర్డ్ యూనివర్శిటీ, కేంబ్రిడ్జి యూనివర్శిటీ, స్కాట్ లెండ్‌లలో జరుగుతాయి.

ఈ జట్టు పర్యటను ఖర్చును భారతీయులే చెల్లిస్తారు. అయితే ప్రేక్షకుల నుంచి వసూలు చేసే సొమ్ములో వారికి కూడా భాగం వుంటుంది.

## నల్గొండ జిల్లా పోలీసుల ఆటల పోటీలు

విజయవాడ, జులై 14 —నల్గొండ జిల్లా పోలీసు సూపరింటెండెంట్ శ్రీ సుబ్బారావు పదవి విరమణచేసిన సందర్భంలో ఇక్కడి జరిగిన పోలీసు క్రీడోత్సవాలలో విజయవాడ సబ్ డివిజన్ జట్టుకు కిబిడీలో ప్రథమ స్థానం లభించింది.

ఆ జట్టు వాలీబాల్, టగ్ ఆఫ్ వార్‌లలో ద్వితీయస్థానం సాధించింది.

ఈ సందర్భంలో జరిగిన సభకు నల్గొండ జిల్లా కలెక్టర్ శ్రీ లియాఖత్ అలీఖాన్ అధ్యక్షత వహించారు. శ్రీమతి సుబ్బారావు విజేతలకు బహుమతులు పంచారు.

## ధరవరలు

### బులియన్ మార్కెట్

విజయవాడ, జులై 14—

| | |
|---|---|
| **విజయవాడలో:** | |
| బంగారం పాట్లు (10 గ్రాములు) | 127.00 |
| మూసా | 126.75 |
| పసరన్ | 100.25 |
| వెండి 1 కిలో గ్రాం | 212.00 |
| 10 గ్రాం | 2.20 |
| **గుంటూరులో:** బంగారం రెడీ | 129.00 |
| పార్వర్డ్ | 127.00 |
| పసరన్ | 99.50 |
| వెండి 1 కి 11 గ్రా | 218.00 |
| వెండి 10 గ్రా | 2.25 |
| **లక్ష్యాలో:** వెండి రెడీ | 213.81 |
| వెండి పార్వర్డ్ | 213.72 |
| పసరన్ | 99.25 |
| **బొంబాయిలో:** బంగారం రెడీ | 126.75 |
| పార్వర్డ్ | 125.75 |
| పసరన్ | 97.75 |
| వెండి రెడీ | 213.80 |
| పార్వర్డ్ | 214.15 |

### బొంబాయి మార్కెట్

| | |
|---|---|
| సమదం | 167.37 |
| కేడుశనగ | 224.25 |
| తవిసెగింజలు | 40.37 |
| కుత్తిగింజలు | 106.50 |

### కొబ్బరికాయ ధరలు

| | |
|---|---|
| **విజయవాడలో:** కొత్తవి వెయ్యి | 175.00 |
| పండువి " | 198.00 |
| **తణుకులో:** కొత్తవి వెయ్యి | 155.00 |
| పండువి " | 175.00 |
| రాజమండ్రిలో | 190.00 |
| పాలకొల్లులో | 190.00 |

### అంబాజీపేట కురిడీకాయ ధరలు

| | |
|---|---|
| పండేరా (1000 కి) | 270.00 |
| పండేరా చిన్నకాయ | 235.00 |
| పగటా " | 265.00 |

### గోతాముల ధరలు

| | |
|---|---|
| గోతాములు 100 కి: డి.డబ్ల్యు. | 137.00 |
| పార్వర్డ్ జులై | 116.00 |
| నారపంచులు 10 కి: | 115.00 |

## అద్భుతమైన చికిత్స

దూరభాష్యాలకు లోనై, ధాతుక్షయం చెంది, దాంపత్య సౌఖ్యం అనుభవించలేనివారు వెంటనే 15 న.పై. స్టాంపుతో సంప్రతించండి.

డా॥ ఎ. పూర్ణచంద్రరావు,
N. D. F. N. F. U. (Ceylon)
నెక్సు స్పెషలిస్టు
నాగేశ్వరరావు పంతులు రోడ్డు,
గాంధీనగరం :: విజయవాడ-3.

## ఏజెంటు కావలెను

పశ్చిమగోదావరి జిల్లా ఉండి గ్రామంలో మా "ఆంధ్రజ్యోతి" దిన పత్రికను తమ స్వంత బాధ్యతపై విక్రయించుటకు ఏజెంటు కావలెను.

సర్క్యులేషన్ మేనేజరు,
"ఆంధ్రజ్యోతి"

Printed and Published by K.L. Prasad at Andhra Printers [illegible] Editor